


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 278 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : కాకినాడ శనివారం 14 జూన్ 2025 వెల : 5/-రూ॥

VOLUME : 11 ISSUE :278 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : KAKINADA SAT 14 JUNE 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Kakinada, Visakhapatnam, Ongole Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur

## మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

### ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్



**పెన్ పవర్ డెస్క్:** ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్త పరిస్థితులపై అమెరికా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఇరాన్‌పై ఇజ్రాయెల్ చేసిన దాడులకు సంబంధించి తనకు ముందస్తు సమాచారం ఉందని తెలిపారు. ఇజ్రాయెల్ దాడుల్లో రివల్యూషనరీ గార్డ్స్ కమాండర్ హుస్సేన్ సలామీతో సహా అనేక మంది మరణించారని చెప్పారు. ఇకనైనా ఇరాన్ తిరిగి అణు ఒప్పందంపై చర్చలకు వస్తుందని ఆశిస్తున్నట్లు ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన

వివరాలు 2లో..

## లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!



**పెన్ పవర్ డెస్క్:** ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెల్లగా ఒక్కో పథకం అమలును కొనసాగిస్తోంది. ఈ ఏడాది స్కూళ్లు తెరుచుకున్న వేళ అర్హులైన పిల్లల తల్లుల ఖాతాల్లోకి తల్లికి వందనం డబ్బు జూన్ 25 నాటికి అర్హుల ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. తాను గత ప్రభుత్వంతో పోల్చితే ఏ స్కీములోనూ

వివరాలు 2లో..

# పేర్ని నాని పాపం పండింది..

# అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మాజీ మంత్రి పేర్ని నానిపై కొల్లు రవీంద్ర ఫైర్
- తప్పు చేసిన వారిని చట్టం వదిలిపెట్టదని తీవ్ర హెచ్చరిక
- టిడ్కో ఇళ్లు, సీఆర్జెడ్ భూముల కేటాయింపులపై పేర్ని నానిని నిలదీత
- మెడికల్ కాలేజీ భూ సేకరణలో రూ.8 కోట్ల అవకతవకలు జరిగాయని ఆరోపణ
- పేర్ని నాని సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లిందని విమర్శ




**పెన్ పవర్ డెస్క్:** వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి పేర్ని నానిపై రాష్ట్ర గనులు, అటవీ, పర్యావరణ, శాస్త్ర సాంకేతిక, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. పేర్ని నాని పాపం పండిందని, గత ఐదేళ్లలో ఆయన దోచుకున్న అవినీతి సొమ్మును కక్కిస్తామని, వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఘాటుగా హెచ్చరించారు. దమ్ముంటే విచారణకు సిద్ధంగా ఉండాలని సవాల్ విసిరారు. "గత ఐదేళ్ల పాలనలో ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేసి, బందరు నియోజకవర్గాన్ని పూర్తిగా భ్రష్టు పట్టించారు. ఇప్పుడు ఓటమి తర్వాత కూడా బుద్ధి రాలేదు. అరెస్ట్ భయంతో పిచ్చి ప్రేలాపనలు చేస్తున్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేర్ని నాని ఒక బ్రోకర్‌లా వ్యవహరించారు" అని కొల్లు రవీంద్ర ధ్వజమెత్తారు.

**అక్రమాల చిట్టా విప్పుతామన్న మంత్రి!**

పేర్ని నాని హయాంలో జరిగిన అక్రమాలను ఒక్కొక్కటిగా ప్రస్తావిస్తూ, వాటిపై త్వరలో పూర్తి ఆధారాలతో ప్రజల ముందుకొస్తామని మంత్రి తెలిపారు.

టిడ్కో ఇళ్ల నిర్లక్ష్యం: "పేదలపై నిజంగా ప్రేమ ఉంటే మచిలీపట్నంలో 6,400 టిడ్కో ఇళ్లను ఎందుకు పూర్తిచేసి లబ్ధిదారులకు అందించలేదు? ఐదేళ్లలో వాటిని పట్టించుకోకుండా ఇప్పుడు కబుర్లు చెబుతున్నారు" అని నిలదీశారు.

సీఆర్‌జెడ్ భూముల కేటాయింపులు: "2023లో బదిలీ అయిన తహసీల్దార్‌తో 2024లో ఎన్నికల ముందు సీఆర్‌జెడ్ భూముల్లో ఇళ్ల పట్టాలు ఎలా ఇప్పించారు? ఇది చట్టవిరుద్ధమని న్యాయస్థానాలు సైతం తప్పుబట్టాయి" అని కొల్లు రవీంద్ర గుర్తుచేశారు.

భూ సేకరణలో అవినీతి: "ఇళ్ల స్థలాల పేరుతో అధిక ధరలకు భూములు కొనుగోలు చేయించి, పేర్ని నాని, ఆయన అనుచరులు కమీషన్లు దండుకున్నారు. మచిలీపట్నం మెడికల్ కాలేజీ భూముల కొనుగోలు వ్యవహారంలో ఏకంగా రూ.8 కోట్ల మేర అవకతవకలు జరిగాయని కాగ్ నివేదిక కూడా స్పష్టం చేసింది. ఈ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపిస్తాం" అని హెచ్చరించారు.

బియ్యం కుంభకోణం: "పేదలకు అందాల్సిన 8000 బియ్యం బస్తాలను స్వాహా చేసి, ఇప్పుడు బుకాయించడం సిగ్గుచేటు. దీనిపైనా చర్యలు తప్పవు" అని అన్నారు.

**బందరు పోర్టుపై కుట్ర, కమీషన్ల దందా**

బందరు పోర్టు విషయంలో పేర్ని నానిపై కొల్లు రవీంద్ర మరింత తీవ్ర ఆరోపణలు చేశారు. "2006లోనే బందరు పోర్టును అమ్మేసేందుకు పేర్ని నాని ప్రయత్నించారు. అప్పుడు ప్రజల పోరాటంతోనే బందరు పోర్టును సాధించుకున్నాం. మరి గత ఐదేళ్లలో ఈ పోర్టును ఎందుకు పూర్తి చేయలేకపోయారు? పోర్టు నిర్మాణ పనులను నత్తనడకన సాగించి, కమీషన్లు దండుకున్నారు. ఇప్పుడు ఓడిపోయాక పోర్టుపై ప్రేమ ఒలకబోస్తున్నారు" అని ఎద్దేవా చేశారు. తమ కూటమి ప్రభుత్వం 2026 నాటికి బందరు పోర్టును పూర్తి చేసి చూపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బందరును పర్యాటక, క్రీడా కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. పోర్టు పూర్తయితే వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.

**అసెంబ్లీలో నిలదీస్తా**

"నియోజకవర్గానికి పట్టిన అతిపెద్ద శనిగ్రహం పేర్ని నాని. ఆయన సానుభూతి రాజకీయాలకు కాలం చెల్లింది. ప్రజలు తిరస్కరించినా ఆయనకు బుద్ధి రాలేదు. తప్పు చేసి ఇతరులపై బురద జల్లే ప్రయత్నం చేయడం సిగ్గుమాలిన చర్య. ఆయన అవినీతి చిట్టాను త్వరలో ప్రజల ముందు ఉంచుతాం. అసెంబ్లీలో కూడా చొక్కా పట్టుకుని నిలదీస్తా," అని కొల్లు రవీంద్ర సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పు

వివరాలు 2లో..

## సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- కొమ్మినేనికి సుప్రీంలో ఊరట లభించడంపై జగన్ స్పందన
- అమరావతి మహిళలపై వ్యాఖ్యల కేసులో కొమ్మినేనికి సుప్రీంకోర్టులో ఊరట
- సీనియర్ జర్నలిస్టును వెంటనే విడుదల చేయాలన్న సుప్రీం ఆదేశాలు
- ఇది చంద్రబాబు నిరంకుశత్వానికి చెంపపెట్టు అన్న వైఎస్ జగన్
- ప్రజల దృష్టి మరల్చేందుకే చంద్రబాబు కృత్రిమ వివాదం సృష్టించారని ఆరోపణ
- కొమ్మినేనికి సంబంధం లేని వ్యాఖ్యలు ఆపాదించారని జగన్ విమర్శ
- సుప్రీం తీర్పుతో చంద్రబాబు కుట్ర బట్టబయలైందని వ్యాఖ్య



**పెన్ పవర్ డెస్క్:** అమరావతి మహిళలపై అనుచిత వ్యాఖ్యల కేసులో సీనియర్ పాత్రికేయుడు, సాక్షి చానల్ న్యూస్ యాంకర్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించడంపై వైసీపీ అధినేత జగన్ స్పందించారు. "సత్యమేవ జయతే" అంటూ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావు గారిని వెంటనే విడుదల చేయాలంటూ సుప్రీంకోర్టు ఆదేశాలు చంద్రబాబు గారికి పెద్ద చెంపపెట్టు. నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు న్యాయస్థానం గట్టిగా బుద్ధిచెప్పింది. ప్రాథమిక హక్కులకు, స్వేచ్ఛకు ఈ అరెస్టు తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ముదావహం.

వివరాలు 2లో..

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని సుప్రీంకోర్టు ఆదేశం
- విడుదలకు సంబంధించిన నిబంధనలను ట్రయల్ కోర్టు పర్యవేక్షిస్తుందన్న ధర్మాసనం
- భవిష్యత్తులో మరోసారి అలాంటి వ్యాఖ్యలు చేయవద్దని కొమ్మినేనికి హెచ్చరిక



**పెన్ పవర్ డెస్క్:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సాక్షి ఛానల్‌లో అమరావతి మహిళలను కించపరిచేలా చర్చా కార్యక్రమం నిర్వహించి, అనుచిత ప్రశ్నలు వేశారన్న ఆరోపణలపై అరెస్టయిన ఆయనను తక్షణమే విడుదల చేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. అయితే, భవిష్యత్తులో ఇలాంటివి పునరావృతం చేయవద్దని ధర్మాసనం ఆయనను గట్టిగా హెచ్చరించింది.తన అరెస్ట్ ను సవాల్ చేస్తూ కొమ్మినేని శ్రీనివాసరావు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం, ఆయనకు అనుకూలంగా తీర్పు వెలువరించింది. కొమ్మినేనిని విడుదల చేయాలని ఆదేశిస్తూ, బెయిల్ మంజూరు చేసింది.

వివరాలు 2లో..

## నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

- ఏపీ ప్రెస్ అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో ఊరట
- కొమ్మినేని అరెస్ట్ అక్రమమని తేల్చిన సర్వోన్నత న్యాయస్థానం
- ఆయన్ను వెంటనే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ
- విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని కోర్టు స్పష్టీకరణ
- సుప్రీం తీర్పుపై వైసీపీ నేత రోజా హర్షం, రాజకీయ విమర్శలు
- నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధం వంటి తీర్పని రోజా వ్యాఖ్య

వివరాలు 2లో..




## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం



- అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం
- ప్రమాదం జరిగిన 28 గంటల్లోనే ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్) లభ్యం
- ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) స్వాధీనం
- విచారణకు ఈ పరికరం అత్యంత సహాయకారి అన్న కేంద్ర మంత్రి
- కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఎక్స్‌లో వెల్లడి

వివరాలు 2లో..

## ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్


- ఇరాన్‌పై 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టిన ఇజ్రాయెల్
- అణు కేంద్రాలు, సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు
- ఇరాన్ ఆర్మీ చీఫ్ సహా పలువురు కీలక సైనికాధికారుల మృతి
- ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు కూడా హతం
- ఇరాన్, ఇజ్రాయెల్ గగనతలంపై విమాన సర్వీసుల దారి మళ్లింపు
- తీవ్ర పరిణామాలుంటాయని ఇరాన్ సుప్రీం లీడర్ హెచ్చరిక

**పెన్ పవర్ డెస్క్:** మధ్యప్రాచ్యంలో ఇప్పటికే నెలకొన్న ఉద్రిక్తతలు శుక్రవారం మరింత తీవ్రరూపం దాల్చాయి. ఇజ్రాయెల్ చేపట్టిన 'ఆపరేషన్ రైజింగ్ లయన్' పేరుతో జరిపిన భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన పలువురు అత్యున్నత సైనికాధికారులు, కీలక అణు శాస్త్రవేత్తలు మరణించారు. ఈ ఘటనతో ఇరు దేశాల మధ్య వైరం తారాస్థాయికి చేరింది.

**'ఆపరేషన్ రైజింగ్ లయన్' వివరాలు**

శుక్రవారం తెల్లవారుజామున ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్'ను ప్రారంభించింది. ఇందులో భాగంగా ఇరాన్

వివరాలు 2లో..



### ఎయిర్ ఇండియా విమానానికి

## బాంబు బెదిరింపు..

### థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- థాయ్‌లాండ్‌లోని ఫుకెట్‌లో అత్యవసర ల్యాండింగ్
- విమానంలో 156 మంది ప్రయాణికులు సురక్షితం
- బాంబు బెదిరింపు నోటు లభ్యం, దర్యాప్తు కొనసాగింపు
- విమానంలో పేలుడు పదార్థాలు లేవని ప్రాథమిక నిర్ధారణ




**పెన్ పవర్ డెస్క్:** థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఎయిర్ ఇండియా విమానంలో ఈరోజు ఉదయం తీవ్ర కలకలం రేగింది. విమానంలో బాంబు ఉందన్న బెదిరింపు రావడంతో అప్రమత్తమైన పైలట్, విమానాన్ని వెనక్కి మళ్లించి ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. ఆ సమయంలో విమానంలో 156 మంది ప్రయాణికులు ఉన్నారు.

ఏరోనాటికల్ రేడియో ఆఫ్ థాయ్‌లాండ్ అధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం... ఎయిర్ ఇండియాకు చెందిన ఏఐ 379 విమానం టేకాఫ్ అయిన కొద్దిసేపటికే పైలట్‌కు బాంబు బెదిరింపు గురించి సమాచారం అందింది. దీంతో ఆయన వెంటనే ఫుకెట్‌కు తిరిగి వెళ్లేందుకు అనుమతి కోరారు. ఫుకెట్

వివరాలు 2లో..

# ఎడిటర్ వ్యూ

## ఆయుష్షు మూలం మనసులోనే

దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరకలేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

**ఆయుర్దాయానికి దన్ను ఇలా..**

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

**భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?**

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే మున్ముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, మున్ముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

## పేర్ని నాని పాపం పండింది.. అవినీతి సొమ్ము కక్కిస్తాం

- మొదటి పేజీ తరువాయి

చేసిన వారు ఎంతటివారైనా చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, శిక్ష పడేలా చేస్తామని, దోషులు ఎవరైనా కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. చంద్రబాబు, పవన్ కల్యాణ్ తనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని, అవినీతిపరుల భరతం పడతామని అన్నారు.

# నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఈ తీర్పు వజ్రాయుధం లాంటిది

ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావుకు సుప్రీంకోర్టులో శుక్రవారం నాడు ఊరట లభించింది. ఆయన అరెస్టును అక్రమమైనదిగా సర్వోన్నత న్యాయస్థానం తేల్చిచెప్పింది. అంతేకాకుండా, శ్రీనివాసరావును తక్షణమే విడుదల చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. ఒక విశ్లేషకుడు చేసిన వ్యాఖ్యలతో కొమ్మినేనికి ఎటువంటి సంబంధం లేదని కూడా న్యాయస్థానం ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఈ పరిణామంపై వైసీపీ నేత, మాజీ మంత్రి రోజా స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఏపీ ప్రెస్ అకాడమీ ఛైర్మన్ కొమ్మినేని గారి అరెస్టును అక్రమమని సుప్రీంకోర్టు తేల్చింది. వెంటనే విడుదల చేయాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. విశ్లేషకుడి వ్యాఖ్యలతో సంబంధం లేదంటూ న్యాయస్థానం స్పష్టంగా పేర్కొంది. వాక్ స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం రక్షణపై ఇది గట్టి సందేశం. సాక్షి టీవీపై విషప్రచారం చేసిన పచ్చ మీడియాకు చెంపదెబ్బ వంటిది. రెడ్ బుక్ రాజకీయాలకు సుప్రీంకోర్టులో గట్టి ఎదురు దెబ్బ తగిలింది. నిజాయతీపరులైన జర్నలిస్టులకు ఇది వజ్రాయుధంలాంటి తీర్పు" అని రోజా తన ట్వీట్‌లో పేర్కొన్నారు.

## 28 గంటల్లో బ్లాక్ బాక్స్ స్వాధీనం చేసుకున్నాం

అహ్మదాబాద్‌లో గురువారం జరిగిన ఘోర విమాన ప్రమాద ఘటనలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ విమానానికి చెందిన బ్లాక్ బాక్స్‌ను అధికారులు నేడు స్వాధీనం చేసుకున్నారు. ఈ దుర్ఘటనలో గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి విజయ్ రూపానీతో సహా మొత్తం 241 మంది ప్రయాణికులు, సిబ్బంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ప్రమాద కారణాలను వెలికితీయడంలో ఈ బ్లాక్ బాక్స్ అత్యంత కీలకమైన ఆధారంగా మారనుంది. విమాన ప్రమాదాల దర్యాప్తు సంస్థ (ఏఏఐబీ) తెలిపిన వివరాల ప్రకారం, ఈ బ్లాక్ బాక్స్‌ను ప్రమాద స్థలానికి సమీపంలోని ఒక భవనం పైకప్పుపై కనుగొన్నారు. అహ్మదాబాద్‌లోని మేఘానినగర్ ప్రాంతంలో ఉన్న బీజే మెడికల్ కాలేజీ హాస్టల్ భవనం మెస్ సమీపంలో విమానం కూలిపోయిన సంగతి తెలిసిందే. "బ్లాక్ బాక్స్‌ను బిల్డింగ్ పైకప్పు మీద కనుగొన్నాం" అని ఏఏఐబీ అధికారులు వెల్లడించారు. ఈ విషయాన్ని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కూడా ధ్రువీకరించారు.

ప్రమాదం జరిగిన 28 గంటల వ్యవధిలోనే ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో (ఏఏఐబీ) అధికారులు బ్లాక్ బాక్స్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారని మంత్రి తెలిపారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక ప్రకటన చేశారు. ఈ బ్లాక్ బాక్స్ లభ్యం కావడం దర్యాప్తు ప్రక్రియలో చాలా ముఖ్యమైన ముందడుగు అని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. "అహ్మదాబాద్‌లోని ప్రమాద స్థలం నుండి 28 గంటల్లోపు ఫ్లైట్ డేటా రికార్డర్ (బ్లాక్ బాక్స్)ను ఏఏఐబీ స్వాధీనం చేసుకుంది. ఇది దర్యాప్తులో ఒక ముఖ్యమైన ముందడుగు. ఈ ఘటనపై విచారణకు ఇది గణనీయంగా సహాయపడుతుంది" అని మంత్రి తన పోస్టులో పేర్కొన్నారు. ప్రస్తుతం ఏఏఐబీ అధికారులు ఈ బ్లాక్ బాక్స్‌లోని సమాచారాన్ని డీకోడ్ చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయితే ప్రమాదానికి సంబంధించిన అనేక ప్రశ్నలకు సమాధానాలు లభించే అవకాశం ఉంది.

## ఎయిర్ ఇండియా విమానానికి బాంబు బెదిరింపు.. థాయ్‌లాండ్‌లో ఎమర్జెన్సీ ల్యాండింగ్

- మొదటి పేజీ తరువాయి

విమానాశ్రయ అధికారులు తక్షణమే స్పందించి, ఎయిర్‌పోర్ట్ కంటింజెన్సీ ప్లాన్‌ను అమలులోకి తెచ్చారు. బాంబు బెదిరింపుల సమయంలో అనుసరించాల్సిన నిర్దేశిత అత్యవసర నిబంధనల ప్రకారం ప్రయాణికులందరినీ సురక్షితంగా విమానం నుంచి దించివేసి, సురక్షిత ప్రాంతానికి తరలించారు.అనంతరం అధికారులు విమానాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ప్రాథమిక సోదాల్లో ఎలాంటి బాంబు లభ్యం కాలేదని తాజా సమాచారం ద్వారా తెలిసింది. అయితే, విమానంలో ఒక బాంబు బెదిరింపు నోటు దొరికిందని అధికారులు ధ్రువీకరించారు. ఆ నోటును ఎవరు రాశారు, దానిని ఎవరు గుర్తించారు అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఈ నోటును కనుగొన్న ప్రయాణికుడిని అధికారులు విచారిస్తున్నట్లు సమాచారం.

గత కొంతకాలంగా భారతీయ విమానయాన సంస్థలు, విమానాశ్రయాలకు నకిలీ బాంబు బెదిరింపులు వెల్లువెత్తుతున్న విషయం తెలిసిందే. గతేడాది తొలి పది నెలల్లోనే దాదాపు 1,000 వరకు ఇలాంటి తప్పుడు కాల్స్, సందేశాలు అందాయని, ఇది 2023లో నమోదైన సంఖ్య కంటే దాదాపు పది రెట్లు ఎక్కువని గణాంకాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజా ఘటన మరోసారి ఆందోళన కలిగించింది.రవాణా మంత్రిత్వ శాఖ మరియు ఫుకెట్ అంతర్జాతీయ విమానాశ్రయం అధికారులు అన్ని అవసరమైన భద్రతా చర్యలు తీసుకున్నామని, పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని వారు వెల్లడించారు.

## లక్ష 50వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు షాకిచ్చిన ఏపీ సర్కార్..!

- మొదటి పేజీ తరువాయి

తక్కువ సొమ్ము లబ్ధిదారులకు అందించటం లేదని కూటమి సర్కార్ చెబుతోంది. ఇప్పటికే అప్పుల భారంతో మునిగిపోయామని అయినప్పటికీ తమ శక్తికి మించి హామీల అమలు కోసం పథకాలను ఒక్కొక్కటిగా ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ఇప్పటికే అనేకమార్లు సీఎం చంద్రబాబు ప్రకటిస్తూ వచ్చారు. ఈ క్రమంలో ప్రభుత్వంపై పథకాల భారాన్ని తగ్గించేందుకు అడుగులు వేస్తోందని వెల్లడైంది. ఖజానాపై భారం తగ్గించేందుకు ఏపీలో వివిధ ప్రభుత్వ పథకాలను పొందుతున్న లక్షన్నర మంది ప్రభుత్వ ఉద్యోగులను లబ్ధిదారుల జాబితా నుంచి గుర్తించి తొలగించేసింది. దీంతో ఒక్కసారిగా ఉద్యోగులు షాక్ అవుతున్నారు.

గత ప్రభుత్వ హయాంలో లబ్ధిదారులుగా చేరి అనేక పథకాల ప్రయోజనాలను పొందుతున్న ప్రభుత్వ ఉద్యోగులను కూటమి ప్రభుత్వం టార్గెట్ చేసిందా అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం చంద్రబాబు ప్రభుత్వం అనర్హులైన ప్రభుత్వ ఉద్యోగులు లొసుగులను ఉపయోగించుకుని పథకాలను పొందుతున్నారని భావించటంతో అలాంటి వారిని ఏరిపారేయాలని స్థానిక అధికారులు, సచివాలయ సిబ్బందికి ఇప్పటికే తగిన ఆదేశాలు జారీ చేసినట్లు తెలుస్తోంది. రానున్న కాలంలో మరింత మందిని ఇలా గుర్తించి పథకాలకు అనర్హులుగా ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం కేవలం అర్హులకు మాత్రమే పథకాలను అందించటం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై పడుతున్న ఆర్థిక భారాన్ని కొంత మేరకు తగ్గించవచ్చని భావించటమే ప్రస్తుత పరిణామాలకు కారణంగా తెలుస్తోంది. త్వరలోనే ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం స్కీమ్ కూడా స్టార్ట్ చేసేందుకు సన్నాహాలు చేస్తున్న క్రమంలో బడ్జెట్లో దానికి కోసం కేటాయింపులకు తగ్గట్టుగా ఆదాయాలను సమకూర్చుకునేందుకు ఇలాంటి చర్యలకు పాల్పడుతోందనే అభిప్రాయాన్ని కొందరు వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ పథకాలకు అనర్హులుగా మారటం కొందరిని ఆవేదనకు గురిచేస్తోంది.

## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేనికి సుప్రీంకోర్టులో భారీ ఊరట

- మొదటి పేజీ తరువాయి

కొమ్మినేని విడుదలకు సంబంధించిన అన్ని నిబంధనలు, ప్రక్రియలను సంబంధిత ట్రయల్ కోర్టు చూసుకుంటుందని జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా, జస్టిస్ మన్మోహన్ లతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది.

విచారణ సందర్భంగా కొమ్మినేని తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపిస్తూ... సాక్షి ఛానల్ లో చర్చ సందర్భంగా కొమ్మినేని మహిళల పట్ల ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదని... చర్చలో పాల్గొన్న ఒక ప్యానలిస్ట్ ఆ వ్యాఖ్యలు చేశారని కోర్టుకు తెలిపారు. దీంతో కోర్టు స్పందిస్తూ... పిటిషనర్ చేయని వ్యాఖ్యలకు ఆయనను ఎలా అరెస్ట్ చేస్తారని ఏపీ ప్రభుత్వం తరపు న్యాయవాది ముకుల్ రోహత్గిని ప్రశ్నించింది. దీనికి సమాధానంగా రోహత్గి స్పందిస్తూ... ప్యానలిస్ట్ అనుచిత వ్యాఖ్యలు చేస్తుండగా ఆయనను ప్రోత్సహించేలా కొమ్మినేని వ్యవహరించారని... గట్టిగా నవ్వుతూ ఉన్నారని చెప్పారు.

ఇరువైపుల వాదనలు విన్న ధర్మాసనం... కొమ్మినేనికి అనుకూలంగా తీర్పును వెలువరించింది. ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. ఇతరులు చేసిన తప్పుకు ఆయనను అరెస్ట్ చేయడం సరికాదని స్పష్టం చేసింది.

## మొత్తం నాశనం కాకముందే ఒప్పందం చేసుకోండి

- మొదటి పేజీ తరువాయి

దాడుల్లో అమెరికా పాల్గొనలేదని క్లారిటీ ఇచ్చారు.

"ఇప్పటికే ఇరాన్?లో చాలా మరణాలు, విధ్వంసం జరిగింది. కానీ ఈ మారణహోమాన్ని అంతం చేయడానికి ఇంకా సమయం ఉంది. ఇరాన్ ఇప్పటికైనా అణు ఒప్పందం చేసుకోవాలి. లేదంటే ఆ తర్వాత జరిగే దాడులు అత్యంత భయంకరంగా ఉంటాయి. ఇరాన్?లో ఒక మిగిలదు. ఒకప్పుడు ఇరాన్ సామ్రాజ్యంగా పిలువబడే దానిని కాపాడుకోవాలి" అని ట్రంప్ హెచ్చరించారు. ఇప్పటికే ఒప్పందం చేసుకోవాలని ఇరాన్?కు ఒక చాన్స్ ఇచ్చామని.. కానీ వారు దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారన్నారు.ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతకమైన ఆయుధాలను అమెరికా తయారు చేస్తుందని, వాటిలో చాలా ఆయుధాలు ఇజ్రాయెల్ వద్ద కూడా ఉన్నాయని తెలిపారు. గతంలో కొంతమంది ఇరానియన్ తీవ్రవాదులు రెచ్చిపోయి మాట్లాడారు. కానీ చివరకు ఏమి జరగబోతోందో వారికి తెలియదు. వాళ్లందరూ ఇప్పుడు చనిపోయారని అన్నారు.ఇరాన్ తీసుకునే ఏ చర్యనైనా అమెరికా నిశితంగా గమనిస్తోందని తెలిపారు. అమెరికా తనను తాను రక్షించుకోవడంతో పాటు ఇజ్రాయెల్‌ను రక్షించుకోవడానికి సిద్ధంగా ఉందని నొక్కిచెప్పారు. ఇరాన్ పై ఇజ్రాయెల్ చేసిన దాడులను 'అద్భుతం' అని ట్రంప్ అభివర్ణించారు. ఇరాన్ తన అణు కార్యక్రమాన్ని పరిమితం చేయాలని ట్రంప్ మరోసారి పునరుద్ఘాటించారు. కాగా, శుక్రవారం ఉదయం ఇజ్రాయెల్ 'ఆపరేషన్ రైజింగ్ లయన్' చేపట్టి ఇరాన్‌లోని అణు కేంద్రాలు, సైనిక కమాండ్ కేంద్రాలతో సహా దాదాపు 100 లక్ష్యాలపై మెరుపు దాడులు చేసింది. ఈ దాడిలో ఇరాన్ సైనిక, శాస్త్రవేత్తలకు చెందిన అనేక మంది అగ్ర నాయకులు కూడా మరణించారు. ఆరుగురు ప్రముఖ న్యూక్లియర్ సైంటిస్టులు మృతి చెందారు.

## సుప్రీం తీర్పు'.. చంద్రబాబుకు చెంపపెట్టు

- మొదటి పేజీ తరువాయి

అమరావతి నిర్మాణం పేరిట వేల కోట్ల అవినీతి నుంచి, తన పాలనా వైఫల్యాల నుంచి, క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన ఎల్లో ముఠాతో కలిసి చంద్రబాబుగారు కృత్రిమ వివాదాన్ని సృష్టించారు. అబద్ధాలు, మోసాలతో కూడిన పాలననుంచి మళ్లించడానికి, తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని గారికి ఆపాదించి, దానిచుట్టూ తన ఎల్లో గ్యాంగ్‌ద్వారా పథకం ప్రకారం విషప్రచారం చేయించారు.ద

వాటిని పట్టుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారు, ఆస్తులను ధ్వంసం చేశారు. మహిళల నిరసన పేరుతో ఒక ముసుగు వేసుకుని సాక్షి మీడియా యూనిట్ ఆఫీసులమీద, కార్యాలయాలమీద అరాచకంగా దాడులు చేయించారు. మీడియా స్వేచ్ఛను, ప్రజాస్వామ్యాన్ని కాలరాశారు. చంద్రబాబుగారు తన తప్పును తెలుసుకోకుండా ఇంకా ఆ వ్యాఖ్యలను వైసీపీకి, సాక్షి మీడియాకు ఆపాదిస్తూ జుగుప్సాకరంగా మాట్లాడ్డంతోనే ఆయన రాజకీయ లబ్ధికోసం ఈ కుట్రపన్నారని అర్థం అవుతోంది. యాంకర్‌గా వ్యవహరించిన కొమ్మినేని గారికి విశ్లేషకుడి వ్యాఖ్యలతో ఏం సంబంధం అంటూ? ఇవాళ సుప్రీంకోర్టు ఇచ్చిన ఆర్డర్ చంద్రబాబు కుట్రను బద్దలు చేసింది, ఎండగట్టింది. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లో అక్రమ అరెస్టుల అంశం మరోసారి దేశం దృష్టికి వెళ్లింది. వక్రీకరణలు, అబద్ధాలు ఎల్లకాలం చెల్లుబాటు కావు.... సత్యమేవ జయతే" అంటూ జగన్ పేర్కొన్నారు.

## ఇరాన్ సైనికాధికారులు, కీలక సైంటిస్టులను కడతేర్చిన ఇజ్రాయెల్

- మొదటి పేజీ తరువాయి

వ్యాప్తంగా ఉన్న అణు కేంద్రాలు, సైనిక స్థావరాలపై దాడులు జరిపినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, ఇరాన్ ప్రధాన యురేనియం శుద్ధి కేంద్రమైన నతాన్జ్‌లో పలు భారీ పేలుళ్లు సంభవించినట్లు ఇరాన్ మీడియా వర్గాలు, ప్రత్యక్ష సాక్షులు వెల్లడించారు. ఈ దాడుల నేపథ్యంలో ఇరాన్ నుంచి ప్రతీకార దాడులు జరగవచ్చనే ఆందోళనతో ఇజ్రాయెల్ దేశవ్యాప్తంగా అత్యవసర పరిస్థితిని ప్రకటించి, తమ సైనిక బలగాలను మోహరించింది.

**మృతి చెందిన ఇరాన్ ఉన్నతాధికారులు**

ఇజ్రాయెల్ జరిపిన ఈ దాడుల్లో ఇరాన్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్‌జీసీ) కమాండర్-ఇన్-చీఫ్ జనరల్ హొస్సేన్ సలామీ మరణించారు. 2019లో సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ చేత నియమితుడైన సలామీ, టెహ్రాన్‌లోని ఐఆర్‌జీసీ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిలో ప్రాణాలు కోల్పోయినట్లు తెలిసింది.ఈ దాడుల్లో మరణించిన వారిలో ఇరాన్ అత్యున్నత సైనికాధికారి, సాయుధ దళాల చీఫ్ ఆఫ్ స్టాఫ్ మేజర్ జనరల్ మొహమ్మద్ బఘేరి కూడా ఉన్నారు. సైనిక అధికార క్రమంలో సుప్రీం లీడర్ తర్వాత బఘేరి రెండవ స్థానంలో ఉండేవారు. మరో కీలక వ్యక్తి, ఖతమ్ అల్-అన్బియా రాష్ట్ర ప్రధాన కార్యాలయానికి నేతృత్వం వహిస్తున్న జనరల్ ఘోలం అలీ రషీద్ కూడా ఈ దాడుల్లో మరణించినట్లు సమాచారం. సుప్రీం లీడర్ సలహాదారు, ఐఆర్‌జీసీ మాజీ కమాండర్ అలీ షమా?నీ ఈ దాడిలో తీవ్రంగా గాయపడినట్లు ఇరాన్ స్థానిక వార్తా సంస్థలు నివేదించాయి.

**అణు శాస్త్రవేత్తల మరణం**

ఇజ్రాయెల్ దాడులు ఇరాన్ అణు కార్యక్రమాన్ని కూడా లక్ష్యంగా చేసుకున్నాయి. ఈ దాడుల్లో ఆరుగురు ప్రముఖ అణు శాస్త్రవేత్తలు మరణించారు. వారిలో అబ్దొల్‌హమీద్ మినౌచెహ్ర్, అహ్మద్‌రెజా జోల్ఫాఘరీ, అమీర్‌హొస్సేన్ ఫెక్హీ, మొతాలెబ్లిజాదే, మొహమ్మద్ మెహదీ తెహ్రాంచీ, ఫెరీడౌన్ అబ్బాసీ ఉన్నారు.

**వేల కిలోమీటర్ల ఆవల నుంచి గురితప్పకుండా...!**

వేల కిలోమీటర్ల ఆవల నుంచి కూడా ఇజ్రాయెల్ గురితప్పకుండా లక్ష్యాలను ఛేదించిన తీరు అచ్చెరువొందిస్తోంది. అపార్ట్ మెంట్లలో నివసిస్తున్న సైనికాధికారులు, సైంటిస్టులను అత్యంత కచ్చితత్వంతో హతమార్చినట్లు తెలుస్తోంది. అదే అపార్ట్ మెంట్లలో సాధారణ పౌరులు కూడా ఉంటున్నప్పటికీ, వారికి ఎలాంటి హాని జరగకుండా, టార్గెట్లను ఫినిష్ చేయడం ఇజ్రాయెల్ డిఫెన్స్ టెక్నాలజీకి అద్దం పడుతోంది. ఈ మేరకు కొన్ని ఫొటోలు ఇంటర్నెట్లో వైరల్ అవుతున్నాయి.

**ఇరాన్ ప్రతిస్పందన, అంతర్జాతీయ పరిణామాలు**

ఇజ్రాయెల్ చర్యలను ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ తీవ్రంగా ఖండించారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన, రక్తపాత చర్యలకు పాల్పడిందని, ఇరాన్‌పై జరిగిన ఈ నేరానికి తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.

ఈ దాడుల నేపథ్యంలో తక్షణ అంతర్జాతీయ స్పందనలు వెల్లువెత్తాయి. పలు విమానయాన సంస్థలు ఇజ్రాయెల్, ఇరాన్, ఇరాక్, జోర్డాన్ గగనతలాలపై విమాన సర్వీసులను దారి మళ్లించాయి. ఈ ఘటనతో పశ్చిమాసియాలో యుద్ధ వాతావరణం నెలకొంది, భవిష్యత్ పరిణామాలు ఎలా ఉంటాయోనన్న ఆందోళన వ్యక్తమవుతోంది.



## ఘనంగా పుల్లేటికుర్రు బూరుగులమ్మ తల్లి తీర్థం

**అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 13**
పుల్లేటికురు గ్రామదేవత బూరుగులమ్మ తల్లి తీర్థం శుక్రవారం గ్రామంలో ఘనంగా సాగింది. గ్రామస్తులు మహిళలు ఉదయం నుంచే అమ్మవారికి నైవేద్యాలు సమర్పించారు. మహిళలు కుంకుమ పూజలు చేశారు. అమ్మవారి దర్శనం కోసం భక్తులు బారులు తీరి నిల్చున్నారు.
గురువారం రాత్రి జాతర వైభవంగా జరిగింది. శుక్రవారం అమ్మవారి తీర్థం సందర్భంగా గ్రామంలో సందడి చోటు చేసుకుంది. పి గన్నవరం సీఐ ఆర్ భీమరాజు ఆధ్వర్యంలో ఎస్ ఐ కేర్ చిరంజీవి, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ | డా॥బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ | తూ॥ గోదావరి | ప॥ గోదావరి | ఏలూరు

## వాడిగా వేడిగా కౌన్సిల్ సమావేశం

### వాటర్ ట్యాంక్ మరమ్మతులకు టెండర్

### అనునిత్యం నీటి సరఫరాకు ట్రాక్టర్లు



**మండపేట. పెన్ పవర్.జూన్13:**
మునిసిపల్ కౌన్సిల్ సాధారణ,అత్యవసర సమావేశాలు చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. ఎక్స్ అఫిషియో సభ్యులు గా రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మెన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు హాజరయ్యారు. అజెండా లో నీ అంశాలు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా రసవత్తర చర్చ జరిగింది. వాడి వేడి వ్యాఖ్యలతో కౌన్సిల్ వేడెక్కింది. మునిసిపల్ వాటర్ ట్యాంకు కు మరమ్మతులు చేపట్టేందుకు రూ 27 లక్షల తో డ్రోమ్ ఏర్పాటు కు చైర్ పర్సన్ ముందస్తు అనుమతి ను రాటిఫై చేశారు. 30 వార్డుల్లో ట్రాక్టర్ ట్యాంక్ ల ద్వారా నీరు సరఫరా చేయడానికి ఒక్కో ట్రాక్టర్‌కు నెలకు రూ 81 వేలు అద్దె ప్రాతిపదికన రెండు ట్రాక్టర్‌లు వినియోగించే అంశం ఆమోదించారు. పలు అభివృద్ధి పనులు కాంట్రాక్ట్ లు ఆమోదించారు. ఈ సమావేశంలో కమిషనర్ టివి రంగారావు, డి ఇ శ్రీనివాస్, అర్ వో శాస్త్రి, ఏ ఈ లు సిబ్బంది పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 13**
పేద ప్రజలకు ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తుండగా సివిల్ సప్లై అధికారులు శుక్రవారం పట్టుకున్నారు. ఏపీ 05 టీజే 0096 నెంబరు గల అశోక్ లేలాండ్ వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారనే పక్కా సమాచారం మేరకు మండలంలోని జొన్నాడ సెంటర్ వద్ద సివిల్ సప్లై అధికారులు పట్టుకున్నట్లు ఎస్సై అశోక్ వివరించారు. ఆ వాహనంలో 42 బస్తాలలో 2 టన్నుల 110 క్వింటాళ్లు రేషన్ బియ్యం లభ్యమయ్యాయన్నారు. దీని విలువ సుమారు రూ.97 వేల రూపాయల ఉంటుందని, ఎంఎస్ఓ సిహెచ్ఎస్జి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు 6ఏ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## వాడపల్లి ఆలయ అభివృద్ధి పనులు

### పరిశీలించిన ఎమ్మెల్యే బండారు

**భోజనం ఎలా ఉందో భక్తుల అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే**



**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 13**
ప్రముఖ పుణ్యక్షేత్రం, కోనసీమ తిరుమలగా ప్రఖ్యాతి వహించిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయం వద్ద భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న వకుళమాత అన్నదాన భవనం, పార్కింగ్ కేంద్రం, రహదారి నిర్మాణ పనులను శుక్రవారం కొత్తపేట శాసన సభ్యులు బండారు సత్యానందరావు పరిశీలించారు. అభివృద్ధి పనులను సమీక్షించారు. భక్తులకు ఎటువంటి లోపాలు తలెత్తకుండా అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తిచేయాలని ఆలయ అధికారులకు సూచించారు. ఆలయంలో జరుగుతున్న నిత్యాన్నదానాన్ని పరిశీలిం చారు. భక్తులకు లభిస్తున్న సౌకర్యాల గురించి, అన్నదానం ఏర్పాట్ల గురించి, భోజనం ఎలా ఉంది వంటి అంశాలను భక్తులను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆయన ఆలయ అధికారులను ఆదేశించారు.



## నిరూపయోగంగా ప్రభుత్వ భవనాలు

**వైసిపి హయాంలో నిర్మాణం కూటమి హయాంలో ప్రారంభోత్సవంలో జాప్యం**


ప్రారంభోత్సవానికి నోచుకోని రైతు సేవా కేంద్రం

**సీతానగరం, పెన్ పవర్, జూన్ 13:**
దేవుడు వరమిచ్చినా పూజారులు కరుణించని వైనంలా మారాయి సీతానగరం మండలంలో రఘుదేవపురం గ్రామపంచాయతీ పరిధిలో రైతు సేవా కేంద్రం నిర్మాణాలు విషయంలోకి వెళితే గత ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఈ నిర్మాణాలను మొదలుపెట్టి ఎన్నికల సమయానికి పూర్తి చేసింది. అయితే ఇప్పటికీ ఇవి ప్రారంభోత్సవానికి నోచుకోని పరిస్థితుల్లోనే ఉండిపోయాయి, లక్షల రూపాయలు ఖర్చు పెట్టి నిర్మించిన ఈ కేంద్రాలు ప్రారంభోత్సవం గండంతో నీది ఉపయోగంగా పడి ఉన్నాయి. ప్రజా అవసరాల కోసం జరిగిన ఈ నిర్మాణాలు ప్రస్తుతం అందుబాటులో రాకపోవడంతో ఆ ప్రజలే ఇబ్బందులు పడే పరిస్థితికి చేరాయి, నిరుపయోగంగా పడి ఉన్న ఆ భవనాలను గ్రామానికి చెందిన కొందరు తమ సొంత ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటు న్నట్లుగా ప్రజల నుండి ఆరోపణలువెలువెత్తుతున్నాయి, కొంతమందైతే రాజకీయాలు కూడా ఇందులో ప్రధాన పాత్ర పోషిస్తున్నాయని గత ప్రభుత్వం హయాంలో జరిగిన నిర్మాణం గనుక ప్రారంభోత్సవం జరిగిన తమకు ఒరిగేదేమీ ఉండదనే ఆలోచన ప్రజా ప్రతినిధులు జాప్యంచేస్తూ ఉండొచ్చని అందుకే ఇవి నిర్మాణం తోనే ఆగిపోయినట్లుగా రైతుల నుండి ఆ నోట ఆ నోట బలంగా వినిపిస్తున్నాయి, రైతు సేవా కేంద్రంపై వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి తక్షణమే రైతు సేవా కేంద్రాన్ని రైతులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకోవాలని రైతులు మండల ప్రజలు కోరుతున్నారు.



### ప్రసన్నాంజనేయ స్వామి గుడి పనులు

## వేగవంతం చేయాలి

**ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 13:**
ప్రసన్నాంజనేయ స్వామి గుడి పనులు వేగవంతం చేయాలని ఏలేశ్వరం మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు గొల్లపల్లి నరసింహమూర్తి అన్నారు. మండల పరిధిలోని యర్రవరం గ్రామంలో ప్రసన్నాంజనేయ స్వామి గుడి ప్రాంగణం అభివృద్ధికి ఎంపీపీ నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో ఆలయ ప్రాంగణంలో పనులను శుక్రవారం పరిశీలించారు. ప్రసన్న అంజనేయ స్వామి గుడి వద్ద పార్కింగ్ టైల్స్ వేస్తున్న పనులు పరిశీలించారు. ఎంపీపీ వెంట టి.డి. పి. నాయకులు బస్వా ప్రసాద్, మైరాల కనకరావు, పంచాయతీ కార్యదర్శి వర్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం నిధులు విడుదల

**వై రామవరం, పెన్ పవర్, జూన్ 13 :**
మండలంలో తల్లికి వందనం పథకం ద్వారా 5,626 మంది విద్యార్థులకు వర్తించిందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు. మండలంలో 17 పంచాయతీలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, జూనియర్ కాలేజీ విద్యార్థులకు తల్లికి వందనం ద్వారా 5626 మందికి 7,31,38,000 రూపాయలు ప్రభుత్వం ద్వారా విడుదల అయ్యాయని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రుల ఖాతాల్లో నగదు జమ అయిందని అన్నారు.



## మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన

**పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 13 :**
పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నాం

### ఎమ్మెల్యే పితాని

### రూ.6.00 లక్షలు వ్యయంతో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల ప్రారంభం

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-13:**
గ్రామాల్లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నామని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మార్టేరు పెద్ద వీధి, నాయి బ్రాహ్మణుల వీధిలో రూ.6.00 లక్షలు వ్యయంతో నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలా నిత్యవసర వస్తువు అయిన విద్యుత్ సరఫరా లో లో వోల్టేజ్ సమస్యను పరిష్కరించడానికి పాలకులు పట్టించుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎలక్ట్రికల్ పోల్స్ పీటర్లు కండక్టర్లను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో బలవటం చేసేందుకు కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు నూతన విద్యా విధానానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ శ్రీకారం చుట్టారని అన్నారు. ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులకు బోధనపై శిక్షణ ఇచ్చి, నూతన విద్యా విధానంలో పెను మార్పులు తీసుకువస్తున్నారని అన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి దొడ్డి బియ్యాన్ని పాలిష్ పట్టి పంపిణీ చేసేవారని ఈ ఏడాది నుండి సూపర్ ఫైన్ సన్న రకాలను సరఫరా చేస్తూ నాణ్యమైన బియ్యంతో పిల్లలందరూ ఆరోగ్యంవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు అంతేకాకుండా డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణ విద్యా మిత్ర ద్వారా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగు షూ బెల్ట్ విద్యా సామాగ్రిని అందజేయడం జరుగుతుందన్నారు. ప్రపంచ దేశాల్లో ఒకే యూనిక్ నెంబర్ తో ఐడెంటి కార్డు ఇచ్చేలా అపార్ కార్డులను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్ రామకృష్ణ, ఎలక్ట్రికల్ ఏఈజీ నాగేశ్వరరావు, తేతలి రాజారెడ్డి, కర్రీ అచ్యుత్ రామిరెడ్డి, ఆలీ, తదితరులు పాల్గొన్నారు.



## కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



**రావులపాలెం పెన్ పవర్ జూన్ 13**
కరెంటు వైర్ తగిలి మృతిచెందిన సంఘటన రావులపాలెం చోటు చేసుకుంది. శుక్రవారం టిప్పర్ లారీకి రిపేరు చేస్తుండగా లారీ డ్రైవర్ కోటేశ్వరరావు ఎటువంటి హెచ్చరికలు ఇవ్వకుండా లారీ లిఫ్టు క్యాబిన్ పైకి లేపడంతో లిఫ్టు పైన ఉన్న లెవెన్ కె.వి కరెంటు వైర్లకు తగిలి పనిచేసుకుంటున్న వాసంశెట్టి పల్లంరాజు కు కరెంటు షాక్ తగిలి అక్కడికక్కడే చనిపోయినట్లు మృతుని భార్య వాసంశెట్టి పల్లాలమ్మ ఇచ్చిన రిపోర్టుపై ఎస్సై ఎన్. రాము కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు . వివరాల్లోకి వెళితే అంబాజీపేట మండలం కముజువారి లంక గ్రామానికి చెందిన వాసంశెట్టి పల్లంరాజు, రావులపాడు నందు మురళీకృష్ణ ఆటో గ్యారేజ్ పేరున లారీ మెకానిక్ పనులు చేసుకుంటూ జీవిస్తున్నట్లు తెలిపారు.

# నాయీబ్రాహ్మణులకు పెరిగిన కనీస వేతన చెక్కును అందించిన ఎమ్మెల్యే బండారు



ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 13

కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఒక్కొక్కటిగా నెరవేరుస్తుందని కొత్తపేట శాసనసభ్యులు బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ దేవాలయాల్లో విధులు నిర్వహిస్తున్న నాయీబ్రాహ్మణులకు ఎన్నికల ముందు హామీ ఇచ్చినట్లుగా వారి కనీస వేతనాన్ని రూ.20వేల నుంచి రూ.25వేలకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచింది. వాడపల్లి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో విధులు నిర్వహిస్తున్న



నాయి బ్రాహ్మణులకు పెరిగిన వేతన చెక్కును అందించిన ఎమ్మెల్యే బండారు ఈ సందర్భంగా నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ, ముదునూరి వెంకటరాజు,ముళ్ళపూడి భాస్కరరావు, కాయల జగన్నాధం తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎంపీడీవోగా సాల్మన్ రాజు బాధ్యతలు స్వీకరణ..



దేవీపట్నం,పెన్,పవర్,జూన్13:

దేవీపట్నం మండలం నూతన ఎంపీడీవో గా ఎస్.సాల్మన్ రాజు బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది,పుష్పగుచ్చాలు అందించి,ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సాల్మన్ రాజు మాట్లాడుతూ... నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మండలంలోని ప్రజలకు,ప్రతి గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, తమ కర్తవ్యాన్ని సమగ్రంగా నిర్వహిస్తానని తెలియజేస్తూ,తన పరిధిలో ప్రజలకు న్యాయం చేస్తానని అన్నారు.దేవీపట్నం మండలంలో ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించడం తమకు అత్యంత ఆనందంగా ఉందని అన్నారు.గుమ్మలక్ష్మీపురం మండలం నుండి బదిలీలపై దేవీపట్నం మండలం రావడం జరిగిందని అన్నారు.అందరూ ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులతోనూ, సమరస్యముగా ఉంటూ ప్రజా సమస్యల పట్ల వెంటనే స్పందిస్తూ,త్వరితగతిన పరిష్కారం చేస్తూ,మండల అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేశారు.

# పీసా కమిటీ తీర్మానాలు పై ప్రజలకు అవగాహన

- పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు
- పీసా కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు

వి.ఆర్.పురంపెన్.పవర్.జూన్.13

మండలంలోని చిన్నమట్టపల్లి పంచాయితీ సర్పంచ్ పిట్టా రామారావు,పీసా కమిటీ ఉపాధ్యక్షులు కోటం జయరాజు ఆధ్వర్యంలో పీసా కమిటీ తీర్మానాలు పై ప్రజలకు అవగాహణ కల్పించడం జరిగింది. ఈసందర్భంగా పంచాయితీ సర్పంచ్,పిట్టా రామారావు మాట్లాడుతూ చిన్నమట్టపల్లి పంచాయితీ పరిధిలోని గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించాలంటే ప్రతి పంచాయితీ గ్రామాల్లో పంచాయితీ సర్పంచ్ పిసా కమిటీ సభ్యులు కలిసికట్టుగా పనిచేస్తే





మన గ్రామాలలో మనం అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు నడిపించవచ్చు మనకు ఏ చిన్న సమస్య వచ్చినా అందరూ కలిసికట్టుగా ఉండి సర్పంచులు పిసా కమిటీ సభ్యులు కార్యదర్శిలు తీర్మానాలు చేసి పై అధికారులకు తెలియజేస్తే మన గ్రామాలు అభివృద్ధి పథంలో నడుస్తాయని,ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు గ్రామ పెద్దలు గ్రామస్తులు మహిళలు అందరూ కలిసికట్టుగా ఉండి తీర్మానాలు చేస్తే బాగుంటుందని, ఆయన కోరారు.

# మహావిష్ణు ఆలయంలో భక్తులకు అన్న ప్రసాద వితరణ

ఏలేశ్వరం, పెన్ పవర్, జూన్ 13:

స్థానిక శివాలయం వీధిలో ఉన్న మహావిష్ణు ఆలయ ప్రాంగణంలో భక్తులకు శుక్రవారం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. విష్ణు ఆలయ ప్రాంగణంలో అన్నవరం దేవస్థానం వారి అనుబంధ ఆలయం శ్రీ దేవి భూదేవి సమేత వీరవెంకట సత్యనారాయణ స్వామి ఆలయం ఉంది. సత్యనారాయణ స్వామి వారి ఆలయంలో గత వారం రోజుల నుండి స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నిర్వహించారు. అయితే గురువారం రాత్రి పుష్ప యాగంతో స్వామివారి కల్యాణ మహోత్సవాలు ముగిసాయి. ఈ సందర్భంగా అన్నవరం స్వామి వారి ఆలయ ప్రచారకర్త నల్లమిల్లి కృష్ణ బాబు మాట్లాడుతూ 2017 సంవత్సరంలో స్వామివారు కలలోకి వచ్చి మీ కళ్యాణానికి విందు భోజనాలు ఏర్పాటు చేస్తారు, మరి నా కళ్యాణ అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టండి అని చెప్పడంతో ఇదే విషయాన్ని అన్నవరం దేవస్థానం అధికారులకు తెలియజేయడంతో వారు ఏలేశ్వరం సత్యదేవుని ఆలయంలో కళ్యాణం తో పాటు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారని తెలిపారు. దీంతో ఆహార పదార్థాలు అన్నవరం దేవస్థానం వారి వద్ద నుండి ప్రతి సంవత్సరం ఏలేశ్వరం దేవాలయం తీసుకువచ్చి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. ఆలయ చైర్మన్ ఐ.వి రోహిత్, ఈవో ఈ సుబ్బారావు ఆదేశాలతో ఏలేశ్వరం దేవాలయం కళ్యాణ ఉత్సవాలతో పాటు సుమారు 2000 మందికి అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అన్నవరం



దేవస్థానం ఆలయ ఇన్స్పెక్టర్ గణపతి, కౌన్సిలర్, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు మూదీ నారాయణస్వామి, ఆలయ ప్రధాన అర్చకులు పొన్నూరు సత్యనారాయణ,పొన్నూరు బుజ్జి, ఏలేశ్వరం ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వాగు రాజేష్,విశ్వహిందూ పరిషత్ మహిళా సంఘాల సభ్యులు, భక్తులకు సహాయ సహకారాలు అందించారు. ఈ సందర్భంగా మూది నారాయణస్వామి మాట్లాడుతూ ఏలేరు నది తీరాన ఉన్న ఆలయ సమూహాలు భక్తులకు పుణ్య స్థానాలకు, పూజా పునస్కారాలకు, అనేక సత్కర్మలు చేయడానికి అనువుగా ఉండడం విశేషమన్నారు.

## నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్న

# పేదలకు అడ్డ కొండ భూములను కేటాయించాలి

జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 13:

అడ్డ కొండ భూముల కోసం గత నాలుగు దశాబ్దాలుగా అనేక త్యాగాలతో పోరాడుతున్న మల్లిసాల, కె.గోపాలపురం పేదలకు ఆ భూములు కేటాయించి, పట్టాలు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం మల్లిసాల గ్రామం అడ్డ కొండ భూములలో రైతు కూలీలతో ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రమేష్ అధ్యక్షత వహించగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు హాజరై మాట్లాడారు. ఆ భూములపై సమావేశం చర్చించి కొన్ని నిర్ణయాలని తీర్మానించింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా మల్లిసాల, కె.గోపాలపురం గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు ఇతర పేదలు అడ్డకొండ భూములపై అనేక వ్యయ ప్రయాసలతో పోరాడుతున్నారన్నారు. అనేక నిర్బంధాలు, కేసులు, జైలు జీవితాలు ఎదుర్కొని ఏలేటి ఫ్యామిలీ నుండి ఈ భూమిని రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో వెలికి తీసి ఏలేటి ఫ్యామిలీ అమ్ముకోకుండా ప్రజలు పరిరక్షించారని అన్నారు. గరిమల సీ.సీ.ఎల్.ఏ కోర్టు ఏలేటి ఫ్యామిలీకి వ్యతిరేకంగా ఇచ్చిన తీర్పు నేపథ్యంలో అడ్డ కొండ భూములను నాలుగు దశాబ్దాలుగా పోరాడుతున్న దళిత, గిరిజన, ఇతర పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అడ్డ కొండ భూములను పేదలకు పంచేవరకు రైతు కూలీ



సంఘం పోరాటం కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర నాయకులు కొండ దుర్గారావు, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వల్లూరు రాజబాబు, ఏఐఎఫ్టీయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కుంచె అంజిబాబు, పిడిఎస్యు( వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కడితే సతీష్, ప్రగతిశీల మహిళా సంఘం స్త్రీ విముక్తి కన్వీనర్ డొక్కులూరి సంగీత, రెడ్డి దుర్గాదేవి, ఏపీ ఆర్ సి ఎస్ నాయకులు కర్నాకుల రామలింగేశ్వర రావు, దేశెట్టి సురేష్, జాను, అబ్బులు, వేమగిరి వెంకటేశ్వరరావు, ఆకుమర్తి పెద్ద, పందిరి నాగార్జున, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అగ్ని బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం

- జనసేన మండల అధ్యక్షులు ఎం.సాయికృష్ణ
- జనసేన పార్టీ జనసైనికులు వీరమహిళ ప్రమీల

వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.13

మండలంలోని సీతంపేట గ్రామంలో ఇటీవల ప్రమాదవ శాత్తు గృహాలు అగ్నికు ఆహుతి కావడంతో ముత్యాల సుందర్ రాములు,ముత్యాల రమేష్,సర్వం కోల్పోయారు. ఆ కుటుంబాలకు శుక్రవారం జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,జనసైనికులు ఆధ్వర్యంలో పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.ప్రభుత్వం ద్వారా వచ్చే సహాయం కూడా కూటమి ప్రభుత్వం అందజేస్తుందని,ఆ కుటుంబాలకు భరోసా ఇచ్చారు. ఎం.రమేష్, ఎం.సుందర్, రాములు జనసేన పార్టీ నాయకులకు,జనసైనికులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు వీరమహిళ బాగుల ప్రమీల,మండల కార్యదర్శులు బాగుల అంజన్ రావు,పెట్టా నాగేంద్రబాబు, యూత్ నాయకులు పెడపెట్ల పవన్ కళ్యాణ్, ముంజపు సాయిరాం,నాయకులు ములకాల కిషోర్, ముంజపు శ్రీరామ్, కొత్తూరు శేషు, మాచర్ల వేణుబాబు, తదితరులు పాల్గొన్నారు.

# పల్లంరాజు మృతికి ఘన నివాళులు

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 13

కముజు వారిలంక గ్రామ టిడిపి అధ్యక్షులు వాసంశెట్టి పల్లంరాజు విద్యుత్ షాక్ తో ఆకస్మిక మృతి చెందారు. పల్లంరాజు ఆత్మకు శాంతి చేకూరాలని పల్లంరాజు భౌతికాయానికి పూలమాల వేసీ నివాళులర్పించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసారు. పి. గన్నవరం నియోజకవర్గ టిడిపి కో కన్వీనర్ దాసరి వీరవెంకట సత్యనారాయణ, మండల పార్టీ కార్యదర్శి గూడాల ఫణి, వాసంశెట్టి పల్లంశెట్టి, గుబ్బల నాగ వెంకట రమణ, బొక్కా శ్రీనివాసు, కముజు శ్రీ నివాసరావు తదితరులు ఉన్నారు.





## జాతీయ తైక్వాండో పోటీలకు

# అంబాజీపేట క్రీడాకారులు ఏంపిక

అంబాజీపేట, పెన్ పవర్, జూన్ 13

జాతీయ తైక్వాండో పోటీలకు అంబాజీపేట శ్రీనివాస తైక్వాండో క్లబ్ క్రీడాకారలు ఎంపికైనట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తైక్వాండో కార్యదర్శి బి.అర్జునరావు, డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా తైక్వాండో కార్యదర్శి పితాని త్రిమూర్తులు, కోచ్ పితాని భార్గవి శ్రీకళ తెలిపారు. జాతీయ స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అంబాజీపేట జెడ్పీ హైస్కూల్లో శుక్రవారం అభినందించారు. ఈ నెల 9 నుంచి 11వ రకు అనంతపురం జిల్లా తాడిపత్రిలో జరిగిన 42వ రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో శ్రీనివాస తైక్వాండో క్లబ్ క్రీడాకారులు అత్యంత ప్రతిభ కనబర్చి



జాతీయ పోటీలకు ఎంపికయ్యారన్నారు. సబ్ జూనియర్ విభాగంలో జి. జెస్సీలేఖన, జి.లాహితితేజ, ఎం.టి.ఎస్. లక్ష్మి, క్యాడిట్ విభాగంల ఎం.మౌనిక, జూనియర్ విభాగంలో పి.ఆదిత్యలు బంగారు పతకాలను సాధించారన్నారు. ఎం.ఎల్.డి. నూకేష్, పి.ఎల్.ప్రసన్న, దేవకుమార్: ఎ. భార్గవ్, బి.హెచ్. హేమ రిత్విక్ లకు సిల్వర్ మెడల్స్ సాధించారు. బి.కుసువీరు, జి. పూజితదేవి బ్రాంజ్ మెడల్ను కైవసం చేసుకున్నారు. ఈ నెల 20వ తేదీన హరిద్వార్లో జరిగే నేషనల్ తైక్వాండో పోటీలలో పాల్గొనున్నారన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబర్చి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులను, కోచ్ భార్గవి శ్రీకళను ఎంఈఓలు కాంద్రేగుల వెంకటేశ్వరరావు, మోకా ప్రకాష్, హెచ్ఎం కడలి సాయిరామ్, ఎస్సై కె.చిరంజీవి, పీడీ కుంపట్ల ఆదిలక్ష్మి, పీఈటీ అందె సూర్యకుమారిలు అభినందించారు.

## జనసేన క్రియాశీలక
# సభ్యత్వం కిట్లు పంపిణీ



**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 13:**

జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో ఉమర్ అలీషా మందిరంలో శుక్రవారం కాట్రావులపల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో జనసేన క్రియాశీలక సభ్యులకు సభ్యత్వం కిట్లను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిధిగా హాజరై క్రియశీలక సభ్యులకు కిట్లను అందించారు. ఈ సందర్భంగా గ్రామం నుండి 610 సభ్యత్వాలు చేసిన జనసేన కార్యకర్తలను తుమ్మలపల్లి రమేష్ అభిందించారు. అనంతరం తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్సు ఇవ్వడం అనేది దేశంలో ఏ రాజకీయ పార్టీ చేయలేదన్నారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తనను నమ్ముకున్న కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బంది వచ్చిన ఆదుకునేందుకు ఈ చక్కటి ఇన్సూరెన్సు కార్యక్రమం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జగ్గంపేట టౌన్ అధ్యక్షులు గవర సుధాకర్, కాట్రావులపల్లి అధ్యక్షులు సుంకర శ్రీనివాస్, దాడి మణికంఠ, తోటా సంతోష్, నార్లా దినేష్, గోలగాని లోవా రాజు, తోటా వెంకన్న, సుంకర తారక్, మునస దుర్గారావు, అడాపా మహేష్, మాదారపు వీరబాబు, మెడిబోయిన గంగాధర్, గోన శివ, కురుమల్ల నాగేశ్వరావు ఇతర జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వేగుళ్ళ ను సత్కరించిన శెట్టి బలిజ సంఘం నాయకులు

**మండపేట, పెన్ పవర్, జూన్ 13**

మండపేట 13వ వార్డులో శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మున్సిపల్ నిధులు రూ.36 లక్షలు మంజూరు చేయించటం పట్ల ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావుకు శెట్టిబలిజ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగుళ్ళకు పుష్పగుచ్చం అందజేసి, దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ.. మాజి మున్సిపల్ చైర్మన్ చుండ్రు శ్రీవర ప్రకాష్ చైర్మన్గా



ఉండగా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ.20 లక్షలు కేటాయించినట్లు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం దీన్ని రద్దు చేసినట్లు తెలిపారు. పిల్లి సుభాష్ చంద్రబోస్ రూ.30 లక్షలు కేటాయిస్తే వైసీపీ నాయకులు ఆ నిధులను క్యాన్సిల్ చేశారన్నారు. తమ కోరిక మేరకు ఎమ్మెల్యే వేగుళ్ళ చొరవతో మరలా శెట్టిబలిజ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు శాంక్షన్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పిల్లి గణేశ్వరరావు, మండపేట మార్కెట్ కమిటి చైర్మన్ చింతపల్లి రామకృష్ణ, పలివెల వెంకన్న, సొసైటి చైర్మన్ కుక్కల రామారావు, సంఘ నాయకులు మునిని సత్యనారాయణ, కుక్కల భాస్కరరావు, ఎం శ్రీనివాసరావు, వెంకటేష్, కుక్కల సత్యనారాయణ, నాగబాబు, నాగేష్, కుక్కల శ్రీను, కె.తిరుమలరావు, వాసంశెట్టి శ్రీను, మేడిశెట్టి శ్రీను, కుక్కల శ్రీను,చలబోయిన మాచరరావు, చలబోయిన వీర్రాజు, పిల్లి గంగరాజు, వల్లు రాజు, పలివెల జానికయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ కాపు సేవా సమితి
## రాష్ట్ర యువత అధ్యక్షులుగా
# సైతిన నాగేశ్వరరావు నియామకం

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 13:**



భారతీయ కాపు సేవా సమితి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువత అధ్యక్షులుగా కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం జె.కొత్తూరు గ్రామానికి చెందిన సైతిన నాగేశ్వరరావును నియమించి భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా)శుక్రవారం నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భారతీయ కాపు సేవా సమితి వ్యవస్థాపక మరియు జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) మాట్లాడుతూ కాపుల అభ్యున్నతికి, కాపుల ఐక్యత కొరకు భారతీయ కాపు సేవా సమితి అండగా నిలుస్తుందని తెలిపారు. అనంతరం భారతీయ కాపు సేవా సమితి రాష్ట్ర యువత అధ్యక్షులు సైతిన నాగేశ్వరరావు మాట్లాడుతూ రానున్న రోజుల్లో భారతీయ కాపు సేవా సమితి ఆధ్వర్యంలో అనుబంధ కమిటీలను పూర్తి చేస్తామన్నారు. ఇప్పటికే 6వేల మంది సభ్యులు ఉన్నారని భవిష్యత్తులో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని నాగేశ్వరరావు తెలియజేసారు.

# అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం

**టీ నర్సాపురం,పెన్ పవర్, జూన్ 13:**

అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా టీ నర్సాపురం మండల అధ్యక్ష కార్యదర్శులుగా కార్యదర్శి మడకం కుమారి అధ్యక్షురాలు పంచకర్ల నాగలక్ష్మి ఎన్నికయ్యారుఅఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా మండలి మహాసభ ప్రజాసంఘాల కార్యాలయంలో శిరీష అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం టీ నర్సాపురం మండల కమిటీ కార్యదర్శి మడకం కుమారి పత్రికలు ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు రోజు రోజుకు పెరిగిపోతున్నాయని మహిళలపై దాడులను అరికట్టాలని అన్నారు మండల



మహాసభ కార్యక్రమంలో మండల కమిటీ కార్యదర్శిగా మడకం కుమారి అలాగే మండల అధ్యక్షురాలుగా పంచకర్ల నాగలక్ష్మి ఎన్నికయ్యారని కమిటీ సభ్యులుగా మోందు శిరీష పట్ల మంగ కుమారి మరి కొంతమంది మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారని మహిళా సమస్యలపై మండలంలో జరుగుతున్న దాడులపై నిరంతరం పనిచేస్తామని తెలిపారు.

# శరవేగంగా లొల్ల సైఫాన్ పనులు

## వాడపల్లి వెంకన్న ఆలయానికి వెళ్లే వాహనదారులకు ఆటంకం కలిగించద్దు అధికారులకు సూచన

## ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

**ఆత్రేయపురం పెన్ పవర్ జూన్ 13**

ఆత్రేయపురం మండలం లొల్ల వద్ద 2.92 కోట్ల వ్యయంతో శరవేగంగా జరుగుతున్న సైఫాన్ పనులను శుక్రవారం ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పరిశీలించారు. చేరవ వేగంగా పనులు పూర్తయ్యేలా చూడాలని అధికారులకు సూచించారు.



సైఫాన్ నిర్మాణం పనుల వల్ల శనివారం వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్ళే వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్ ) ఎస్సై ఎస్ రాము పాల్గొన్నారు.

# ఇనుప పైపులు సిమెంటు రేకులు సామాగ్రి అందజేత

## - జె.కె.సి.టీ.ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్, ట్రస్ట్, బృందం



**వి.ఆర్.పురం పెన్.పవర్.జూన్.13**

మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల రమేష్,ముత్యాల సుందర్,రాములు గృహాలు ఈనెల 6.వ తేదీన విద్యుత్తు షార్ట్ సర్క్యూట్,తో పూర్తిగా అగ్నికి ఆహుతి కావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న చింతూరు ఆయుర్వేద వైద్యులు జె.కె.సి.టీ.ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్,శుక్రవారం స్వయంగా తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని అగ్ని బాధిత కుటుంబాలను పరామర్శించి,గృహాలు నిర్మాణానికి కావలసిన ఇనుప పైపులు సిమెంటు రేకులు అగ్ని బాధితులకు



అందజేశారు.సీతంపేట అగ్ని బాధితులు చింతూరు ఆయుర్వేద వైద్యులుజమాల్,ఖాన్,కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ముత్యాల రామారావు,జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ,టిడిపి పార్టీ నాయకులు సూర్య ప్రకాశరావు,మామిడి రాజు,చింతూరు జె.కె.సి.టి. ట్రస్ట్,బృందం తదితరులు పాల్గొన్నారు.

# మదర్ థెరిసా పాఠశాలలో పాఠ్య పుస్తకాల పంపిణీ

## పాల్గొన్న 9వ డివిజన్ జనసేనపార్టీ అధ్యక్షులు టివివి సత్యన్నారాయణ

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 13 :**

కాకినాడ 9వ డివిజన్ గుడారిగుంట లో గల మదర్ థెరిసా ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ కార్యక్రమంలో 9వ డివిజన్ అధ్యక్షులు టివి టీవీవి సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా పాఠశాలకు నూతనంగా





వచ్చిన ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులకు సత్కరించారు. ఈ పాఠశాలకు బదిలీపై ప్రధానోపాధ్యాయునిగా నూతనంగా వచ్చిన వివిఎస్ఎల్ రాజుతో మాట్లాడి పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా తొమ్మిదో డివిజన్ అధ్యక్షుడు టివివి సత్యనారాయణ మాట్లాడుతూ గతంలో జనసేన పార్టీ తరపున పాఠశాలకు భోజనం ప్లేట్లు సీలింగ్ ఫ్యాన్లు వాటర్ ట్యాంకులు బహుకరించడం జరిగిందని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు తమ దృష్టికి తీసుకువచ్చిన ప్రధాన సమస్యలైనా సైకిల్ పార్కింగ్ మైక్ సిస్టం పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా పాఠశాలలో తరగతి గదుల నిర్మాణం తదితర సమస్యలను స్థానిక ఎమ్మెల్యే వనమాడి కొండబాబు ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ సహాయ కార్యదర్శి కటారి శ్రీను తొమ్మిదో వార్డు జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ములికి శ్రీనివాస్ మదర్ తెరిసా స్కూల్ కమిటీ చైర్మన్ కొండ శ్రీనివాస్ నక్క స్వామి నక్క శీను బాబు కన్నాటి రాంబాబు జక్కి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ పనులకు
# త్రాగునీరు వినియోగం
## పట్టించుకోని అధికారులు



**వై రామవరం,పెన్ పవర్, జూన్ 13:**

ఏ విధమైన కాంట్రాక్ట్ నిర్మాణాలకు మంచినీటిని వినియోగించరాదనే నీయమ, నిబంధనలు ఉన్న మంచినీటిని ఉపయోగిస్తున్న, అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ప్రజల అవసరాల కోసం వినియోగించవలసిన త్రాగునీటిని ఏ విధమైన కాంట్రాక్ట్ నిర్మాణాలకు ఉపయోగించరాదని నియమం ఉందని పలువురు అంటున్నారు. త్రాగునీరు లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతుంటే కాంట్రాక్టర్లు వారి అవసరానికి మంచి నీటిని ఉపయోగిస్తున్నారని అంటున్నారు. మండలంలో కె ఎర్రగొండ పంచాయతీ రేగడి పాలెం గ్రామంలో నిర్మిస్తున్న డ్రైనేజీకి పంచాయతీ కులాయి ద్వారా విడుదలవుతున్న మంచినీటిని ఉపయోగిస్తున్నారు. ఇకనైనా అధికారులు స్పందించి కాంట్రాక్టు నిర్మాణాలకు మంచినీటిని ఉపయోగించకుండా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుచున్నారు.

# రక్తదాన శిబిరం మరియు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్‌లు అడ్డతీగల సిహెచ్

**అడ్డతీగల, పెన్ పవర్, జూన్ 14**

అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ప్రపంచ రక్తదాన దినోత్సవం జూన్ 14 సందర్భంగా హాస్పిటల్ లొ రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ సిబ్బంది మరియు చుట్టూ ప్రకల గ్రామం లొ ఉన్న సంఘ సంస్కర్తలు కొంతమంది స్వచ్ఛందంగా వచ్చి రక్త దానం చేసారు.అదేవిదంగా విశాఖపట్నం నుంచి మెడికవర్ హాస్పిటల్ నుంచి వచ్చిన బృందం క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు 60 మందికి పైగా చేసారు. ఈ ఈ కార్యక్రమం లొ హాస్పిటల్ కౌన్సిలర్ నారే.వాసు పేషెంట్స్ కి రక్తం ఇవ్వడం వలన ప్రయోజనాలు మరియు క్యాన్సర్ వలన వచ్చే లక్షణాలు, వాటి అవశ్యకత ఒకవేళ వస్తే






నివారణ మార్గాలును వివరించారు.ఈ సందర్భంగా హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ పండ. సతీష్ రక్తం ఇచ్చిన దాతలకు మరియు దూరం నుంచి వచ్చి మా ప్రాంతం లొ ఇలాంటి హెల్త్ కార్యక్రమం ను నిర్వహించిన మెడికవర్ హాస్పిటల్ బృందం వారికీ, బ్లడ్ క్యాంపు నిర్వహించిన రంపచోడవరం ఏరియా హాస్పిటల్ స్టాఫ్ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కాకినాడ డిపో ఉద్యోగుల యోగా

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 13 :**

జూన్-21 అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాలలో భాగంగా కాకినాడ బస్టాండ్లో యోగా కార్యక్రమం జరిగినది.యోగా శిక్షకుడు హరీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా రవాణా అధికారి ఎం శ్రీనివాసరావు, డిపో మేనేజర్ ఎం యు వి మనోహర్, అసిస్టెంట్ మేనేజర్ టి బాలకృష్ణ, డిపిటిఓ ఆఫీస్ అసిస్టెంట్ మేనేజర్ మాలిమ్ భాష, స్టేషన్ మేనేజర్ వి ధర్మారావు, వీఆర్వో సిహెచ్ వెంకట్ రాజు, అధిక సంఖ్యలో సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రారంభోత్సవం చేసిన కమ్యూనిటీ హాల్‌కు నిధులు ఎందుకు

### ఎమ్మెల్సీ తోట ఆగ్రహం



**మండపేట. పెన్ పవర్.జూన్ 13:**
12 వ వార్డు లో ప్రారంభించిన కమ్యూనిటీ హాల్ కు రూ 86 లక్షల నిధులు కేటాయించడం పై ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ప్రారంభిస్తే ఇపుడు నిధులు ఇవ్వడమేమిటని కమిషనర్ టీవీ రంగారావు ను నిలదీశారు. దీనిపై ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు స్పందించారు. గతంలో చుండ్రు శ్రీ వర ప్రకాష్ చైర్ పర్సన్ గా ఉండగా రెండు విడతలు గా నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. కాగా రెండవ విడత పనులు ఆరంభం కాకుండానే అప్పటి వైసిపి ప్రభుత్వం ఆ పనులు రద్దు చేసిందన్నారు. ఆ మొదటి విడత అసంపూర్తి నిర్మాణం కు అప్పటి డిప్యూటీ సీఎం పిల్లి సుభాష్ చంద్రబోస్ ప్రారంభించారని వివరించారు. ఇపుడు అసంపూర్తి నిర్మాణం ప్రజా ఉపయోగం లోకి తెచ్చేందుకు నిధులు కేటాయించినట్లు వెల్లడించారు. దీని తో ఈ అంశాన్ని ఆమోదించారు.

### సుప్రీంకోర్టు ఆదేశాలు

## చంద్రబాబు సర్కారుకు చెంపపెట్టు

### జమ్మలమడక నాగమణి



**కాకినాడ.పెన్ పవర్ జూన్ 13 :**
కొమ్మినేనిని వెంటనే విడుదల చేయాలని ప్రజాస్వామ్యాన్ని వాక్ స్వాతంత్ర్యాన్ని పరిరక్షించాలని సుప్రీమ్ కోర్టు ఇచ్చిన ఆదేశం చంద్రబాబు సర్కారుకు చెంపపెట్టు అని వైసీపీ రాష్ట్ర మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు జమ్మలమడక నాగమణి పేర్కొన్నారు.విశ్లేషకుడి వ్యాఖ్యలతో కొమ్మినేనికి సంబంధం లేదని డిబేట్లను గౌరవప్రదంగా చూడాలని నవ్వినంత మాత్రాన అరెస్టు చేస్తారా అని చురక వేయడంతో రాష్ట్రంలో నిరంకుశంగా, అప్రజాస్వామికంగా, అరాచకంగా వ్యవహరిస్తున్న చంద్రబాబుకు బుద్ధి చెప్పినట్లయిందని అన్నారు. ప్రాథమిక హక్కులకు స్వేచ్ఛకు ఈ అరెస్ట్ తీవ్ర భంగకరమని కోర్టు చెప్పడం ప్రశంసనీయం అని అన్నారు. అమరావతి నిర్మాణం పేరిట కోట్ల అవినీతి నుంచి తన పాల ఐఫల్యాల గురించి క్షీణించిన లా అండ్ ఆర్డర్ పరిస్థితులపై తీవ్రంగా చర్చ జరుగుతున్న నేపథ్యంలో ప్రజల దృష్టిని మళ్లించడానికి తన యెల్లో ముఠాతో కలిసి చంద్రబాబు కృత్రిమ వివాదాన్ని సృష్టించారని అన్నారు. అబద్ధాలు మోసాలతో కూడిన పాలన నుంచి మళ్లించడానికి తాను చేయని వ్యాఖ్యలను కొమ్మినేని శ్రీనివాసరావుకు ఆపాదించి దాని చుట్టూ తన ఎల్లో గ్యాంగ్ ద్వారా పథకం ప్రకారం విష ప్రచారం చేయించారు అని అన్నారు.దీనిని ఆధారంగా చేసుకుని రాష్ట్రవ్యాప్తంగా రౌడీయిజం చేశారని ఆస్తులను ధ్వంసం చేశారని మహిళల నిరసన పేరుతో సాక్షి మీడియా యూనిట్ ఆఫీసుల మీద కార్యాలయాల మీద ఉద్దేశపూర్వకంగా దాడులు చేయించారని తద్వారా మీడియా స్వేచ్ఛను ప్రజాస్వామ్యాన్ని కాలరాసారని ఆమె విమర్శించారు. సుప్రీంకోర్టు ఆదేశాలను శిరసా వహించి తక్షణం కొమ్మినేనిని విడుదల చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

### సమాచార శాఖ ఉద్యోగుల

## సేవలు చిరస్మరణీయం

### డిడి నాగార్జున

**కాకినాడ.పెన్ పవర్ జూన్ 13 :**
రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీలలో భాగంగా కాకినాడ జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులకు శుక్రవారం ఆత్మీయ వీడ్కోలు సమావేశం నిర్వహించారు.కాకినాడ రామారావుపేటలోని జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో,బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ఉన్నతాధికారులు, సిబ్బంది కొనియాడారు. డివిజనల్ పీఆర్వోగా పని చేస్తున్న పి.రవి డా.బిఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లాకు, ఆడియో విజువల్ సూపర్వైజర్ గా పని చేస్తున్న జి.ధర్మరాజు ఏలూరు జిల్లాకు, రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తున్న సిహెచ్.పద్మ తూర్పుగోదావరి జిల్లాకు బదిలీ అయ్యారు. కార్యక్రమానికి డిప్యూటీ డైరెక్టర్, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి డి.నాగార్జున,



సహాయక కార్యనిర్వాహక ఇంజనీరు సి.బాబురావు,ఇతర సిబ్బంది హాజరై బదిలీపై వెళ్తున్న ఉద్యోగుల సేవలను ప్రత్యేకంగా అభినందించి..శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డీడీ నాగార్జున మాట్లాడుతూ కాకినాడ జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో డివిజినల్ పీఆర్ఓగా పని చేస్తున్న పి.రవి, ఏవీఎస్ జి.ధర్మరాజు, రికార్డు అసిస్టెంట్ సిహెచ్.పద్మ ఇంత కాలం విశేష సేవలు అందించారని కొనియాడారు. ఉద్యోగుల జీవితంలో బదిలీలు సాధారణమని బదిలీపై వెళ్తున్న నూతన ప్రదేశంలో కూడా అధికారులను, మీడియా ప్రతినిధులు సమన్వయం చేసుకుంటూ పని చేయాలన్నారు. సానుకూల దృక్పథంతో మరింత అంకితభావంతో విధులు నిర్వర్తించి శాఖ ప్రతిష్ఠతను మరింత ఇనుమడింప చేయాలని ఆయన ఆకాంక్షించారు.ఈ వీడ్కోలు సభలో సీనియర్ అసిస్టెంట్ బషీర్, పీఆర్ఓ ఎస్. అజయ్ మరియు కార్యాలయ సిబ్బంది ఎన్.సూరయ్య, ఆర్.ఎస్. కుమార్, భారతి, సిహెచ్. నరేష్, ఐ. నాగార్జున, గోపి కృష్ణ, మాధవ కృష్ణ, జె. సతీశ్ బాబు, సూర్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొని, బదిలీపై వెళ్తున్న సహోద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోలీస్, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో

## చట్టవ్యతిరేక కార్యకలాపాలపై నిఘా





**తాళ్ళపూడి, పెన్ పవర్, జూన్ 13:**
నాటుసారా పూర్తిగా నిర్మూలనలో భాగంగా గురువారం ఎక్సైజ్, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో తుపాకులగూడెం, పోచవరం, రాగోలపల్లి గ్రామాల శివారులో డ్రోన్ సహాయముతో మొత్తం పరిసర ప్రాంతాలను పరిశీలించడం జరిగినదని తాళ్ళపూడి ఎస్సై రామకృష్ణ తెలిపారు. అదే విధముగా గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా పై మూడు గ్రామాలలో మొత్తం తొమ్మిది సోలార్ కెమెరాలు పెట్టడం జరిగినదని ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎస్సై రామకృష్ణ మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో చట్టవ్యతిరేక కార్యకలాపాలు, నాటుసారా నిర్మూలన, అసాంఘిక కార్యకలాపాలు తదితర అంశాలపై నిఘా అన్ని విధాలా పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్, పోలీస్ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## చొప్పెల్ల కాలువకు నీరు

## విడుదల చేసిన చైర్మన్ గోపాలస్వామి



**ఆలమూరు, పెన్ పవర్, జూన్ 13:**
ఆలమూరు మండలం చొప్పెల్ల కాలువకు వాటర్ డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ మెర్ల గోపాలస్వామి శుక్రవారం పూజలు చేసి నీటిని విడుదల చేశారు. ఈ కాలువ ద్వారా చొప్పెల్ల, నర్సిపూడి, మోదుకూరు,గుమ్మిలేరు, మండపేట గొల్లపుంత ప్రాంతాలలో 3,400 ఎకరాలు సాగు అవుతుంది. ఈ సందర్భంగా గోపాలస్వామి మాట్లాడుతూ ఈ కాలవపై సాగినీటి ఇబ్బందులు లేకుండా కూటమి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుందన్నారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు ప్రకారం పంట పొలాలకు నీటిని అవసరమైనంత మేర వాడుకోవడం శ్రేయస్కరమన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గనిరాజు,చొప్పెల్ల నీటి సంఘం ఉపాధ్యక్షుడు పాలచర్ల సత్యనారాయణ,నీటిపారుదల శాఖ ఏఇ కృష్ణ త్రిమూర్తులు,లాకు సూపర్డెంట్ శేఖర్,సిబ్బంది శ్రీనివాస్,సురేష్,సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర మాస్ యోగ సాధనకు సర్వం సిద్ధం

### - కలెక్టర్ పి.ప్రశాంతి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, జూన్ 13:**
జూన్ 21వ తేదీన నిర్వహించనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నంలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమాల్లో పాల్గొనడం జరుగుతుందని, అదే క్రమంలో జిల్లా స్థాయిలో 8 లక్షల మందితో యోగా సాధన కార్యక్రమాన్ని నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఇప్పటికే పెద్ద ఎత్తున ప్రజలను భాగస్వామ్యం చేస్తూ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. జిల్లాస్థాయిలోని అధికారుల నుంచి గ్రామస్థాయి సిబ్బంది వరకు ప్రతి ఒక్కరిని యోగాంధ్రా కార్యక్రమంలో భాగస్వామ్యం చేస్తున్నట్లు తెలిపారు. జూన్ 14వ తేదీన ట్రయల్ రన్ కు సంబంధించిన యోగాంధ్రా సాధన కోసం సర్వత్రా సిద్ధం కావాలని, డ్రెస్ కోడ్ పాటిస్తూ, ప్రజల్లో అవగాహన కల్పించడంపై నియోజవర్గ, మండల స్పెషల్ ఆఫీసర్లు, మండల అధికారులు, జిల్లా అధికారులు సమన్వయం చేసుకోవాలన్నారు. శనివారం ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు జల వ్యాపారం జిల్లా వ్యాప్తంగా గుర్తించిన ప్రాంతాలలో యోగా సాధన నిర్ణీత సమయంలో ప్రారంభించి వాటిని రికార్డు చేయడంతో పాటు ఫోటోలను అప్లోడ్ చేయాలని స్పష్టం చేశారు. కొవ్వూరు గోష్పాద క్షేత్రంలోని కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. జూన్ 21న నిర్వహించే కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మంత్రులు, శాసనసభ్యులు, అధికారులు ఆయా నియోజకవర్గాల పరిధిలో పాల్గొంటారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 7 లక్షల 71 వేల మంది పేర్లు యోగాంధ్రా కార్యక్రమంలో నమోదు చేయాలని లక్ష్యం కాగా, ఇప్పటివరకు 7 లక్షల 50 వేల పేర్లు నమోదు అయ్యాయని అన్నారు. రాజమండ్రి రూరల్ పరిధిలోని



వివరాలు అర్బన్ కింద నమోదు అయినట్లు తెలియ చేశారు. రాజమండ్రి నగరం పరిసర ప్రాంతాల్లో 10 ప్రాంతాలను యోగా సాధన కోసం వివిధ ప్రభుత్వ విభాగాల శాఖల ఆధ్వర్యంలో షెడ్యూల్ రూపొందించడం, ఆమేరకు వెన్యూ ప్రదేశాలను గుర్తించినట్లు తెలిపారు.

## జగ్గంపేట, గండేపల్లిలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్

**జగ్గంపేట, పెన్ పవర్, జూన్ 13:**
జగ్గంపేట గ్రామంలో నెహ్రూ కాలనీ మరియు గండేపల్లి మండలం మురారి గ్రామ%శీ%లో శుక్రవారం జగ్గంపేట సీఐ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట ఎస్సై టి.రఘునాథరావు, గండేపల్లి ఎస్సై యువి శివ నాగబాబు, కిర్లంపూడి ఎస్సై జి సతీష్ తమ సిబ్బందితో కలిసి కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. కార్డెన్ సెర్చ్ లో 122 బైక్స్ రికార్డ్స్ చెక్ సేసి ఎనిమిది రికార్డులు లేని బైక్ లు గుర్తించారు. అలాగే స్కూల్ కి వెళ్లకుండా ఆట్లాడుతున్న విద్యార్థిని విద్యార్థులు గుర్తించి వారికి స్కూలుకు వెళ్లాలని కౌన్సిలింగ్ చేశారు. మురారి గ్రామశివారులో ఒక సారా తయారీ బట్టీ గుర్తించి ఒక వ్యక్తిని ఐదు లీటర్ల సారాతో అరెస్ట్ చేసి 400 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. కొత్త, అనుమానాస్పద వ్యక్తుల వివరాలు అడిగి నమోదు చేసి, గ్రామంలో ప్రజలకు అనుమానిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. అసాంఘిక కార్యకలాపాలను గుర్తిస్తే తక్షణమే పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని మొబైల్ నెంబర్లు ఉన్న సీఐ విజిటింగ్ కార్డ్స్ ను ఇవ్వడం జరిగింది.



# గత వైసీపీ ప్రభుత్వంలో పాలన అధోగతి

## సూపరిపాలన కూటమి ప్రభుత్వానికి ఏడాది :ఆచంట ఎమ్మెల్యే పితాని

**పెనుమంట్ర,పెన్ పవర్, జూన్-13:**
గత ఐదేళ్ల వైసిపి పాలనలో, అరాచకం, విధ్వాంసాల పాలన సాగిందని ప్రజలు జగన్ రెడ్డిని ఇంటికి పంపించి ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. శుక్రవారం పెనుమంట్ర మండలం మార్టేరు గ్రామంలో పల్లె పల్లెకు మన పితాని సమస్యల పరిష్కార వేదిక నిర్వహించారు. ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మీరు ఇచ్చిన అధికారంతో కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి పాలన సుపరిపాలన అందిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ముందుకు సాగుతుందని కితాబు ఇచ్చారు. ప్రజలకు జన రంజక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఏదైతే హామీ ఇచ్చాను సూపర్ సిక్స్ పథకాలను ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు ప్రకటించారు జులై నెలలో అన్నదాత సుఖీభవ అమలు చేసేందుకు ముఖ్యమంత్రి కృతనిత్యంతో ఉన్నారని అన్నారు. భూ హక్కు చట్టాన్ని రద్దు చేసిన కూటమి ప్రభుత్వం వృద్ధులకు దివ్యాంగులకు మంచాన్ని పట్టిన రోగులకు పింఛన్లు పెంచి ఇచ్చామని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తాం ఇస్తున్నామని తల్లికి వందనం పథకం ద్వారా ఒక్కొక్క విద్యార్థికి 15 వేల రూపాయలు బ్యాంకులో





జమవుతున్నాయని వెల్లడించారు. డా. సర్వేపల్లి రాధాకృష్ణ విద్య మిత్ర, డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం సూపర్ ఫైన్ బియ్యాన్ని ప్రభుత్వం అని అన్నారు. కూటమి ప్రభుత్వాన్ని అమరావతి రాజధాని నిర్మాణాన్ని జీర్ణించుకోలేని జగన్ రెడ్డి బ్యాచ్ వేశ్యల రాజధానిగా సాక్షి మీడియాలో చర్చ వేదిక జరగడాన్ని తీవ్రంగా ఖండించారు. బే షరతుగా జగన్ రెడ్డి మహిళలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సాక్షి మీడియా ప్రచారాలను నిలుపుదల చేయాలని కోరారు. ఇళ్ల పట్టాలకు వసూళ్ల చేసిన సొమ్మును వెనక్కి ఇవ్వాలని లేకుంటే క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాబోయే రోజుల్లో దిగమర్రు –కొవ్వూరు హైవే రహదారి నిర్మాణం పూర్తి చేస్తామని, వశిష్ట గోదావరిపై పి గన్నవరం నుండి కోడేరు వరకు బ్రిడ్జి నిర్మాణం చేపడితే మార్టేరు కేంద్ర బిందువు అవుతుందన్నారు. మార్టేరు తోక పేట నుండి కొట్టాల పరవరుకు రోడ్డు నిర్మాణం చేపడుతున్నామని మార్తేరు తోక పేట వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లిరామి రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు గుడిమెట్ల లక్ష్మణ్ రెడ్డి కోనాల శ్రీనివాసరెడ్డి,, మండల తాసిల్దార్ వై.రవికుమార్ ఎంపీడీవో ఎం.ఎస్ ప్రభాకర్ రావు,క్లస్టర్ ఇంచార్జ్ కర్రీ అచ్యుతారామిరెడ్డి, తేతలి రాజారెడ్డి జనసేన మండల అధ్యక్షులు కోయ కార్తీక్, ఆలీ, బిజెపి మండల అధ్యక్షులు రవి, నీటి సంఘం అధ్యక్షులు ఇందుకూరి వెంకట నరసింహరాజు, కడలి ఏడుకొండలు సత్తిసాయి ఆదినారాయణ రెడ్డి, పంచాయితీ కార్యదర్శి కె. సత్యనారాయణ, గ్రామ రెవిన్యూ అధికారి టి. రామచంద్రరావు తదితర అధికార బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణ నుండి పంచాయతీ ఆస్తులను కాపాడండి

## సామాజిక కార్యకర్త గుండె పాండురంగ



టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 13 : బొర్రంపాలెం గ్రామ పంచాయతీకి సంబంధించిన ఆర్. ఎస్ . నంబర్:369/10 గల అసైన్మెంట్ ల్యాండ్ లో 0.50 సెంట్ల స్థలాన్ని సచివాలయం -1,ఆర్.బి. కే, డిజిటల్ లైబ్రరీ ,బల్క్ మిల్క్ సెంటర్ మరియు ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణాల కొరకు పంచాయతీ వారు తీర్మానం చేసి, ఆ స్థానంలో సచివాలయం -1,ఆర్,బి, కే ల నిర్మాణం చేశారు. డిజిటల్ లైబ్రరీ కి పునాదులు తవ్వారు,అదే స్థలంలో బల్క్ మిల్క్ సెంటర్ నిర్మాణానికి జియో ట్యాగ్ చేయడం జరిగింది.ఇవన్నీ పంచాయతీ తీర్మానాల్లో పొందుపరచి ఉన్నవి. ఈ ప్రభుత్వ స్థలంలో అక్రమార్కులు అక్రమంగా నిర్మాణాలు నిర్మిస్తుంటే పంచాయతీ అధికారులు చోద్యం చూస్తున్నారు.ఈ విషయం పై నేను గత ఎనిమిది నెలలుగా పి. జీ. ఆర్.ఎస్ నందు పిర్యాదు చేసినా కింది స్థాయి అధికారులు కొంత నిర్లక్ష్యం చేస్తారని గ్రహించిన డి. పి. ఓ అనురాధ క్షేత్ర స్థాయికి వచ్చి ప్రభుత్వ ఆస్తులు కాపాడతానని నాతో చెప్పడం జరిగింది.-50సెంట్ల తీర్మానాన్ని కూడా కొంత మంది అధికారులు ఆక్రమణ చేసేవారికి మేలు చేసే విధంగా ట్యాంపరింగ్ (దిద్దుబాటు ) చేశారు.ఆ రికార్డులను జిల్లా కలెక్టర్ మరియు డి. పి. ఓ అనురాధ కు చూపగా వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయిననూ ఆ స్థలంలో వారం రోజులుగా కళ్ళ ముందు అక్రమ నిర్మాణం జరుగుతున్నా పంచాయతీ కార్యదర్శి మరియు అధికారులు పట్టించుకున్న దాఖలు లేవు.ఇప్పటికైన అధికారులు స్పందించకపోతే నావద్ద ఉన్న ఆధారాలతో పాటు ట్యాంపరింగ్ కు పాల్పడిన తీర్మాన కాపీలతో పంచాయతీ రాజ్ కమిషనర్ కృష్ణ తేజ్ ను కలిసి పిర్యాదు చేసైనా ప్రభుత్వ ఆస్తులు కాపాడతానని సామాజిక కార్యకర్త గుండె పాండురంగ అన్నారు.

# అల్లూరి సీతారామరాజు నగర్

## పేదలకి ఇళ్ల పట్టాలివ్వాలి : సిపిఎం డిమాండ్



టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 13 : అల్లూరి సీతారామరాజు నగర్ లో గత 17 ఏళ్లగా టీ నర్సాపురం మండలం పంచాయతీ పరిధిలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని ఉంటున్న నిరుపేదలకు ఇంటి ఎంజాయ్మెంట్లు లోన్లు ఇవ్వాలని స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద ఏ ఎస్ ఆర్ నగర్




వాసులు దరఖాస్తులు పెట్టుకున్నారు అని సిపిఎం మండల కార్యదర్శి మడకం సుధారాణి తెలిపారు ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు గూడెల్లి వెంకటరావు పత్రికలు ఉద్దేశించి మాట్లాడుతూ గత 17 ఏళ్లుగా కాపురాలు ఉంటున్న పేదలకి సౌకర్యాలు కల్పించకపోవడం దుర్మార్గమని అన్నారు ప్రభుత్వం పేదల ఆక్రమణలో ఉన్న భూములను రెగ్యులర్ చేయాలని ప్రభుత్వం జీవో ఎంఎస్ నెంబర్ 30 ప్రకారం పేదల సాగులో ఆక్రమణలో ఉన్న స్థలాలు రెగ్యులర్ చేయాలని జీవోను అనుసరించి ఏ ఎస్ ఆర్ నగర్ ప్రజలకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈకార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు మడకం కుమారి శిరీష అను మోలు మురళి పట్ల మంగ బరగడ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# బంజారా బజరంగీ బేరి సంఘం



టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 13 : బంజారా భజరంగీ భేరి సంఘం ఆధ్వర్యంలో ధరావత్ ప్రవీణ్ నాయక్ జ్ఞాపకార్ధంగా కృష్ణాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రం నందు విద్యార్థులకు సంఘ నాయకులు పలకలను పంచిపెట్టారు.ఈ సందర్భంగా సంఘ ప్రధాన కార్యదర్శి భూక్యా వేణుగోపాల్ మాట్లాడుతూ ఆటపాటల ద్వారా విద్యార్థుల్లో నైతిక విలువలు, సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం బాల్యం నుండే బలంగా అంగన్వాడి కేంద్రాలు నాటాలని అన్నారు. విద్యార్థుల్లో మూర్తిమత్వ వికాసంకు మంచి రూపాన్ని రూపొందించడంలో అంగన్వాడి టీచర్లు కృషి చేయాలని అన్నారు. సంఘ అధ్యక్షులు జరభల చందా నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆర్థికంగా సామాజికంగా వెనుకబడిన పిల్లలకు విద్యారంగంలో సహకారం అందించేందుకు సంఘం తరఫున పలకలను పంచడం జరిగిందని అన్నారు. సంఘ ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి నాయక్ మాట్లాడుతూ బాల బాలికలకు అమ్మఒడి తర్వాత తొలిబడి అంగన్వాడీ కేంద్రమేననీ అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను అంగన్వాడి కేంద్రాలకు పంపాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భూక్యా సర్వేశ్వరరావు, లావుడియా నాగేంద్ర, భూక్యా సత్యం, జరభల యుగంధర్, హసావత్ వెంకటేశ్వరరావు, హసావత్ రావమ్మ, భూక్యా ధనలక్ష్మి, జరభల రమేష్, భూక్యా దుర్గారావు, జరభల రామకృష్ణ, జరభల పీరు, జరభల విజయ్, ధరావత్ పండు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# నిండు ప్రాణాన్ని కాపాడిన సిఐ విద్యాసాగర్



ఆలమూరు, పెన్ పవర్,జూన్ 13 గోదావరిలో దూకడానికి వెళ్లిన ఓ మహిళ నిండు ప్రాణాలను కాపాడి సీఐ విద్యాసాగర్ సూపర్ పోలీస్ అనిపించుకున్నారు. వివరాలలోకి వెళితే ఆలమూరు మండలంలోని జొన్నాడ గౌతమి గోదావరి వంతెన వద్ద శుక్రవారం బిక్కవోలు మండలంలోని తోస్సిపూడి గ్రామానికి చెందిన ఓ మహిళ అనుమానాస్పదంగా వంతెన పై సంచారిస్తూ కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడికి చేరుకున్న రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ ఆత్మహత్యకు పాల్పడుతున్న మహిళను అడ్డగించి ప్రాణాలు రక్షించారు. అనంతరం పోలీస్ స్టేషన్ కు ఆమెను తరలించి సరైన కౌన్సిలింగ్ అందజేసి వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఒక మహిళ నిండు ప్రాణాలను కాపాడిన సిఐ విద్యాసాగర్ ను పలువురు అభినందించారు.

# కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి సాధన

## - ఆర్డీవో రాణి సుస్మిత



కొవ్వూరు, పెన్ పవర్, జూన్ 13: కొవ్వూరు గోష్పాద క్షేత్రంలో యోగాంధ్ర రాష్ట్ర స్థాయి మహాయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొని జయప్రదం చేయాలని కొవ్వూరు ఆర్డీవో రాణి సుస్మిత అన్నారు.శుక్రవారం వివిధ శాఖల అధికారులతో చర్చించి గోష్పాద క్షేత్రంలో ఏర్పాట్లు పరిశీలించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ స్థానిక గోష్పాద క్షేత్రంలో శనివారం జరిగే యోగ మహా యజ్ఞంలో ప్రజా ప్రతి నిధులు, అధికారులు, ప్రజలు సుమారు 3000 మంది హాజరయ్యే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తెల్ల రంగు వస్త్రాలు ధరించే విధంగా చర్యలు తీసుకున్నామని తెలిపారు. మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసే విధంగా వైద్యాధికారులను ఆదే శించడం జరిగిందని తెలిపారు. ట్రాఫిక్ కు అంత రాయం కలగకుండా పగడ్బందీగా ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. గజేతగాళ్లను పది మంది, మూడు బోట్లు ఏర్పాటు చేయాలని మత్స్యశాఖ అధికారులను ఆదేశించడం జరిగిందని తెలిపారు. యోగాంధ్రా ట్రైల్ మాక్ డ్రిల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, జూన్ 14న పూర్తి స్థాయిలో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకుని డివిజన్ లో పలు ప్రాంతాల్లో మాక్ డ్రిల్ నిర్వహించనున్నట్లు తెలిపారు. 9 మండలాల్లో రెండు మున్సిపాలిటీల్లో 620 మంది నోడల్ ఆఫీసర్లు, 1907 లోకేషన్లో మాక్ డ్రిల్ నిర్వహిస్తున్నట్టు తెలిపారు మాక్ డ్రిల్ కార్యక్రమం ద్వారా జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం కోసం ప్రజల్లో అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

# తల్లుల ఖాతాల్లోకి నిధులు..

## ఆనందంలో కుటుంబాలు



పెద్దాపురం, పెన్ పవర్, జూన్ 13 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా సూపర్ సిక్స్‌లో ప్రధానమైన తల్లికి వందనం హామీని అమలు చేసింది. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం తల్లికి వందనం నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీంతో తల్లికి వందనం నిధుల జమ ప్రారంభమైంది. తల్లుల ఖాతాల్లో నిధులు జమ అవుతున్నాయి. ఒక్కొక్కరికీ 13 వేల రూపాయల చొప్పున ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం నిధులు జమవుతున్నాయి. ఫోన్లకు బ్యాంక్‌ల నుంచి మెసేజ్‌లు వస్తుండటంతో కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మండల పరిధిలోని కట్టమూరు గ్రామానికి చెందిన తాతపూడి సత్యవేణి ఖాతాలో తన ముగ్గురు పిల్లలైన రోహిత్, శ్రీహర్ష, విహాన్ నిమిత్తం 39 వేల రూపాయలు జమ కావడంతో వారి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది.

# లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

ఆలమూరు, పెన్ పవర్, జూన్ 13 వచ్చేనెల 5న నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షి దారులు సద్వినియోగం చేసుకోవాలని ఆలమూరు జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. స్థానిక కోర్టు ఆవరణలో ఆలమూరు కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బందితో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని తెలిపారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు న్యాయశాఖ కషి చేస్తున్నదని, అందులో భాగంగానే లోక్ అదాలత్‌లు నిర్వహించి కేసులు పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. వాది, ప్రతివాదులు కాలయాపన చేయకుండా రాజీ ద్వారా కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. రాజీ పడదగిన క్రిమినల్ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# ముద్రగడను కలిసిన పలువురు వైసిపి నాయకులు

- పార్టీ విజయానికి అంకుటిత దీక్షతో పని చేయాలి
- వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు





కిర్లంపూడి, పెన్ పవర్, జూన్ 13: ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం అన్నవరం, ఏలేశ్వరం మండలం సిరిపురం గ్రామానికి చెందిన పలువురు వైసిపి నాయకులు వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబును శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా గిరిబాబు వైసీపీ నాయకులతో మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ వైసీపీ పార్టీని బలోపేతం చేయడానికి అందరూ సమిష్టిగా పని చేయడమే కాకుండా, పార్టీ విజయానికి అంకుటిత దీక్షతో పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గానికి చెందిన పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ సభకు కృష్ణారావు పాలెం రైతులు హాజరు కావాలి

## తాసిల్దార్ టి సాయి బాబా

టీ నర్సాపురం, పెన్ పవర్, జూన్ 13: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రీ సర్వే ప్రాజెక్టు లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం డివిజన్, టీ. నర్సాపురం మండలం కృష్ణ రావు పాలెం గ్రామ మును పైలెట్ గ్రామముగా ఎంపిక చేసినందున సదరు గ్రామంలో రీసర్వేలో భాగంగా రైతులు చూపిన విధంగా వారి వారి కమతములలో గ్రౌండ్ ట్రూథింగ్ ప్రక్రియ గ్రౌండ్ వాలిడేషన్ ప్రక్రియ పూర్తి చేసి సర్వే అనంతరం వచ్చిన విస్తీర్ణములను రైతులకు 9(2) నోటీసుల ద్వారా తెలిపిన పిమ్మట వచ్చిన అభ్యంతరములపై విచారణ తదుపరి డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టరు తయారు చేయడం జరిగినది. తదుపరి డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ ను తయారు చేయడమైనది. సదరు డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ నందు ఏదైనా అభ్యంతరములు ఉన్నట్లయితే తెలియజేయుటకు వీలుగా ది 11.06.25న డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ ను తాసిల్దారు టి.నరసాపురం, మండల ప్రజా పరిషత్ అధికారి టి. నరసాపురం వారి కార్యములలో మరియు గ్రామ సచివాలయం, ఆర్ బి కే పాత పంచాయతీ కార్యాలయంలో రైతులకు వీలుగా పబ్లికేషన్ చేయడం జరిగింది. సదరు డ్రాఫ్ట్ ఆర్ ఓ ఆర్ ను తెలుపుటకు గాను తెడ్లేం గ్రామ ఆర్.బి.కె / పాత పంచాయతీ కార్యాలయం వద్ద ది 16.06.25న మధ్యాహ్నం 3 గంటలకు తహసిల్దారు వారి అధ్యక్షతన గ్రామ సభ ఏర్పాటు చేయడమైనది. కావున కృష్ణారావు పాలెం రైతులందరూ తప్పనిసరిగా హాజరవల్సింది గా తెలిపారు.

# విద్యార్థులు ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



కిర్లంపూడి, పెన్ పవర్ జూన్ 13: విద్యార్థులు ప్రభుత్వ అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలని కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకటశివ అన్నారు. శుక్రవారం కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. విద్యా కమిటీ చైర్మన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి సూరిశెట్టి వెంకట శివ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సూరిశెట్టి వెంకటశివ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాల అధిరోహించాలని వెంకటశివ కోరారు. ఈ కార్యక్రమంలో మొల్లేటి గంగారావు, సూరిశెట్టి శ్రీనివాసు, మల్లారావు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోడ్డు ఆక్రమణల తొలగింపు విస్తారణ పనులు జరగాల్సిందే!

- అభివృద్ధికి రాజకీయ నాయకుల జోక్యం ఆధిపత్యం సరైనది కాదు
- రోడ్డు ఆక్రమణల తొలగింపు తోనే అభివృద్ధి సాధ్యం
- పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు /గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13:** 1/70 భూ బదలాయింపు నిషేధ చట్టం నియమాలు అమల్లో ఉన్న అల్లూరి సీతారామరాజు జిల్లా ఐదవ షెడ్యూల్ ప్రాంత పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలోని పలు ప్రధాన కేంద్రాలలో రోడ్డు విస్తరణ కోసం అక్రమ నిర్మాణాల తొలగింపు కోసం 100 అడుగులు వెడల్పు చేయాలని అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ అధ్యక్షులు, పాడేరు ఎమ్మెల్యే మత్స్యరస విశ్వేశ్వర రాజు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆక్రమణలను తొలగించి అభివృద్ధికి బాటలు వేయాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడేరు జిల్లా కేంద్రంలో నిత్యం ట్రాఫిక్ అంతరాయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర సేవలకు రోగులు సకాలంలో ఆసుపత్రులకు చేరలేని పరిస్థితి నెలకొంది. గిరిజన ప్రాంత ప్రజలంతా అభివృద్ధి కోసం ఎదురుచూస్తున్నారని,ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల నాయకులు అభివృద్ధికి మద్దతుగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.జిల్లా కలెక్టర్ పై ఎంతటి ఒత్తిళ్లు వచ్చినా కూడా కోర్టు ఆదేశాల మేరకు రోడ్డు ఆక్రమణల తొలగింపులో ఏమాత్రం వెనకడుగు వేయకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ మేరకు కలెక్టర్ ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. లేకపోతే, గిరిజన సంఘాలు, ఆదివాసీ సంఘాలతో కలిసి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పిఎం సూర్య ఘర్ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలి..



**కురుపాం /పార్వతీపురం, పెన్ పవర్, జూన్ 13 :** పిఎం సూర్య ఘర్ నిర్దేశిత లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. పిఎం సూర్య ఘర్ కార్యక్రమాలపై సంబంధిత అధికారులతో శుక్రవారం జిల్లా కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ప్రధానమంత్రి సూర్య ఘర్ కార్యక్రమం కింద నిర్దేశిత లక్ష్యాలను త్వరగా పూర్తి చేయలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు ఇంకా విస్తృతం చేయాలని ఆయన అన్నారు. ఆసక్తి, ప్రేరణ కల్పించాలని, వారిని వెంటనే లబ్ధిదారులుగా నమోదు చేసి పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయాలని స్పష్టం చేశారు. లబ్ధిదారులకు అవసరమైతే బ్యాంకు రుణాలను అందజేయాలని, బ్యాంకులు సైతం రుణాలను మంజూరు చేయాలని ఆయన ఆదేశించారు.

జిల్లాలో ఇప్పటి వరకు 162 మంది లబ్ధిదారుల ఇళ్లల్లో సూర్య ఘర్ పథకం కింద సోలార్ ప్యానల్ లను బిగించడం జరిగిందని, దీన్ని మరింత ఎక్కువగా చేపట్టి విద్యుత్తు చార్జీల నుంచి విముక్తి కలిగేలా లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. ప్రతిరోజు ప్రగతి కనిపించాలని ఆయన ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ గృహాల్లో పీఎం సూర్య ఘర్ క్రింద సౌర విద్యుత్తు ప్యానెల్ లను అమర్చి విద్యుత్తు ఉత్పాదకత జరిగి ఆదర్శంగా ఉండాలని ఆయన సూచించారు.

సీతంపేట ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి మరియు పాలకొండ సబ్ కలెక్టర్ సి యశ్వంత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ సభలకు సంబంధించి విధివిధానాలను రూపొందించడం జరిగిందని వీటిని సంబంధిత అధికారులు అందరికీ పంపించడం జరుగుతుందని చెప్పారు. ప్రతి గిరిజనుడికి గ్రామసభలు వలన లబ్ధి చేకూరాలని ఆయన అన్నారు. మారుమూల, దూరప్రాంతాల్లో ఉన్న గ్రామాల్లో ముందుగా గ్రామసభలు నిర్వహించాలని ఆయన సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా రెవిన్యూ అధికారి కె హేమలత, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డ్రైడే - ఫ్రైడే సీజనల్ వ్యాధులను వ్యక్తిగత పరిశుభ్రతతోనే నివారించవచ్చు



**ములగాడ, పెన్ పవర్, జూన్ 13 :** జీవీఎంసీ 62వ వార్డు ప్రకాష్ నగర్లో శుక్రవారం మల్కాపురం ఏరియా మలేరియా విభాగం ఆధ్వర్యంలో డ్రైడే-ఫ్రైడే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మల్కా పురం మలేరియా ఏరియా ఇనిస్పెక్టర్ డి రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ సూపర్ వైజర్ సూర్యనారాయణలు పాల్గొని మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికున్ గునియా తదితర సీజనల్ వ్యాధులను వ్యక్తి గత పరిశు భ్రతతోనే నివారించవచ్చన్నారు. పరిసరాల పరుశుభ్రతే తమ ఆరోగ్యానికి భద్రత అనే విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తుంచుకోవా లన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అందుకు అనుగుణంగా తమ ఇంటితో పాటు ఇంటి చుట్టుపక్కల పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. దోమల నియంత్రణకోసం శ్రమిస్తున్న అధికార యంత్రాం గానికి ప్రజలంతా సహరించాలని పరిసరాలలో నీటి నిల్వలు లేకుండా చూసుకోవటంతో పాటు ఇంటిలోని ట్యాంకులు, కుండీలను వారానికి ఒకరోజు శుభ్రపర్చడం ద్వారా దోమల వృద్ధిని అరికట్టవచ్చున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా హెల్త్ టెక్ని కల్ సూపర్ వైజర్ భవాని, శానిటరీ ఇనిస్పెక్టర్లు నవరత్నం, రమేష్, మలేరియా సూపర్ వైజర్ దుల్లా శ్రీనివాసరావు తదితరులతో పాటు సచి వాలయ హెల్త్ సెక్రటరీలు, శానిటరీ సెక్రటరీలు, మేస్త్రిలు, ఆశా కార్యకర్తలు మలేరియా సిబ్బం ది, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# స్కూల్ ఫీజుకు వాసుపల్లి రూ.5000 చేయూత.

- కృతజ్ఞతలు తెలిపిన ఎక్స్ వాలంటరీ నూరజాన్
- తల్లికి వందనం కి చంద్రబాబు పంగనామాలు!
- కూటమీ కూతలు,పథకాల్లో కోతలు
- ఇదేనా 40 ఏళ్ల అనుభవ పథకాలు%జి%చంద్రబాబు
- మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఫైర్!



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** బడికి వెళ్లే పిల్లలందరికీ 15,000 ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చిన నలభై ఏళ్ల ఇండస్ట్రీ చంద్రబాబు తల్లికి వందనం కి పంగనామా పెట్టాడని మాజీ ఎమ్మెల్యే దక్షిణ వైఎస్ఆర్సిపి సమన్వయకర్త వాసుపల్లి గణేష్కుమార్ ఎద్దేవా చేశారు. ఆసీలమెట్ట కార్యాలయంలో వాలంటరీ ఉద్యోగం చేసిన మౌలాలి పంజా నూరజాన్ పిల్లల ఫీజుకు వాసుపల్లి గణేష్ కుమార్ తన సొంత నిధులతో రూ. 5000ల నగదు అందజేసి చేయూతనందించారు.వాలంటరీ ఉద్యోగం లేక, తల్లికి వందనం పథకం రాక పిల్లల ఫీజులు చెల్లించలేని స్థితిలో ఉన్న ముస్లిం వర్గానికి చెందిన నూరజాన్ కు వాసుపల్లి భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చి ఉద్యోగాలు ఇప్పిస్తామని ఉన్న వాలంటరీ ఉద్యోగాలు పీకేసి యువతను రోడ్డున పడేసా రన్నారు. పైగా వారి పిల్లలకు నాడు జగనన్న ప్రతి ఒక్కరూ చదువుకోవాలన్న ఉద్దేశంతో ఆనాడు అమ్మఒడి అందిస్తే దాని పేరును తల్లికి వందనంగా మార్చి పేద వర్గానికి ఆశలు వల వేసి చంద్రబాబు తన దుర్బుద్ధిని మరొకసారి చాటుకున్నాడని మండిపడ్డారు. బడికి వెళ్లే పిల్లలకు నేడు అమ్మఒడి కుంటి సాకులతో నిలిపివేసి వేలాది మంది తల్లులు ఉసురు పోసుకున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యో గాలు లేక కనీసం పథకాలు కూడా అందక ఎంతోమంది పేదలు కూటమి ప్రభుత్వంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెల్లడించా రు. తన వద్దకు వచ్చే పేదలు మళ్లీ జగనన్న అధికారంలో ఉంటేనే తమ బతుకులు బాగుప డతాయని కూటమి వచ్చిన ఆరు నెలలకే ప్రజలు విసుగెత్తి చెబుతున్న మాట అని వాసు పల్లి అన్నారు. నీకు 15000 నీకు 15000 అంటూ మభ్యపెట్టి ఇప్పుడు 13000 ఇచ్చి కూడా కరెంట్ బిల్లులు 300 యూనిట్లు దాటాయని, ఔట్సోర్సింగ్ ఉద్యోగాలు చేస్తున్న పేద కుటుంబాలకు కూడా కుంటుసాకులతో తల్లికి వందనంకు చందనం రాసేసాడని చంద్రబాబుపై వాసుపల్లి గణేష్ కుమార్ నిప్పులు చెరిగారు.

ఈ కార్యక్రమంలో సౌత్ బూత్ ప్రెసిడెంట్, 39 వ వార్డు వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు ముజీబ్ ఖాన్, సత్య వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

# 11 సంవత్సరాల సుపరిచిత పాలన వికసిత్ భారత్





**గూడెం కొత్తవీధి, అల్లూరి సీతారామరాజు జిల్లా, జూన్ 9:** కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 11 సంవత్సరాల సందర్భంగా గూడెం కొత్తవీధి మండలంలో భాజపా మండల అధ్యక్షుడు కాకురు శేఖర్ ఆధ్వర్యంలో భాజపా మండల సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భాజపా గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కురుసా ఉమామహేశ్వరరావు, రాష్ట్ర ట్రైకర్ డైరెక్టర్ కూడా కృష్ణారావు హాజరయ్యారు. వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల్లోకి చేర్చాల్సిన అవసరం ఉందని, పార్టీ ఆదేశాల మేరకు జూన్ 15 నుండి 17 వరకు స్ట్రీట్ కార్నర్ మీటింగులు, జూన్ 21న ప్రపంచ యోగా దినోత్సవం, జూన్ 23న డా. శ్యామప్రసాద్ ముఖర్జీ గారి బలిదాన దినోత్సవం వంటి కార్యక్రమాలను నిర్వహించాలని పిలుపునిచ్చారు.అమ్మ ప్రేమతో ఒక మొక్క" అనే నినాదంతో మొక్కలు నాటే కార్యక్రమాలను చేపట్టడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పార్టీ కట్టుబడి ఉందని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ఎక్కువమంది లబ్ధిదారులకు సేవలు అందించాలనే లక్ష్యంతో కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ సమావేశంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మచ్చల మంగతల్లి, జీకే వీధి ఎంపీటీసీ రిమల రాజేశ్వరి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ బోండ్ల చిరంజీవి, మచ్చ రస రామ్ కిరణ్ కుమార్, లక్ష్మణ్, కిముడు మోదీ, వంతల మోహన్, బౌడు వెంకటరమణ, భౌడు సతీష్ దొర, లకే ప్రసాద్, కొర్ర భాస్కరరావు, రిమల పాలు శ్రీను తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైసీపీ హుకుంపేట మండల అధ్యక్షుడు అనిల్ కుమార్‌కు పరామర్శించిన జీకే వీధి మండల సర్పంచులు



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాంగి అనిల్ కుమార్ బైకు ప్రమాదానికి గురయ్యారు. ఇటీవల జరిగిన ఈ ఘటనలో ఆయన గాయాలతో బయటపడ్డారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది.అనిల్ కుమార్‌ను పరామర్శించేందుకు శుక్రవారం ఆయన నివాసానికి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కోశాధికారి కుందేరి రామకృష్ణ, జీకే వీధి మండల సర్పంచులు, పలువురు పార్టీ నాయకులు వచ్చారు. ఈ సందర్భంగా వారు అనిల్‌ను మానసికంగా ధైర్యం చెప్పి త్వరితగతిన కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "వాహనదారుల నిర్లక్ష్యం వల్ల ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ జాగ్రత్తగా ప్రయాణించాలి," అని సూచించారు. "మనమే జాగ్రత్తగా ఉన్నా ఎదుటివారి నిర్లక్ష్యం వల్ల ప్రమాదాలు జరుగుతుండటం బాధాకరం," అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో లక్కవరపేట పంచాయతీ సర్పంచ్ వీరేంద్ర పడాల్, సంకడ సర్పంచ్ నాగులమ్మ,రింతాడా సర్పంచ్ లక్ష్మి తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఎల్లవరం కట్టువీధి- అరగడపల్లి రోడ్డు పనులు ప్రారంభం





**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలం వంచుల పంచాయితీలో ఎల్లవరం కట్టు వీధి నుండి అరగడాపల్లి గ్రామ వరకు రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సర్పంచ్ వనపల కాసులమ్మ అధ్యక్షతన ఎంపీపీ బోయిన కుమారి, కూటమి నాయకుల సారాధ్యంలో కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా సుమారు కోటి 50 లక్షల అంచనా వ్యయంతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ రోడ్డుకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు ముక్కలి రమేష్, తెలుగుదేశం పార్టీ మండలం ప్రధాన కార్యదర్శి పొత్తురు కొండలరావు, జనసేన పార్టీ పంచాయతీ అధ్యక్షులు కూడ మధు, జనసేన పార్టీ నాయకులు రఘువంశీ, విజయ కుమారి, దేవుడు, వార్డు సభ్యులు వంతల చిలకమ్మా,కొర్ర రఘు నాద్, వైఎస్ఆర్సిపి నాయకులు పోత్తూరు గంగరాజు, అరడ సత్తిబాబు, వనపల రాజేష్, లొంజా గణపతి, కంకిపాటి నడిపి పడాల్, శ్రీను,జోగిరాజు, చిట్టిబాబు,కృష్ణా,లక్ష్మణరావు, వెంకట్,చందు,రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల పాఠశాలకు కొత్త ప్రిన్సిపాల్



**కొయ్యూరు పెన్ పవర్ జూన్ 13:** కొయ్యూరు గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా ఎస్ నరసింహమూర్తి నియమితులయ్యారు. శుక్రవారం ఈయన విధుల్లో జాయిన్ అయినట్లు నూతన ప్రిన్సిపాల్ ఎస్ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నేను గతంలో తూములో వలస నుండి కొయ్యూరు బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. ఇక్కడ ఇంతకుముందు ప్రిన్సిపాల్ విధులు నిర్వహించినట్లే నేను నిర్వహిస్తానని ఆయన తెలిపారు. గత ప్రిన్సిపాల్ లు పాఠశాలకు ఎంతో మంచి పేరు తెచ్చారని వారిలాగే విధులు నిర్వహిస్తానని పాఠశాలకు మంచి పేరు తీసుకొస్తానని ఆయన తెలిపారు. విద్యార్థుల యొక్క బాగుబోగులు ఎల్లప్పుడూ పర్యవేక్షిస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# జీకే వీధి కేజీబీవీలో పదో తరగతి సప్లమెంటరీ ఫలితాల్లో 94% ఉత్తీర్ణత

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల కేంద్రంలో గల కస్తూరిబా గాంధీ( కేజీబీవీ) పాఠశాల పదో తరగతి విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలలో 94 శాతం మంది ఉత్తీర్ణత సాధించారు. 34 మంది విద్యార్థినిలు పదో తరగతి సప్లమెంటరీ పరీక్షలు రాయగా 32 మంది ఉత్తీర్ణత సాధించినట్లు కస్తూరిబా గాంధీ విద్యాలయం ప్రత్యేక అధికారిని నాగలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.


# మెడికల్ కళాశాల రక్తదాన శిబిరానికి ఉత్సాహంగా ఎంబిబిఎస్ విద్యార్థులు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,జూన్ 13:** అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరు స్థానిక మెడికల్ కళాశాల లో శుక్రవారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించిన రక్తదాన శిబిరానికి ఎంబిబిఎస్ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ప్రపంచ రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని నిర్వహిస్తున్న రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభిస్తుంది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జమాల్ బాషా మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హేమలత పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదానం వల్ల కలిగే ప్రయోజనాలను విద్యార్థినిలకు వివరించారు.జిల్లాలో రక్తపు నిలువలు పెంచేందుకు రెడ్ క్రాస్ సొసైటీ చేస్తున్న సేవలను అభినందించారు.శనివారం కలెక్టరేట్ లో నిర్వహించే ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాఘవేంద్ర,రెడ్ క్రాస్ సొసైటీ వైస్ చైర్మన్ ఎస్ గంగరాజు, కార్యదర్శి జి గౌరీశంకర్, కోశాధికారి పి.సూర్యారావు, సభ్యులు ప్రసాద్ నాయుడు,సంజీవరావు,రవి, జిల్లా కోఆర్డినేటర్ సత్యనారాయణ వైద్యులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రంపుల గ్రామ సమస్యలపై ఎమ్మెల్యే దృష్టికి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, జూన్ 13:**పాడేరు నియోజకవర్గానికి చెందిన రంపుల గ్రామ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామస్తులు గురువారం పాడేరు లోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే మత్స్య రస విశ్వేశ్వర రాజుకు వినతిపత్రం అందించారు. గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస పంచాయతీకి చెందిన రంపుల గ్రామ ప్రజలు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా గ్రామస్తులు చెరువు పంట కాలువల పూడికతీత, గ్రామంలో జిసిసి కొత్త భవనం మంజూరు, హైవే రోడ్డు ఇరువైపులా డ్రైనేజీ నిర్మాణం వంటి ప్రధాన సమస్యలపై ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందుకున్న ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ, "మీ గ్రామ సమస్యలన్నింటినీ సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన మంజూరులు రావడానికి అవసరమైన చర్యలు తీసుకుంటాను," అని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కంకిపాటి వీరన్న పడాల్, కంకిపాటి రామారావు, పోత్తూరు గోపాలకృష్ణ, వీరభద్రంపడాల్, దామసపల్లి సర్పంచ్ కుందేరి రామకృష్ణ, లకవరపేట సర్పంచ్ వీరేంద్ర ప్రసాద్, సంకడ సర్పంచ్ నాగులమ్మ, రింతాడా బొబ్బిలి లక్ష్మి, పూజారి మంగ, పోతురాజు సీతమ్మ, పోతురాజు రాజేష్, లోత సన్యాసిరావు, గబులంగి ముత్యాలమ్మ, కంకిపాటి మల్లు పడాల్, కంకిపాటి బాలయ్య పడాల్ తదితరులు పాల్గొన్నారు.

# బకాయి బిల్లులను చెల్లించాలని ఫిర్యాదు.

ఏపీడబ్ల్యూజేఎఫ్ పత్రిక సంఘం.



**అరకులోయ పెన్ పవర్ 13:**అరకులోయ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ నూతన నిర్మాణం చేసిన భవనం బకాయి బిల్లులను తక్షణమే చెల్లించాలని శుక్రవారం పాడేరులో ప్రజా పరిష్కార వేదిక స్పందనలో అరకులోయ ఏపీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ సభ్యులు ఫిర్యాదు చేశారు.మూడు మండలాలకు సంబంధించిన నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ స్పందనలో ఫిర్యాదు చేశారు.నూతన ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలంటూ శుక్రవారం ప్రజావాణిలో డిఆర్ఓ పద్మావతికు వినతి పత్రం అందించిన ఏపీడబ్ల్యూజేఎఫ్ ప్రతినిధులు. గతంలో కూడా స్పందనలో ప్రెస్ క్లబ్ అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వారికి వినతి పత్రం అందించారు. నేటికి ఎటువంటి చర్యలు లేవని తక్షణమే నూతన ప్రెస్ క్లబ్ బకాయి బిల్లులు చెల్లించి ప్రెస్ క్లబ్ భవనం అప్పగించాలని వారు విజ్ఞప్తి చేశారు, డిఆర్వో పద్మావతి స్పందిస్తూ తక్షణమే చర్యలు తీసుకోవాలంటూ గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ జిల్లా అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అరకులోయ ఏపీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు బిమిడి త్రినాథ్, కార్యదర్శి వంతల డేవిడ్, కోశాధికారి కొర్ర సింహాద్రి, సభ్యుడు కె. రామన్న, కే. సింహాచలం, రాంబాబు, తదితరులు, పాల్గొన్నారు.

# జీవీఎంసీ డి.డి.ఓ.గా ఎం.వి.డి.ఫణి రామ్ కు అదనపు బాధ్యతలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** జీవీఎంసీ డి డి వో గా ఎం.వీ.డి ఫణి రామ్ శుక్రవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో బాధ్యతలను స్వీకరించారు. జీవీఎంసీ అదనపు కమిషనర్ ఎస్.ఎస్. వర్మ జూన్ 24వ తేదీ వరకు వ్యక్తిగత కారణాల వలన అర్జిత సెలవు లో ఉన్నందున ఆయన నిర్వహిస్తున్న డి డి వో బాధ్యతలను జీవీఎంసీ లో డిపిఓగా విధులు నిర్వహిస్తున్న ఎం. వి. డి.ఫణి రామ్ ను జీవీఎంసీ డి. డి. ఓ గా పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ఇంచార్జ్ కమిషనర్ ఎమ్ఎన్. హరేంధిర ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే జీవీఎంసీ అదనపు కమిషనర్ (ఫైనాన్స్) బాధ్యతలను జీవీఎంసీ అదనపు కమిషనర్ జనరల్ డి.వి రమణమూర్తికి బాధ్యతలను అప్పగించినట్లు ఉత్తర్వులలో కమిషనర్ పేర్కొన్నారు.

# జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా పల్లంరాజు బాధ్యతలు స్వీకరణ

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ ప్రధాన ఇంజనీరుగా జి.వి. పల్లంరాజు శుక్రవారం జీవీ ఎంసీ ప్రధాన కార్యాలయంలోని ఆయన చాం బర్లో బాధ్యతలు స్వీకరించారు.మే 31వ తేదీన జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా ఉన్న పి. శివప్రసా ద రాజు ఉద్యోగ విరమణ పొందడంతో ఆయన స్థానంలో జీవీఎంసీ పర్యవేక్షక ఇంజనీర్ గా విధు లు నిర్వహిస్తున్న జి.వి.పల్లంరాజు ను పూర్తి అదనపు బాధ్యతలతో (ఎఫ్.ఎ.సి) జీవీఎంసీ ప్రధాన ఇంజనీర్ గా మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ఎస్.సురేష్ బాబు ఉత్తర్వులను జారీ చేశారు.



# 154 కేంద్రాల్లో సామూహిక యోగ ప్రదర్శన

యోగ ద్వారా శరీర ఆరోగ్యం, మానసిక శాంతి కలుగుతుంది



**బిమిలి, పెన్ పవర్, ఆనందపురం:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్ర కార్య క్రమంలో భాగంగా జూన్ 14న ఆనందపురం మండలం లోని 154 యోగా శిక్షణ కేంద్రాలలో ఒకేసారి సామూహిక యోగ ప్రదర్శన నిర్వహిం చనున్నారు. ఈ కేంద్రాలు మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం పరిధిలో ఏర్పాటయ్యాయి ఈ కార్య క్రమానికి సంబంధించి ఏర్పాట్లను ఎంపీడీవో డాక్టర్ వి.జానకి, డిప్యూటీ ఎంపీడీవో ఈరోజు చందక గ్రామ పంచాయతీ పరిధిలోని మండలం ఉన్నత పాఠశాల వద్ద ప్రత్యక్షంగా పర్య వేక్షించారు అక్కడ జరుగు తున్న ఏర్పా ట్లను పరిశీలించి, ప్రతి అంశాన్ని సమీక్షించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, విద్యా ర్థులు, స్థానిక గ్రామస్థులు మాత్రమే పాల్గొనను న్నారని ప్రస్తుతం వాలంటీర్లు లేనందున వారి సేవలు అందుబాటులో లేవని అధికారులు తెలిపారు అయినప్పటికీ, కార్యక్రమం విజయ వంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎంపీడీవో పేర్కొన్నారు యోగ ద్వారా శరీర ఆరోగ్యం, మానసిక శాంతి కలుగు తుందని ప్రతి ఒక్కరు దీనిని ప్రతిరోజు అభ్యా సంగా మార్చుకోవాలని ఎంపీడీవో ఆకాంక్షిం చారు.

# శ్రీ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించిన ప్రసిద్ధ తెలుగు సినీ రచయిత జీకే.భారవి......





- శ్రీ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించడం ఎంతో అదృష్టం....
- ప్రసిద్ధ రచయిత జెకె.భారవి

**నాతవరం పెన్ పవర్ ( జూన్ 13):** ప్రముఖ తెలుగు సినీ రచయిత,దర్శకుడు,పాటల రచయిత అయిన జేకే.భారవి శుక్రవారం నాతవరం మండలం చిక్కుడుపాలెంలోని శివశక్తి క్షేత్రాన్ని సందర్శించారు. జేకే.భారవి భారతదేశ సినిమా రంగంలో ప్రముఖ తెలుగు సినీ రచయిత,దర్శకుడు పాటల రచయిత.ఆయన అసలు పేరు సుదర్శన భట్టాచార్య.వరంగల్ లో జన్మించారు. అన్నమయ్య,శ్రీరామదాసు మొదలైన సినిమాలకు రచయితగా మంచి పేరు తెచ్చుకున్నారు.శ్రీ జగద్గురు ఆదిశంకర సినిమాతో దర్శకుడుగా మారారు.తెలుగు సినిమా రంగంలోనే కాక కన్నడ సినీ రంగంలో కూడా మంచి పేరు తెచ్చుకున్నారు.ఆధ్యాత్మిక చిత్రాలైన అన్నమయ్య, శ్రీరామదాసు, మంజునాథ్,జగద్గురు ఆదిశంకరాచార్యులు,ఓం నమో వెంకటేశాయ, పాండురంగడు మొదలగు చిత్రాలకు రచయిత్రి జేకే భారవి.ఈ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడ అనేక రకాలైన శివలింగాలు ప్రతిష్ఠించడం గొప్ప విషయమన్నారు.ఇవి ఎంతో అద్భుతంగా ఉన్నాయని చెప్పారు.ఇక్కడ గల శివశక్తి క్షేత్ర విశిష్ఠతను తెలుసుకొని సందర్శించడానికి వచ్చానని, ఈ శివశక్తి క్షేత్రాన్ని సందర్శించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ముందుగా ఆలయ ధర్మకర్త కేఎస్ఎన్ శర్మ,ఆలయ గౌరవ ధర్మకర్త పోలుపర్తి శ్రీనివాసరావు ఘనంగా ఆహ్వానించి స్వాగతం పలికారు.

# హైకోర్టు ఆదేశాల మేరకే అక్రమణాలు తొలగింపు...!

- కొయ్యూరు ఇన్చార్జ్ తాసిల్దార్ కుమారస్వామి వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ జూన్ 13:** హైకోర్టు ఆదేశాల మేరకే రోడ్డు అక్రమణలదారులకు నోటీసులు జారీ చేశామని కొయ్యూరు ఇన్‌ఛార్జ్ తహశీల్దార్ కుమారస్వామి శుక్రవారం తెలిపారు. అక్రమణల తొలగింపులో భాగంగా అక్రమణదారులతో తాను కుమ్మక్కైనట్లు కొందరు నేతలు ఆరోపణలు చేశారన్నారు. కానీ ఆ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో సరిపడే స్థలం లేక, ఎంపీపీ బడుగు రమేశ్, పలువురు సర్పంచ్ లు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో జిల్లా పరిషత్ గెస్ట్ హౌస్ లో రోడ్డు పక్కన ఉన్న ఆక్రమణలదారులతో బహిరంగ సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. కోర్టు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రోడ్డు పక్కన ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాలకు తావులేదన్నారు. మండలంలోని దుకాణదారులు గృహాలు సర్వం కోల్పోతున్నారని ప్రజాప్రతినిధులతో వర్తక సంఘం నేతలు కలిసి ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ కు నివేదిక సమర్పిస్తామని ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ కుమారస్వామి తెలిపారు.

# జన్మన్ గృహ నిర్మాణాలు పరిశీలించిన దేవదాసు.

- గృహ నిర్మాణం లబ్ధిదారులతో జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు.



**అరకులోయ పెన్ పవర్ 13:**అరకులోయ నియోజకవర్గం మండలంలో కొత్త భల్లుగూడ గ్రామపంచాయతీ గ్రామంలో జరుగుతున్న జన్మాన్ గృహ నిర్మాణాలను స్థానికులతో కలిసి లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాల పనులను శుక్రవారం పరిశీలించిన జిల్లా ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ విజిలెన్స్ కమిటీ సభ్యుడు వంతల దేవదాస్. దేవదాసు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఆదివాసీ గిరిజనుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రధాన మంత్రి -జన్ జాతి ఆదివాసీ న్యాయ మహా అభియాన్ చేపట్టిందన్నారు.ఆదిమ గిరిజనుల సొంత ఇళ్ళు కట్టుకోవాలనే కలను సాకారం చేస్తున్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీని కృతజ్ఞతలు కలిగి ఉండాలన్నారు. ఎటువంటి అలసత్వం లేకుండా గృహాలను త్వరితగిన పూర్తి చేసుకోవాలని చూసించారు. ఎవరైనా అధికారుల వల్ల బిల్లు విషయంలో ఆలస్యం జరిగిన, అవినీతికి పాల్పడిన తనకు పిర్యాదు చెయ్యొచ్చని, పిర్యాదును జిల్లా కలెక్టర్ దృష్టిలో తీసుకెళ్లి, సంబంధిత అధికారుల పై శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని లబ్ధిదారులకు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో బీజేపీ అరకువాలీ మాజీ మండల అధ్యక్షులు స్వాభి రాంచందర్, కూటమి కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత ఘనంగా చందకలో శ్రీ సీతారామ లక్ష్మణుల ఆలయ వార్షికోత్సవం

**బిమిలి, పెన్ పవర్, జూన్ 13 :**ఆనందపురం మండలంలోని చందక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతా రామలక్ష్మణులు సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు శ్రద్ధా భక్తులతో కన్నుల పండుగా జరిగాయి గ్రా మస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమం లో పుణ్యాహవాచనంతో ప్రారంబించి పం చామృ తాభిషేకం నూతన వస్త్రా లంకరణ, విశే ష పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాల పంచింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆగమ ప్రవీణుడు శ్రీమాన్ చామర్తి చిట్టి జగదీష్ అర్చకత్వం నిర్వహిం చగా,గ్రామ పెద్దలు, మహిళలు,రామాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక తతో నిండిన ఈ వేడుకలు గ్రామ మంతా పండుగ వాతా వరణాన్ని సంతరించు కున్నాయి.



## అత్యంత ఘనంగా చందకలో శ్రీ సీతారామ లక్ష్మణుల ఆలయ వార్షికోత్సవం

**బిమిలి, పెన్ పవర్, జూన్ 13 :**ఆనందపురం మండలంలోని చందక గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతా రామలక్ష్మణులు సమేత ఆంజనేయ స్వామి వారి ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకలు శ్రద్ధా భక్తులతో కన్నుల పండుగా జరిగాయి గ్రా మస్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమం లో పుణ్యాహవాచనంతో ప్రారంబించి పం చామృ తాభిషేకం నూతన వస్త్రా లంకరణ, విశే ష పూజలు నిర్వహించారు అనంతరం స్వామి వారికి తీర్థ ప్రసాదాల పంచింపు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆగమ ప్రవీణుడు శ్రీమాన్ చామర్తి చిట్టి జగదీష్ అర్చకత్వం నిర్వహిం చగా,గ్రామ పెద్దలు, మహిళలు,రామాలయ కమిటీ సభ్యులు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు. ఆధ్యాత్మిక తతో నిండిన ఈ వేడుకలు గ్రామ మంతా పండుగ వాతా వరణాన్ని సంతరించు కున్నాయి.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో విశేష పూజలు

ఆలయ ప్రాంగణంలో రెండు వందల యాభై మందికి అన్నప్రసాదం

**బిమిలి, పెన్ పవర్, జూన్ 13. :**మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ట మాసం కృష్ణ పక్షం విదియ శుక్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ, శ్వేతావేణిల ఆర్థిక సహాయంతో చక్కర పొంగలి ప్రసాదం ఏర్పాటు చేయగా అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శు క్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా 5వ శుక్రవారం ఈరోజు విశాఖ సిటీ రామా టాకీస్ వాస్తవ్యులు శంకర్ నాధ్ తల్లి లక్ష్మి మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆలయంలో (250) రెండు వందల యాభై మంది భక్తులకు,పేదలకు అన్న ప్రసాదం నిర్వహించారు అదే విధంగా మార్చి నెల చివరి వారం నుండి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రంలో శుక్రవారం వీరభద్ర స్వామి, విజయలక్ష్మి సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిళ్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిళ్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రట నాగోతి తాతారావు, కోశాధికారి పిళ్లా శ్రీనివాసరావు, సభ్యులు పి వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిళ్లా సన్యాసిరావు, కేశనకు అప్పారావు,చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిళ్లా సత్య న్నారాయణ,ము సభ్యులు పిళ్లా పోతరాజు, పిళ్లా వెంకటరమణ, పిళ్లా అప్పన్న, పొట్నూరి వాస సుందర శ్రీను, పిళ్లా సూరి పాత్రుడు,పిళ్లా తమ్ము నాయుడు, శంకాబత్తు శ్రీను,పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా ఆలయ సేవకులు తదితరు పాల్గొన్నారు.

# జనసేన పార్టీలో 50 కుటుంబాలు చేరిక

- జనసేన పార్టీ కండువా వేసి ఆహ్వానం పలికిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
- 41 వార్డ్ జనసేన అధ్యక్షులు ఆంథోని జన్మది నం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, జూన్ 13 :** జ్ఞానపురం లో 41 వార్డు పరిధిలో స్థానిక జనసేన పార్టీ వార్డ్ అధ్యక్షులు ఆంతోని శేఖర్ జన్మదినోత్సవం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదగా వార్డుకు చెందిన 50 కుటుంబాలు ఎమ్మెల్యే వంశీకృష్ణ చేతుల మీదగా కండువా వేసుకొని పార్టీలో చేరారు. శేఖర్ జన్మదినం సందర్భంగా పేద మహిళలకు చీరలు పంపిణీ, ఆటో కార్మికులకు షర్టు పంపిణీ, మెడికల్ క్యాంపు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సమక్షంలో అభిమానులు కేక్ కట్ చేసి, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మె ల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మా ట్లాడుతూ వార్డులో ప్రజలకు చేరువగా ఉండి , సేవా కార్యక్రమాలు చేయాలని పిలుపునిచ్చా రు. పార్టీ ఆదేశాలను పాటిస్తూ ,ప్రజలకు సేవా దృక్పథంతో మరిన్ని కార్యక్రమాలు చేసే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి శివ ప్రసాద్ రెడ్డి , స్థానిక టీడీ పీ వార్డ్ అధ్యక్షులు మధు, టీడీపీ, జనసేన, బిజెపి నాయకులు మరియు అప్పన్న తోపాటు 50 కుటుంబాలు పార్టీలో చేరారు.

అనంతరం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ విజ్ఞప్తి మేరకు జ్ఞానాపురం జంక్షన్ లో ఏర్పాటు చేసిన పోలీస్ ఔట్ పోస్టు ను పరిశీలించారు. కార్యక్రమంలో స్థానిక వార్డ్ నాయకులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# మీకోసం కు 105 విజ్ఞప్తులు





**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13** జిల్లా రెవిన్యూ అధికారి, కె. పద్మలత మరియు స్పెషల్ డిప్యూటీ కలక్టర్ లోకేశ్వర రావు ఆధ్వర్యంలో శుక్రవారం మీకోసం కార్యక్రమం ఐటీడిఎ సమావేశ మందిరంలో జరిగింది. ఈ కార్యక్రమములో వివిధ మండలాల నుండి వచ్చిన అర్జీదారులు అందించిన ఫిర్యాదులు స్వీకరించం జరిగింది. ఈ వారం మీకోసం కు 105 ఫిర్యాదులు అందాయి. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఫిర్యాదులను సకాలంలో నాణ్యవంతంగా పరిష్కరించాలని సూచించారు. మీకోసం కు అందిన ఫిర్యాదులలో కొన్ని :

ముంచింగిపుట్టు మండలం, ఏనుగురాయి పంచాయితి, నాడుమూరు గ్రామము నుండి సీమాలి నారాయణరావు, గృహ నిధులు గురించి 6 మాసములు నుండి అర్జీ పెట్టుకున్నా నిధులు మంజూరు కాలేదని తెలుపుతూ అర్జీ సమర్పించారు. కొయ్యూరు మండలం అంతాడ గ్రామా పంచాయతి, ఎద్దు మామిడి, సింగూరు గ్రామస్తులు ఎస్.నూకరాజు,వి.రమణ బాబు,యు.సోమరాజు తమ గ్రామానికి బిటి రోడ్డు మంజూరు చేయాలని అర్జీ పెట్టుకున్నారు. కొయ్యూరు మండలం అంతాడ గ్రామా పంచాయతి ఎద్దు మామిడి గ్రామస్తులు వీ.రమణ బాబు, ఎస్.ఎర్రిబాబు,ఎస్.బాలరాజు వారి గ్రామానికి వాటర్ టాంక్ నిర్మాణము చేపట్టాలని అర్జీ పెట్టారు. పాడేరు మండలం గుత్తిలిపుట్టు పోస్టు, జల్లిపల్లి గ్రామం నుండి మజ్జి రవికుమార్ ఎస్.టి కొండదొర కుటుంబానికి చెందినవారమని,వారి అమ్మాయికి ఏకలవ్య స్కూల్ నుండి ఎంట్రన్స్ పరీక్ష వ్రాయగా తక్కువ మార్కులు వచ్చిన0దున స్కూలులో సీటు ఇవ్వలేదని, అమ్మాయికి ఏకలవ్య స్కూలు నందు ఏ విధంగానైనా సీటు ఇప్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు పెట్టారు. చింతపల్లి మండలం, లంబసింగి పంచాయతి, లంబసింగి గ్రామము నుండి గ్రామస్తులు డా. డి.మహేష్, యం.కృష్ణమూర్తి రాజు, ఎల్.కె.మూర్తి తమ గ్రామములో నాటు సారా నిర్మూలించమని అర్జీ పెట్టారు.

వై.రామవరం మండలం, బొద్దిగండి పంచాయతి, డొంకరాయ గ్రామం నుండి గ్రామస్తులు పి.సంతోష్, జి.వెంకటరావు, జి.సతీష్ వారి గ్రామంలో 50 కుటుంబాలు నివశిస్తున్నాయని, వర్షాకాలంలో వాగులు కుమ్ముతుండడం వలన వాగు దాటడానికి ఇబ్బంది లేకుండా బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ అర్జీ పెట్టారు. ఈ కార్యక్రమమునకు సర్వే అండ్ లాండ్స్ సహాయ సంచాలకులు, కే.దేవేంద్రుడు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ డి. విద్యాసాగర్, ఉద్యానవన శాక సహాయ సంచలుకులు రమేష్ కుమార్ రావు, పరిశ్రమల శాఖ సహాయ సంచలుకులు ఆర్ వి రమణ రావు , పశుసంవర్ధక శాక అధికారి సి హెచ్ నరసింహులు, డిమ్ హెచ్ ఓ జమాల్ బాష , అగ్రికల్చర్ ఆఫీసర్ బిఎస్ఎస్ నంద్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్లు పంపిణీ...





- పాఠశాలకు మంచి పేరు తేవాలి....
- ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ......

**నాతవరం పెన్ పవర్ ( జూన్ 13):** విద్యార్థి మిత్ర స్టూడెంట్ కిట్టు ఉపయోగించుకొని చక్కగా చదువుకోవాలని స్కూలు ప్రధానోపాధ్యాయులు కే. మసత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన నాతవరంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్లును గ్రామ పెద్దలు చేతుల మీదుగా విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ పాఠశాల ప్రారంభం రోజునే విద్యార్థులకు అవసరమైన యూనిఫాం, పుస్తకాలు,బ్యాగు,బెల్టులు అందజేయడం మనందరం ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. ఈ కిట్లను అందుకొని జాగ్రత్తగా ఉపయోగించి చక్కగా చదువుకొని పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి కాపారపు అప్పలనరస,మాజీ ఎంపీపీ నేతల విజయ్ కుమార్,మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మాణిక్యం,జనసేన పార్టీ మండల నాయకులు పోలుపర్తి శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ చిటికెల శ్రీను,వైస్ చైర్మన్ కరక నవత, మండల తెలుగు అధ్యక్షులు శెట్టి లోవ,మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సూరిబాబు, శెట్టి గోపి,అంకంరెడ్డి యర్రా పాత్రుడు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతర గట్టు శ్రీదుర్గాలమ్మ ఆలయంలో విశేష పూజలు

**ఆలయ ప్రాంగణంలో రెండు వందల యాభై మందికి అన్నప్రసాదం**



**బిమిలి, పెన్ పవర్, జూన్ 13.** :మధురవాడ చంద్రంపాలెం జాతర గట్టు శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీవిశ్వావసు నామ సంవత్సరం గ్రీష్మ ఋతువు జ్యేష్ట మాసం కృష్ణ పక్షం విదియ శు క్రవారం సందర్భంగా ఉద యం అమ్మవారికి నిత్య అర్చనలతో ప్రారంభమై కుంకుమార్చన, పుష్పార్చన మొదలగు పూజా కార్యక్రమాలు ఆలయ అర్చకులు పట్నాల హరి ప్రసాద్ శర్మ, మూర్తి శర్మ తదితరులు నిర్వహిం చి కర్పూర హారతి నీరాజన మంత్ర పుష్పం సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశా రు సాయంత్రం వేళలో అమ్మవారికి పంచామృత సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి ప్రత్యేకంగా అమ్మవారిని అలంకరించి ప్రత్యక పూజా కార్యక్రమాలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించి కర్పూర హారతి సమర్పించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు,

అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ఆలయ ప్రాంగణంలో దీపారాధన సేవా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా బాలాజీ, శ్వేతావేణిల ఆర్థిక సహాయంతో చక్కర పొంగలి ప్రసాదం ఏర్పాటు చేయగా అమ్మవారికి నివేదించి అనంతరం భక్తులకు పంపిణీ చేశారు ప్రతీ శుక్రవారం కనీసం వంద మందికి అన్న ప్రసాదం ఏర్పాటు చేయాలని ఆలయ కమిటీ సంకల్పంలో భాగంగా 5వ శుక్రవారం ఈరోజు విశాఖ సిటీ రామా టాకీస్ వాస్తవ్యులు శంకర్ నాథ్ తల్లి లక్ష్మి మరియు కుటుంబ సభ్యుల ఆర్థిక సహాయంతో ఆలయంలో (250) రెండు వందల యాభై మంది భక్తులకు,పేదలకు అన్న ప్రసాదం నిర్వహించారు అదే విధంగా మార్చి నెల చివరి వారం నుండి ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేం ద్రంలో శు క్రవారం వీరభద్ర స్వామి, విజయలక్ష్మి ల సహకారంతో మజ్జిగ పంపిణీ చేశారు.

ఈ కార్య క్రమంలో శ్రీదుర్గాలమ్మ ఆలయ ధర్మకర్త పిల్లా చంద్రశేఖర్, ఆలయ కమిటీ అధ్యక్షులు పిల్లా సూరిబాబు, ఉపాధ్యక్షులు పి.వి.జి.అప్పారావు, సెక్రటరీ నాగోతి తాతారావు, కోశాధికారి పిల్లా శ్రీనివాసరావు, సభ్యులు పిల్లా వెంకటరమణ, పోతిన పైడిరాజు, పిల్లా సన్యాసిరావు, కేశనకుర్తి అప్పారావు,చంద్రంపాలెం గ్రామ పెద్దలు పిల్లా సత్య న్నారాయణ,ముఖ్య సభ్యులు పిల్లా పోతరాజు, పిల్లా వెంకటరమణ, పిల్లా అప్పన్న, పొట్నూరి వాసు, సుందర శ్రీను, పిల్లా సూరి పాత్రుడు,పిల్లా తమ్మి నాయుడు, శంకాబత్తుల శ్రీను,పోతిన రాంబాబు, పి.యల్.యన్.గుప్తా ఆలయ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ గొల్లపూడి బీసీ భవన్ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ బోర్డు మీటింగ్ సమావేశం





**చోడవరం పెన్ పవర్ జూన్ 13**ఈ సమావేశంలో రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర రాష్ట్ర బీసీ కమిషన్ ఈడి ఉమాదేవి, ఆఫీసర్ రఘు,ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ అనకాపల్లి

పట్టణంలో గవర జాతీయులు ఎక్కువ ఉన్న ప్రాంతం లో గౌరీ కళ్యాణమండపం నిర్మించాల్సిందిగా అధికారులు ను కోరారు అలాగే బీసీ కార్పొరేషన్ ద్వారా చేస్తున్న పథకాలు పెన్షన్లు అలాగే బీసీ కార్పొరేషన్ లోన్స్ మళ్ళీ ఆదరణ 2, వీలుఅయినంత తొందరగా అధికారులతో మాట్లాడి లబ్ధిదారులు ఎంపిక చేసి వాటిని అందజేసే విధంగా కృషి చేయాలని అధికారులు ను కోరారు..

తదుపరి విలేకరుల సమావేశంలో మళ్ళ సురేంద్ర మాట్లాడుతూ

ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాది అవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ఎన్నికల ముందు వాగ్దానం లో భాగంగా

మొట్టమొదటి నెల నుంచి కూడా పెన్షన్స్ 4000, 6000, 15000, రూపాయలు సూర్యోదయం అవ్వక ముందే సచివాలయం ఉద్యోగస్తులతో, కూటమి పార్టీ నాయకులతో నేరుగా ఇంటికెళ్లి ప్రజలకు అందజేస్తున్నారని

రాష్ట్ర మొత్తంలో అన్ని నియోజకవర్గంలో పాడైపోయిన రోడ్లన్నీ నూతనంగా వేస్తున్నారని

వైసిపి ప్రభుత్వంలో మూసివేసిన అన్నా క్యాంటీన్ అన్నిటిని రాష్ట్రవ్యాప్తంగా తెరిచి పేదవాళ్లకు కడుపునిండా తినే విధంగా అన్నా క్యాంటీన్లు ప్రారంభించారు

అలాగే రాష్ట్రంలో డీఎస్సీ నోటిఫికేషన్ మళ్లీ ఇవ్వడం జరిగింది,

దీపం పథకం 2 కింద ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఇంటికి కూడా అర్హులైన వారందరికీ ఉచితంగా గ్యాస్ సిలిండర్లు అందజేయడం,ఇప్పుడు తల్లికి వందనం పేరుతో 1వ తరగతి నుంచి ఇంటర్ వరకు చదువుతున్న ప్రతి పిల్లలకు కూడా అర్హులైన తల్లిదండ్రులు అకౌంట్లో వారందరికీ 15000 రూపాయలు అందుచేతనందుకు నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని

గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్క వాగ్దానం కూడా సరిగ్గా నిర్వహించలేదని

పేర్కొన్నారు ఈ కార్యక్రమం లో రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్, మిగత బోర్డు మెంబెర్స్ పాల్గున్నారు.

# సింహాద్రినాథుని దర్శించుకున్న పలువురు ఐఏఎస్ అధికారులు



**సింహాచలం, పెన్ పవర్, జూన్ 13 :** శ్రీ వరహా లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, సింహాచలంలో పలువురు ఐఏఎస్ శ్రీ స్వామివారిని దర్శించుకున్నారు. దర్శించుకున్న వారిలో సారంగి సంతోష్ కుమార్, ఐఏఎస్ కార్యదర్శి ఎంఎన్ఆర్ఇ న్యూఢిల్లీ, జేవియన్ సుబ్రమణ్యం, ఐఏఎస్ జాయింట్ సెక్రటరీ, ఎంఎన్ఆర్ఇ, న్యూఢిల్లీ మరియు పునీత్ కుమార్ ఐఏఎస్ మరియు ఈపీడీసీఎల్ వారు ఉన్నారు. వీరికి ఆలయ పర్యవేక్షణ అధికారి జివిఎస్కే ప్రసాద్ స్వాగతం పలికారు. అధికారులతోముందుగా స్వామి వారి కపస్తంభము అలింగనము కావించి, స్వామివారి దర్శనం అనంతరము, నాదస్వర వేదమంత్రాలతో వేద ఆశీర్వచనమిచ్చి స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి, పర్యవేక్షణ అధికారి ప్రసాద్ స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

# నేటి నుండి 21 వరకు యోగ సాధన

- ప్రతి ఒక్కరూ సాధన చేసే విధంగా చర్యలు తీసుకోండి
- సంయుక్త కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి,పెన్ పవర్,జూన్ 13:** గ్రామ,మండల,జిల్లా స్థాయి యోగా పోటీలు పూర్తయ్యాయని,ఈ నెల 14 వ తేదీ శనివారం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవం 21వ తేదీ వరకు ప్రతి సచివాలయ ఫరిధిలో యోగ సాధన జరగాలని సంయుక్త కలెక్టర్ డాక్టర్ ఎం జే అభిషేక్ గౌడ సూచించారు. శుక్రవారం జేసి జిల్లా, మండల అధికారులు, యోగ ట్రైనర్లతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా 3,292 యోగా కేంద్రాలను ఎంపిక చేయడం జరిగిందని,అన్ని కేంద్రాలలో ఈ వారం రోజులు యోగ సాధన జరగాలని ఆదేశించారు. జిల్లా అధికారులు,డివిజన్,మండల, గ్రామ స్థాయి అధికారులు, ప్రజా ప్రతినిధులు వారికి దగ్గరగా ఉన్న సచివాలయ ఫరిధిలో యోగ సాధన చేయాలని సూచించారు. జిల్లా అధికారులు యోగ సాధన చేస్తూనే యోగ సాధన పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిధంగా యోగ సాధన పోటోలను నోట్ కేమ్ యాప్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. సచివాలయ సిబ్బంది ప్రజలను చైతన్య పరచి యోగ సాధనకు ప్రోత్సహించాలని ఆదేశించారు. జిల్లాలో 4.62 లక్షల మంది యోగ సాధనకు నమోదు చేసుకున్నారని జేసి తెలిపారు. నమోదు చేసుకున్న వారందరూ శనివారం నుండి వారం రోజులు యోగ సాధన ప్రక్రియలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, యోగా డే అనంతరం వారు యోగ సాధన నిరంతర ప్రక్రియగా అలవాటు చేసుకోవాలని కోరారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో జిల్లా యోగ నోడల్ అధికారి ఎం వి ఎస్ లోకేస్వర రావు, జిల్లా, మండల స్థాయి అధికారులు, యోగ ట్రైనర్లు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు 13 మంది ఎంపిక

యోగ నోడల్ అధికారి లోకేస్వర రావు



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్తవీధి, పెన్ పవర్,జూన్ 13:** అల్లూరి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు 13 మంది ఎంపికయ్యారని జిల్లా యోగ నోడల్ అధికారి, ప్రత్యేక ఉప కలెక్టర్ ఎం వి ఎస్ లోకేస్వర రావు తెలిపారు. శుక్రవారం స్థానిక తలారిసింగి బాలుర ఆశ్రమ పాఠశాల ఇన్డోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగా పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జగన్మోహన్ రావు తో కలసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు గ్రామ స్థాయి యోగా పోటీలు నిర్వహించి గెలుపొందిన వారిని మండల స్థాయి పోటీలకు పంపించడం జరిగిందని,అందులో గెలుపొందిన వారిని మూడు ఐటిడిఎల ఫరిధిలో పోటీలు నిర్వహించి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగిందని, జిల్లా స్థాయికి ఎంపిక అయిన వారికి తలారిసింగి ఆశ్రమ పాఠశాలలో పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా స్థాయి పోటీలు వివిధ విభాగాలలో 13 అంశాలను నిర్వహించడం జరిగిందని,13 అంశాలలో 13 మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయి పోటీలకు పంపిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీలు ఎన్ టి ఆర్ జిల్లా ఇందిరా గాంధి స్టేడియంలో జరుగుతాయన్నారు.

# రైల్వే జోన్, స్టేషన్ కు మహర్దశ

**హైదరాబాద్ పెన్ పవర్:** విశాఖపట్నం రైల్వే స్టేషన్ రూపురేఖలు మారనున్నాయి.. స్టేషన్ పునర్నిర్మాణ పనులకు అడ్డంకులు తొలగిపోయాయి. కాంట్రాక్టర్ కోర్టు వివాదం పరిష్కారం కావడంతో లైన్ క్లియర్ అయ్యింది. రైల్వే స్టేషన్‌లో పనులు చేపట్టేందుకు కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించగా.. అక్టోబరు నుంచి పనులు ప్రారంభించనున్నారు. 2027 మే నాటికి పనులు పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేయాలని 2022లో రైల్వే మంత్రిత్వ శాఖ ఈ నిర్ణయం తీసుకుంది. ఈ బాధ్యతను ఆర్ఎల్‌డీఏకు అప్పగించారు.. అదే ఏడాది జూన్‌లో బిడ్డర్లతో సమావేశం కూడా నిర్వహించారు. ఈమేరకు అభివృద్ధి ఎలా చేయాలనే దానిపై ఆర్ఎల్‌డీఏ వివరించింది. ఆ తర్వాత ఆగస్టులో రూ.456 కోట్లతో బిడ్డింగ్ ఖరారు అయ్యింది. ప్రధాని నరేంద్రమోదీ మోదు చేతుల మీదుగా నవంబరు 2న వర్చువల్‌గా శంకుస్థాపన జరిగింది.రైల్వేస్టేషన్ పనుల్ని 36 నెలల్లో పూర్తి చేయాలని భావించారు.. ఈ ఏడాది నవంబరుకు ప్రాజెక్టు పూర్తి కావాల్సి ఉంది. ఇంతలో కాంట్రాక్టర్‌కు, ఆర్ఎల్‌డీఏకు మధ్య కొన్ని సమస్యలు వచ్చాయి.. ఆ వెంటనే పంచాయితీ కోర్టుకు చేరడంతో పనులు ఆగిపోయాయి. ముంబై నుంచి వచ్చిన డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ ఈ కోర్టు కేసును పరిష్కరించడానికి ప్రయత్నించారు. ఈ క్రమంలో కొత్త కాంట్రాక్టర్‌కు బాధ్యతలు అప్పగించారు. అదనపు పనులతో కొత్త డీపీఆర్ తయారు చేసి ఢిల్లీకి పంపించారు. అక్కడ ఆమోదం ఆమోదం రాగానే అక్టోబరులో పనులు మొదలు పెట్టి 18 నెలల్లో పూర్తి చేయాలని భావిస్తున్నారు. ముందు రైల్వే స్టేషన్‌లోని ఎనిమిది ప్లాట్‌ఫారాలు పదికి పెంచాలని నిర్ణయించారు.తాజా ప్రతిపాదనల్లో వాటిని 14కి పెంచాలని నిర్ణయం తీసుకున్నారు. కొత్తగా పెంచిన ప్లాట్‌ఫారాల కోసం జ్ఞానాపురం వైపు చెట్లను తొలగించారు. విశాఖపట్నం రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు 2027 మే నాటికి పూర్తయిపోతాయనే నమ్మకం ఉందన్నారు విశాఖపట్నం ఎంపీ భరత్. కొత్త కాంట్రాక్టర్ వచ్చారని.. డీపీఆర్‌కు ఆమోదం వచ్చిన వెంటనే పనులు మొదలవుతాయన్నారు. ఈ పనుల్ని వేగంగా పూర్తిచేయాలని టార్గెట్ పెట్టుకున్నామన్నారు. ఇంజనీరింగ్, ప్రొక్యూర్‌మెంట్ అండ్ కనస్ట్రక్షన్ (ఈపీసీ) పద్ధతిలో ఈ కాంట్రాక్టును ఇచ్చారన్నారు భరత్.

# జగన్ వర్సెస్ లోకేశ్ సోషల్ మీడియా వార్

**హైదరాబాద్ పెన్ పవర్:** సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును పోలీసులు అరెస్టు చేయడం పట్ల ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఓ ట్వీట్ చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్, ఎమ్మెల్యే బాలకృష్ణకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. గతంలో చంద్రబాబు, బాలకృష్ణ చేసిన కామెంట్లు ఇందులో ఉన్నాయి. అలాగే, నారా లోకేశ్ పలువురు అమ్మాయిలతో దిగిన ఫొటోలను కూడా వీడియో రూపంలో జగన్ పోస్ట్ చేశారు.వైసీపీ ప్రభుత్వ హయాంలో పారదదర్శకంగా పాలన కొనసాగిందని, ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం పూర్తిగా మోసపూరితంగా వ్యవహరిస్తోందని అన్నారు. ఏపీలో రెడ్ బుక్ పాలన నడుస్తోందని చెప్పారు. సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావుని అన్యాయంగా కేసులో ఇరికించి, అరెస్టు చేశారని తెలిపారు. కూటమి పాలనలో 188 లైంగిక దాడులు జరిగాయని అన్నారు.జగన్ ట్వీట్‌పై నారా లోకేశ్ దీటుగా స్పందించారు. జగన్ సహా వైసీపీ నేతలు చేసిన కామెంట్లకు సంబంధించిన వీడియోలను ఆయన పోస్ట్ చేశారు. మహిళలంటే ఎందుకింత ద్వేషమని ప్రశ్నించారు. తనకు కాలేజీ లైఫ్ ఉందని, జగన్‌కు జైలు జీవితం ఉందని తెలిపారు. తనకు క్లాస్‌మేట్స్ ఉన్నారని, జగన్‌కు జైల్‌మేట్స్ ఉన్నారని అన్నారు.మహిళలను గౌరవించడాన్ని తాను చిన్నప్పటినుంచు నేర్చుకున్నానని, జగన్ మాత్రం కన్న తల్లితో పాటు సొంత చెల్లిని ఇంటి నుంచి గెంటేశారని, న్యాయస్థానానికి లాగారని అన్నారు. వారిపై మీడియాతో పాటు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు. ఏపీలో జగన్ ఐదేళ్ల పాలన ఒక చీకటి అధ్యాయమని విమర్శించారు.

# అమరావతిపై వైఖరి మారలేదా...



**హైదరాబాద్ పెన్ పవర్:** వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు.కూటమి ప్రభుత్వం వన్ ఇయర్ పాలనను పూర్తి చేసుకుంది. వైసీపీ అపోజిషన్‌లోకి వచ్చి ఏడాది అవుతుంది. ఈ సంవత్సర కాలంలో పోరాడి నిలబడాల్సిన వైసీపీ ఇంకా అయోమయంలో పడిందా అంటే అవుననే టాక్ వినిపిస్తోంది. ఆ పార్టీ తప్పుల మీద తప్పులు చేస్తుందన్న అభిప్రాయం వ్యక్తం అవుతుంది.ఎప్పుడు నిరసనలు చేయాలో..ఏ విషయంలో ఎప్పుడు ఎలా స్పందించాలో ఆలోచించకుండా..అడ్డగోలు నిర్ణయాలు, ఇష్టం వచ్చిన స్టేట్‌మెంట్లతో ఫ్యాన్ పార్టీ ఇంకా ఇరకాటంలో పడుతుందన్న ఒపీనియన్స్ వ్యక్తం అవుతున్నాయి. ఏ విషయంలో అయితే ఎక్కువగా గెలుక్కోవద్దో..అలాంటి ఇష్యూల్లోనే వైసీపీ అధినేత, ఆ పార్టీ నేతలు అవసరానికి మించి మాట్లాడుతుండటం..ఫ్యాన్ పార్టీ క్యాడర్, లీడర్లను గందరగోళంలోకి నెట్టేస్తుందట. మామూలుగా అయితే అపోజిషన్‌లోకి వచ్చాక పార్టీ బలపడటం చూస్తుంటాం.కానీ వైసీపీ మాత్రం రివర్స్ గేర్‌లో వెళ్తుందన్న టాక్ వినిపిస్తోంది. ప్రతిపక్షం నుంచి బలపడి అధికారం దిశగా ఎదగాల్సిన వైసీపీ..అమరావతి డిబేట్ ఇష్యూను సమర్ధించుకునే ప్రయత్నంతో ఇంకా ఇంకా కార్నర్ అయిపోయే పరిస్థితి కనిపిస్తోంది.లేటెస్ట్ కాంట్రవర్సీ అమరావతి దేవతల రాజధాని కాదు..మరో విధమైన రాజధాని అంటూ ఓ సీనియర్ జర్నలిస్ట్ కామెంట్ చేయడం..ఆ డిస్కస్ హోస్ట్‌గా ఉన్న మరో సీనియర్ జర్నలిస్ట్ దానిని వెంటనే ఆపకపోవడం ఇప్పుడు పెద్ద ఎత్తున విమర్శలకు, కేసులకు కారణమైంది.ఆ జర్నలిస్ట్ చేసిన కామెంట్సే దుమారం లేపుతున్నాయంటే..వైసీపీ ముఖ్యనేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన కామెంట్స్ మరింత ఇష్యూ అవుతున్నాయి. పిశాచాలు కూడా ఇలా చేయరేమో.? వారిని రాక్షసులు అని కూడా అనలేం. అందరూ కలిసి సంకరం అయినట్టుంది. ఇవన్నీ కలిసి తయారైన తెగ ఏదో ఒకటున్నట్టుంది. ఆ తెగ పూనుకుంటే మాత్రమే ఇలా చేయగలదు అంటూ సజ్జల చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి.సజ్జలపై చర్యలు తీసుకోవాలని డీజీపీకి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఫిర్యాదు చేయడంతో ఈ ఇష్యూ ఇంకా ఎటువైపు టర్న్ తీసుకుంటుందోనన్న సస్పెన్స్ అయితే కంటిన్యూ అవుతోంది. కుల వివక్షకు సంబంధించిన పదం వాడిన సజ్జలపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ సెక్షన్ల కింద కేసు పెట్టారని కోరారు. ఇది ఇలా ఉంటే ఆ సీనియర్ జర్నలిస్ట్ అరెస్ట్‌పై వైసీపీ అధినేత జగన్ ట్వీట్ చేయడం కూడా చర్చనీయాంశంగా మారింది.జరుగుతోన్న..జరగబోయే నష్టాన్ని అంచనా వేయడంలో వైసీపీ థింక్ ట్యాంక్ కచ్చితంగా ఫెయిల్ అయిందనేది ఎనలిస్టుల అభిప్రాయం. మహిళలతో ముడిపడి ఉన్న ఇష్యూ..పైగా అమరావతి రాజధానిగా ఏపీ ప్రజల సెంటిమెంట్‌గా ఉంది. అలాంటి సెన్సిటివ్ అంశాన్ని హ్యాండిల్ చేయడంలో ఫ్యాన్ పార్టీ విఫలమైందన్న టాక్ వినిపిస్తోంది. లాస్ట్‌కు ఇప్పుడు ఈ ఇష్యూలో వైసీపీ నేతలెవరూ స్పందించేందుకు మీడియా ముందుకు రాలేని పరిస్థితి.మొదటినుంచి మూడు రాజధానుల వ్యవహారంతో అమరావతి రైతులు వర్సెస్ జగనన్నట్టుగా రాజధాని ప్రాంతంలో పరిస్థితులు ఉన్నాయి. గత ఎన్నికల్లో రాజధాని అంశం వైసీపీకి ఓటమికి కారణమైవాటిల్లో ప్రధానమైంది. అమరావతి రైతుల విషయంలో జగన్ సర్కార్ వ్యవహరించిన తీరు, ఏపీకి రాజధానే లేకుండా చేశారన్న విమర్శలతో..ఎన్నికల్లో ఘోర పరాజయం కావాల్సి వచ్చింది.ఆ తర్వాత కూడా రాజధానిపై వైసీపీ తన స్టాండ్‌ను మార్చుకున్నట్లు కనిపించడం లేదు. ప్రజాస్వామ్యంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం ఏదైనా మిస్టేక్స్ చేస్తే ఎలానో సరి చేసుకుంటుంటాయి. కానీ వైసీపీ మాత్రం తెగే దాక లాగుతున్నట్లు కనిపిస్తోంది. ఇక ఆ పార్టీ నేతల్లో కొందరు అయితే అమరావతి ఒక్కటే రాజధాని అని చెప్పేస్తున్నారు. ప్రజలు అంతగా తీర్పు ఇచ్చాక మళ్లీ మూడు రాజధానుల జోలికి వెళ్లబోమని కూడా అంటున్నారు.కానీ వైసీపీ అధినేత, ఆయన సన్నిహితులు మాత్రం రాజధాని మ్యాటర్‌లో తమ స్టాండ్ ఏంటో చెప్పకుండానే..అనుచిత వ్యాఖ్యలతో ఇరకాటంలో పడిపోతున్నారు. లేటెస్ట్ ఎపిసోడ్ వైసీపీకి తీవ్ర నష్టం చేసేదే. సదరు జర్నలిస్ట్ అలాంటి వ్యాఖ్యలు చేయగానే దానికి సరైన వివరణ ఇస్తే వివాదం అంతటితో ముగిసిపోయే అవకాశం ఉండేది. కానీ సమర్థించుకునే ప్రయత్నం చేస్తుండటంతో వైసీపీపై నెగెటివ్ ఇంపాక్ట్ పడుతుంది. ఇలా ఫ్యాన్ పార్టీ వ్యూహాత్మక పొరపాటు టీడీపీకి అస్త్రంగా మారుతుంది. జరుగుతున్న పరిణామాలను ఎమోషన్‌తో కాకుండా ఎనలైజ్ చేసుకుని ముందుకు వెళ్తేనే వైసీపీకి మంచిదన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# షర్మిళకు సొంత పార్టీలోనే సెగ

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ వైఎస్ షర్మిలకు సొంత పార్టీ నేతల నుంచి సెగ పుడుతుంది. వైఎస్ షర్మిల వ్యవహారశైలి నేతలకు ఎవరికీ నచ్చడం లేదు. ప్రాంతీయ పార్టీ తరహాలో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ లోనూ అంతా తాను చెప్పినట్లే నడుచుకోవాలనుకోవడమే ఆమెకు సొంత పార్టీలో శత్రువుల సంఖ్య పెంచేలా చేస్తుంది. వైఎస్ షర్మిల కేవలం ఒక అజెండాతోనే కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు స్పష్టంగా అర్థమవుతుందని నేతలు అభిప్రాయపడుతున్నారు. కేవలం జగన్ తో పాటు ఆ పార్టీ నేతలపై నిత్యం విమర్శలు చేస్తూ కాలంగడిపేస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం వదిలేసి అధికారంలోని లేని పార్టీపై విమర్శలు చేయడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ మరింత ఓటు బ్యాంకు కోల్పోయే ప్రమాదముందని ఇప్పటికే హైకమాండ్ కు ఫిర్యాదులు వెళ్లారు, అధికార పార్టీని ఏమనకుండా... వైఎస్ జగన్ అధికారంలో ఉన్నప్పుడు విమ్శలు చేస్తే ఎవరూ పట్టించుకోరు. కానీ అధికారంలో లేనప్పుడు కూడా విమర్శలు చేయడం, ప్రస్తుత ప్రభుత్వానికి అనుకూలంగా మారుతున్నట్లు కాదా? అని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కూటమితో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం పార్టీ ఎవరితో పొత్తు పెట్టుకున్నారన్నవిషయాన్ని వైఎస్ షర్మిల గమనిస్తున్నారా? అని నిలదీస్తున్నారు. జగన్ ను ఇప్పుడు తిట్టిపోసినంత మాత్రాన ప్రయోజనం ఏముంటుందని, బీజేపీతో కలసి నడుస్తున్న టీడీపీపై విమర్శలు చేయాల్సిన పరిస్థితుల్లో కేవలం జగన్ ను ఆ పార్టీ నేతలను టార్గెట్ చేయడం వైఎస్ షర్మిల అజెండా ఏంటో స్పష్టంగా తెలుస్తుందని సీనియర్ కాంగ్రెస్ నేతలు కూడా అంటున్నారువిడుదల చేసిన మార్గదర్శకాలివే అంతంత మాత్రంగా ఉన్న... ఇప్పటికే అంతంత మాత్రంగా ఉన్న కాంగ్రెస్ ఓటు బ్యాంకు వైఎస్ షర్మిల వ్యవహారశైలితో మరింత దిగజారిపోయే అవకాశముందన్న హెచ్చరికలు చేస్తున్నారు. గతంలో రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఎందరో పీసీసీ చీఫ్ లు ఉన్నప్పటికీ ఇలా వ్యవహరించలేదని, వైఎస్ బిడ్డగా జనంలోకి వచ్చిన షర్మిల రాజకీయం చేయడం మానేసి కుటుంబ సభ్యులపై కసి తీర్చుకోవడానికి పదవిని అడ్డంపెట్టుకునేందుకు ప్రయత్నిస్తున్నారన్న విమర్శలు హస్తం పార్టీ నుంచి వినిపిస్తున్నాయి. అయితే కాంగ్రెస్ పార్టీ హైకమాండ్ కూడా ఏమీ లేని చోట ఏం చర్యలు తీసుకుంటామన్న ధోరణిలో ఉన్నారు. ఇటీవల షర్మిలపై సుంకర పద్మశ్రీ సమరాన్ని చేపట్టారు. షర్మిలకు కుటుంబ తగాదాలే తప్ప పార్టీ పట్టలేదని జిల్లాలు తిరిగి ఆరోపిస్తున్నారు.. ఏఐసీసీ మెంబర్ గా ఉన్న సుంకర పద్మశ్రీ జిల్లాల్లో పర్యటిస్తూ వైఎస్ షర్మిల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ నేతలు, కార్యకర్తల నుంచి సంతకాలను కూడా సేకరిస్తున్నారు. కూటమి అందించిన స్క్రిప్టు ను చదువుతూ షర్మిల విమర్శలు చేస్తున్నారని, అధికార పార్టీని ప్రశ్నిచకుండా ప్రతి పక్ష పార్టీని ప్రశ్నించడమేంటని సుంకర పద్మశ్రీ నిలదీస్తున్నారు. అయితే వైఎస్ షర్మిల మాత్రం వీటిని కూడా లెక్క చేసే పరిస్థితుల్లో లేరు. తాను అనుకున్నట్లుగానే పార్టీని నడపాలన్న ఉద్దేశ్యం ఆమెలో కనిపిస్తున్నట్లుంది. కాంగ్రెస్ అధినాయకత్వం కూడా పెద్దగా ఏపీ రాజకీయాలపై దృష్టి పెట్టకపోవడం, ఏపీకి ఎవరినీ పార్టీ వ్యవహారాల ఇన్ ఛార్జిని నియమించకపోవడం బట్టి చూస్తుంటే షర్మిల విషయంలో చర్యలు ఉండకపోవచ్చంటున్నారు. కానీ అదే జరిగితే పార్టీకి మరింతనష్టం చేకూరుతుందన్న విశ్లేషణలు బలంగా వినిపిస్తున్నాయి.



# రైతుల అకౌంట్ లో ఏడు వేలు

**హైదరాబాద్ పెన్ పవర్:**

రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త తెలిపారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో అందిస్తామని, మొదటి విడతగా రూ.7 వేలు ఈ నెల 20న రైతుల ఖాతాల్లో జమ చేస్తామని ఆయన ప్రకటించారు. అంతేకాకుండా, పొగాకు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని, ఈ మేరకు కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకున్నామని తెలిపారు. గత ప్రభుత్వం రైతులకు వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వాటిని అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో రైతులకు ఎదురుచూస్తున్న సమయం రానే వచ్చేసింది.. అన్నదాత సుఖీభవ పథకంపై క్లారిటీ వచ్చేసింది. రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు శుభవార్త చెప్పారు. అన్నదాత సుఖీభవ సాయాన్ని మూడు విడతల్లో ఇస్తామని.. పీఎం కిసాన్ పథకం కింద కేంద్రం ఇచ్చే రూ.2 వేలతో పాటుగా రాష్ట్రం వాటా రూ.5 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు ఈ నెల 20న అన్నదాత సుఖీభవ పథకం కింద మొదటి విడతగా రైతుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. మంత్రి ఏలూరు జిల్లా పెదవేగి మండలం వంగూరులో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొన్నారు. గత ప్రభుత్వంలో రైతులకి వ్యవసాయ పరికరాలు ఇవ్వలేదని.. కూటమి ప్రభత్వం అధికారంలోకి రాగానే పరికరాలు ఇస్తున్నామన్నారు.దెందులూరు నియోజకవర్గం వంగూరులో స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ గారు,ఎన్డీయే కూటమి నాయకులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. రైతుల సంక్షేమమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుంది రైతులకు అత్యంత ముఖ్యమైన పౌర్ణమి ఏరువాక పౌర్ణమి. రాబోవు ఖరీఫ్ లో రైతులకు అన్ని విధాలుగా అండగా ఉంటాం. సన్న బియ్యం రకాలను ఎక్కువగా పండించాలి. కౌలు రైతులకు బ్యాంకర్ల నుండి ఇబ్బందులు రాకుండా చర్యలు చేపడుతున్నాం. వ్యవసాయంలో యాంత్రికరణ అవసరం , రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికపరమైనటువంటి ఇబ్బందులను ఎదుర్కొంటుంది అయినా కూడా రైతులకు 24 గంటల్లోనే ధాన్యం కొలుగోలు డబ్బులను వేస్తున్నాం. జూన్ 20న అన్నదాత సుఖీభవ తొలి పెడుతూ డబ్బులను రైతుల ఖాతాలో వేస్తాం' అంటూ ట్వీట్ చేశారు.మంత్రి అచ్చెన్నాయుడు పెదవేగిలో కోకో, పామాయిల్ పంటలను పరిశీలించారు. రైతులు, కంపెనీల ప్రతినిధులతో మాట్లాడారు. పామాయిల్ తరహాలోనే కోకో గింజల కొనుగోలుకు ఒక విధానం తీసుకుంటామన్నారు అచ్చెన్నాయుడు. పంట నాణ్యంగా ఉంటేనే మంచి ధర వస్తుందని.. కంపెనీలు చెప్పే మాటలు ఆచరణలో ఉండటం లేదని రైతులు మంత్రికి వివరించారు. ఉద్యాన పంటలు సాగు చేసే రైతులకు రాయితీపై పరికరాలు ఇవ్వాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. ఏలూరు మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన 50 కిలోవాట్ల సోలార్ రూఫ్‌టాప్ ప్లాంట్‌ను మంత్రి ప్రారంభించారు.చివరి ఆకు వరకు పొగాకు కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందన్నారు మంత్రి అచ్చెన్నాయుడు. పొగాకు పంటకు బీమా పథకాన్ని మళ్లీ మొదలు పెట్టామన్నారు. అలాగే ప్రమాద బీమాను రూ.7 లక్షలకు పెంచామని, ప్రత్యేక నిధులతో వెంటనే పరిహారం అందేలా చూస్తామన్నారు. గ్రేడ్-ఏ రకం క్వింటాకు రూ.12 వేలు, గ్రేడ్-బీ రకం రూ.5,400 ధర నిర్ణయించామన్నారు. %×జ, బీ×% సంస్థలతో 20 వేల మిలియన్ కిలోల పొగాకు కొనుగోలుకు ఒప్పందం కుదుర్చుకున్నామని.. మార్క్‌ఫెడ్ ద్వారా 75 మిలియన్ కిలోల పొగాకు కొనుగోలు చేస్తామన్నారు. రాష్ట్రంలో పొగాకు రైతులకు గిట్టుబాటు ధరకు కంపెనీలతో కొనుగోలు చేయించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుంటే.. జగన్ విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. పొగాకు రైతుల మధ్య పొగ పెట్టాలని చూస్తున్నారని.. రైతులు నాణ్యమైన పంటలు పండించి మంచి ధర పొందాలన్నారు.




# ఫ్లాట్లు, ప్లాట్లు కొనేవారికి జరాభద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**

ఆంధ్రప్రదేశ్‌లో ఫ్లాట్లు, అపార్టుమెంట్లు కొనుగోలు చేయాలనే ఆలోచనలో ఉన్నారా.. అయితే అలాంటి వారికో ముఖ్య గమనిక. అలాంటి వారికి ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ అధికారులు ముఖ్య సూచనలు చేశారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలో రిజిస్టర్ కాని ప్లాట్‌లు, అపార్ట్‌మెంట్‌లు కొనుగోలు చేయొద్దని సూచించారు. ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ ఈ మేరకు కొనుగోలుదారులకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీలో నమోదు కాకుండా కస్టమర్ల నుంచి డిపాజిట్లు సేకరించడం చట్ట విరుద్ధమని స్పష్టం చేశారు.కొన్నిచోట్ల ప్రీ లాంచ్ పేరుతో కస్టమర్ల నుంచి డెవలపర్లు, బిల్డర్లు, ప్రమోటర్లు డిపాజిట్లు సేకరిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని ఏపీ రెరా ఛైర్మన్ సురేష్ కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీ ఆమోదం పొందకుండానే డిపాజిట్లు సేకరిస్తే చట్టపరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అలాగే ఎలాంటి బుకింగ్‌లు, ప్రకటనలు, మార్కెటింగ్ చేయకూడదని క్లారిటీ ఇచ్చారు.మరోవైపు రియల్ ఎస్టేట్ (రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్) యాక్ట్, 2016 ప్రకారం.. భారత ప్రభుత్వం రియల్ ఎస్టేట్ రంగాన్ని నియంత్రించడానికి, పారదర్శకతను పెంచడానికి, కొనుగోలుదారుల హక్కులను రక్షించడానికి రియల్ ఎస్టేట్ అండ్ రెగ్యులేటరీ అథారిటీలను ఏర్పాటు చేసింది. బిల్డర్లు, డెవలపర్లు కొనుగోలుదారులను మోసం చేయకుండా, ప్రాజెక్టులను సకాలంలో పూర్తి చేసేలా పనిచేయడమే రెరా ఉద్దేశం. అలాగే రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులకు సంబంధించిన ప్లాన్‌లు, అనుమతులు, టైమ్‌లైన్ వంటి సమాచారాన్ని కొనుగోలుదారులకు అందుబాటులో ఉంచడం కూడా రెరా పని.అలాగే అన్ని రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులు రెరాలో నమోదు చేయడం తప్పనిసరి. దీని ద్వారా బిల్డర్లు, డెవలపర్లు చట్టవిరుద్ధంగా డిపాజిట్ల సేకరణ చేయకుండా.. మోసాలను నివారించడమే లక్ష్యంగా రెరా పనిచేస్తుంది.

అలాగే ఏదైనా రియల్ ఎస్టేట్ ప్రాజెక్టులో ఆలస్యం అయినా, లేదంటే నాణ్యతాపరమైన సమస్యలు ఉన్నా, ఒప్పంద ఉల్లంఘనలపై కొనుగోలుదారులు రెరాకు ఫిర్యాదు చేయవచ్చు. ఇలాంటి ఫిర్యాదులను వేగంగా పరిష్కరించడం రెరా ఉద్దేశం. అలాగే నియమ నిబంధనలను అమలు చేసి, విశ్వసనీయతను పెంచడం ద్వారా రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసే దిశగా రెరా చర్యలు తీసుకుంటూ ఉంటుంది.అలాగే కొనుగోలుదారులకు ప్రాజెక్టు వివరాలు, రిజిస్ట్రేషన్ స్థితి, చట్టపరమైన అనుమతుల గురించి స్పష్టమైన సమాచారం అందిస్తూ ఉంటుంది. రియల్ ఎస్టేట్ రంగంలో ఒక నిర్దిష్ట ప్రమాణాన్ని నెలకొల్పడం, మార్కెట్‌లో విశ్వాసాన్ని పెంచడం రెరా ప్రధాన ఉద్దేశం.

ప్రాజెక్ట్‌ను RERAలో నమోదు చేయకముందే డిపాజిట్లు తీసుకోవడం పూర్తిగా నిషేధం. ఇదే తరహాలో ప్రమోషన్, ప్రకటనలు, బుకింగ్‌లు కూడా చట్టానికి వ్యతిరేకం." ు %రూా =జు=ూా% చైర్మన్, సురేష్ కుమార్

ఇదే కాకుండా, వినియోగదారుల ఫిర్యాదులను %=జు=ూా% స్వయంగా పరిశీలించి చర్యలు తీసుకునే అధికారం కలిగి ఉంది.

ఇలాంటి మోసాల నుంచి మీరు ఎలా కాపాడుకోగలరు?

1. RERA వెబ్‌సైట్ (https://www.rera.ap.gov.in) ద్వారా ప్రాజెక్ట్ RERA నంబర్, లైసెన్స్ వివరాలు చెక్ చేయండి.
2. "ప్రి-లాంచ్" పేరుతో అడిగే డిపాజిట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ చెల్లించవద్దు.
3. పత్రపూర్వక ఒప్పందాలు లేకుండా ఏ డాక్యుమెంట్‌పై సంతకం పెట్టవద్దు.
4. ఒకసారి డబ్బు ఇచ్చాక సమస్యలు వస్తే RERA అధికారికంగా ఫిర్యాదు చేయండి.

వినియోగదారులకు సూచన

మీ డబ్బు, మీ భవిష్యత్తు %-% అవి మీ చేతిలోనే ఉంటాయి. సొంతింటి కలను నెరవేర్చాలంటే కచ్చితంగా బాధ్యతతో నిర్ణయాలు తీసుకోవాలి. నమ్మకమైన, RERAలో నమోదైన డెవలపర్లను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధర, ఫాన్సీ ప్రకటనలు, ప్రీ లాంచ్ ఆఫర్లకు ఆకర్షితులవ్వకండి. అది మీ గడచిన శ్రమ ఫలితాన్ని పోగొట్టే ప్రమాదం కలిగించవచ్చు.కొత్త ఇంటి కలను నెరవేర్చాలంటే ముందు అడుగు సరైనదిగా ఉండాలి. RERA లాంటి చట్టాలను పట్టించుకోకుండా ముందుకు వెళ్లే నిర్ణయాలు చివరకు పశ్చాత్తాపానికి దారితీస్తాయి. కనుక, మీ ఇంటి కలకు భద్రత కలిగించేలా, చట్టబద్ధంగా ముందుకు సాగండి. ఎందుకంటే%ొ% చిన్న తప్పు%ొ% గొప్ప నష్టానికి దారి తీస్తుంది!

## ఆ ఇద్దరూ జట్టులో లేరు..ఇంగ్లాండ్‌పై ఇండియా చిత్తుగా
# ఓడిపోతుంది: ఇంగ్లీష్ మాజీ స్పిన్నర్



**హైదరాబాద్ పెన్ పవర్:** జూన్ 20 నుంచి ఇంగ్లాండ్, ఇండియా జట్ల మధ్య ప్రారంభం కానున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ కు వారం రోజుల్లో ప్రారంభం కానుంది. 2025-2027 టెస్ట్ సైకిల్ లో భాగంగా ఇరు జట్లకు ఇదే తొలి సిరీస్. ఈ సారి భారత్ పూర్తిగా యంగ్ స్టార్లతోనే బరిలోకి దిగుతుంది. ఇంగ్లాండ్ లాంటి పిచ్ లపై భారత యువ జట్టుకు అతి పెద్ద సవాలుగా మారనుంది. కనీసం ఇంగ్లాండ్ కు పోటీ అయినా ఇస్తారో లేదో అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్ట్ క్రికెట్ కు రిటైర్మెంట్ ప్రకటించడంతో శుభమాన్ గిల్ భారత టెస్ట్ జట్టుకు కొత్త కెప్టెన్ గా ఎంపికయ్యాడు. వికెట్ కీపర్ రిషబ్ పంత్ వైస్ కెప్టెన్ గా వ్యవహరిస్తాడు. ఈ మెగా సిరీస్ కు ముందు ఇంగ్లాండ్ మాజీ స్పిన్నర్ మాంటీ పనేసర్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. 5 మ్యాచ్ ల సిరీస్ లో భారత్ కనీసం పోటీ కూడా ఇవ్వలేదని జోస్యం చెప్పాడు. పనేసర్ మాట్లాడుతూ.. " విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఆడకపోవడం ఇంగ్లాండ్ కు కలిసి వస్తుంది. భారత జట్టుకు వీరి అనుభవం మిస్ అవుతుంది. ప్రస్తుతం ఉన్న జట్టుకు ప్రతిభ ఉన్న అనుభవం లేదు. అనుభవం లేకుండా ఆడితే ఏమవుతుంది..? ఇంగ్లాండ్ ఎలా ఆడుతుందో మాకు తెలుసు. ఈ సిరీస్ లో భారత జట్టు కుప్పకూలే అవకాశం ఉంది". అని పనేసర్ తన అభిప్రాయాలను పంచుకున్నాడు. ఈ సందర్భంగా గిల్ కెప్టెన్సీ గురించి మాట్లాడుతూ అతనికి మద్దతుగా నిలిచాడు. " శుభమాన్ గిల్ మంచి కెప్టెన్ అవుతాడని నేను అనుకుంటున్నాను. అతను బాధ్యతతో బాగా బ్యాటింగ్ చేస్తాడని నేను అనుకుంటున్నాను" అని పనేసర్ అన్నాడు. గిల్ ఇప్పటివరకు 32 టెస్ట్ మ్యాచ్‌లలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించాడు. 35 యావరేజ్ తో 1,893 పరుగులు చేశాడు. 25 ఏళ్ల శుభమాన్ టెస్టుల్లో తొలిసారిగా భారత జట్టుకు కెప్టెన్సీ చేయనున్నాడు. గత రెండు సీజన్ లుగా ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ జట్టును విజయవంతంగా నడిపించాడు.

**ఇంగ్లాండ్ టూర్‌కు వెళ్లే భారత టెస్ట్ జట్టు:**
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్,వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ కుమార్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, శార్దూల్ సింగ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, ప్రసిధ్ కృష్ణ, మొహమ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, అర్షదీప్ సింగ్

**ఇంగ్లాండ్ వర్సెస్ భారత్ 2025 టెస్ట్ సిరీస్ షెడ్యూల్**
1వ టెస్ట్: జూన్ 20-24 - హెడ్డింగ్లీ, లీడ్స్
2వ టెస్టు: జూలై 2-6 - ఎడ్జ్‌బాస్టన్, బర్మింగ్‌హామ్
3వ టెస్టు: జూలై 10-14 - లార్డ్స్, లండన్
4వ టెస్టు: జూలై 23-27 - ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్
5వ టెస్టు: జూలై 31-ఆగస్టు 4 - కియా ఓవల్, లండన్

# హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం.. WTC గెలవాలంటే సౌతాఫ్రికా టార్గెట్ ఎంతంటే..?



**హైదరాబాద్ పెన్ పవర్:** లార్డ్స్ వేదికగా సౌతాఫ్రికా, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరుగుతున్న వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ క్లైమాక్స్ కు వచ్చింది. సౌతాఫ్రికా ముందు ఆస్ట్రేలియా ఛాలెంజింగ్ టార్గెట్ సెట్ చేసింది. ఓవర్ నైట్ స్కోర్ 144/8 తో మూడో రోజు ఆట ప్రారంభించిన ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో సౌతాఫ్రికా ముందు 282 పరుగుల టార్గెట్ ను నిర్దేశించింది. బౌలర్లు ఆధిపత్యం చూపిస్తున్న ఈ మ్యాచ్ లో సఫారీలు ఆసీస్ పేసర్లను తట్టుకొని టార్గెట్ ఛేజ్ చేయడం కష్టంగానే కనిపిస్తుంది. ఈ రోజే మ్యాచ్ ఫలితం వచ్చినా ఆశ్చర్యం లేదు.

**హాఫ్ సెంచరీతో స్టార్క్ పోరాటం:**
8 వికెట్ల నష్టానికి 144 పరుగులతో మూడో రోజు ఆయను ప్రారంభించిన ఆస్ట్రేలియాకు ప్రారంభంలోనే ఎదురు దెబ్బ తగిలింది. 2 పరుగులు చేసిన లియాన్ కు రబడా ఎల్బీడబ్ల్యూ రూపంలో వెనక్కి పంపాడు. ఇక ఆసీస్ ఇన్నింగ్స్ ముగుస్తుందనుకున్న సమయంలో చివరి వికెట్ కు స్టార్క్ (58), హేజల్ వుడ్ (17) అద్భుతంగా పోరాడారు. సఫారీ బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ హాఫ్ సెంచరీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఈ క్రమంలో ఆసీస్ ఆధిక్యం 275 పరుగులు దాటింది. స్టార్క్ తన హాఫ్ సెంచరీ పూర్తి చేసుకొని జట్టు టాప్ స్కోరర్ గా నిలిచాడు.

చివరి వికెట్ రూపంలో కంగారు పెడుతున్న ఈ జోడీని ఎట్టకేలకు మార్క్రరం విడగొట్టాడు. 17 పరుగులు చేసిన హేజల్ వుడ్ మార్క్రరం బౌలింగ్ లో ఔట్ కావడంతో వీరి భాగస్వామ్యానికి తెర పడింది. పదో వికెట్ కు స్టార్, హేజల్ వుడ్ జోడీ 135 బంతుల్లో 55 పరుగులు జోడించి జట్టుకు కీలక పరుగులు అందించారు. సౌతాఫ్రికా బౌలర్లలో రబడా నాలుగు వికెట్లు పడగొట్టాడు. ఎంగిడి 3.. జాన్సెన్, ముల్డర్, మార్క్రరం తలో వికెట్ తీసుకున్నారు.

తొలి ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 212 పరుగులకు ఆలౌట్ కాగా.. 43/4 ఓవర్‌నైట్ స్కోరుతో గురువారం రెండో రోజు ఆట కొనసాగించిన సౌతాఫ్రికా తొలి ఇన్నింగ్స్‌లో 57.1 ఓవర్లలో 138 రన్స్‌కే కుప్పకూలింది. ఫలితంగా ఆసీస్‌కు 74 రన్స్ తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం దక్కింది. రెండో ఇన్నింగ్స్ లో ఆస్ట్రేలియా 207 పరుగులకు ఆలౌట్ అయింది

# గౌతమ్ గంభీర్ తల్లికి గుండెపోటు.. స్వదేశానికి టీమిండియా హెడ్ కోచ్



**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ఇండియాకు పయనం అయ్యాడు. గంభీర్ తల్లి సీమా గుండెపోటుతో ప్రస్తుతం ఇంటెన్సివ్ కేర్ యూనిట్‌లో ఉన్నారు. ఈ క్లిష్ట సమయంలో తన కుటుంబంతో కలిసి ఉండటానికి భారత జట్టు ప్రధాన కోచ్ స్వదేశానికి తిరిగి వచ్చారు. ఇంగ్లీష్ జట్టుతో 5 మ్యాచ్ ల సిరీస్ లో భాగంగా ఇంగ్లాండ్ లో ఉన్న గంభీర్.. తన తల్లికి అనారోగ్యం కారణంగా ఇండియాకు చేరుకున్నాడు. ఇంగ్లాండ్ టూర్ లో జరగబోయే 5మ్యాచ్ ల సిరీస్ కు ముందు గురువారం (జూన్ 12) కెంట్ లోని బెకెన్ హామ్ లో జరిగిన ప్రాక్టీస్ సెషన్ లో భారత జట్టుతో గంభీర్ లేడని పలు మీడియా సంస్థలు ధృవీకరించాయి.

ఇంగ్లాండ్‌తో భారత్ తమ తొలి టెస్టు జూన్ 20 న ఎడ్జ్ బాస్టన్ వేదికగా ఆడనుంది. ఈ మ్యాచ్ కు జరగబోయే మూడు రోజుల ముందు అనగా.. మంగళవారం (జూన్ 17) గంభీర్ తిరిగి భారత శిబిరంలో చేరే అవకాశం ఉందని తెలుస్తుంది. దీంతో శుక్రవారం (జూన్ 13) కెంట్‌లో ప్రారంభమయ్యే భారత ఇంట్రా-స్క్వాడ్ మ్యాచ్ చూడటానికి 43 ఏళ్ల గంభీర్ అందుబాటులో ఉండట్లేదు. బౌలింగ్ కోచ్ మోర్న్ మోర్కెల్, అసిస్టెంట్ కోచ్ ర్యాన్ టెన్ డోస్‌చేట్ నాలుగు రోజుల పాటు జరగబోయే ఈ మ్యాచ్ కు అందుబాటులో ఉంటారు. ఈ మ్యాచ్‌లో ఆటగాళ్ళు ఎలా రాణిస్తారో గమనించి.. గంభీర్ యునైటెడ్ కింగ్‌డమ్‌కు తిరిగి వచ్చిన తర్వాత అతనికి వారి అభిప్రాయాన్ని తెలియజేస్తారు.ఇండియా ఎ జట్టు తరపున ఆడుతున్న ఎనిమిది మంది సీనియర్ ఆటగాళ్లు ఇప్పటికే ఇంగ్లాండ్ లయన్స్‌తో రెండు వార్మప్ మ్యాచ్‌లు ఆడారు. రెండ టెస్ట్ మ్యాచ్ లు డ్రాగా ముగిశాయి. టెస్ట్ సిరీస్‌కు ముందు గంభీర్, కొత్త కెప్టెన్ శుభ్‌మాన్ గిల్ తుది జట్టును అంచనా వేయడానికి ఈ మ్యాచ్ ఆటగాళ్లకు కీలకం కానుంది. కెఎల్ రాహుల్, కరుణ్ నాయర్, యశస్వి జైస్వాల్ ఇంట్రా-స్క్వాడ్ గేమ్‌లో ఎక్కడ ఆడతారో ఇంకా తెలియలేదు.



భూల్ చుక్ మాఫ్ కోసం వామికా చేసిన మార్పు అభిమానులను ఆశ్చర్యపరిచింది





అంజలి గ్లామరస్ లుక్‌లో అబ్బురపరిచింది

# మగాళ్లు అలా చూడటం ఆస్వాదిస్తానంటోంది!

వివాహం పై ఎవరి అభిప్రాయం వారిది. ఇండస్ట్రీలో పెళ్లి చేసుకోని సెలబ్రిటీలు చాలా మంది ఉన్నారు. పెళ్లికి చేసుకుని విడిపోయిన రాంగోపాల్ వర్మ, పెళ్లి చేసుకుని పెళ్లి చేసుకోవద్దని యువతకు సలహాలిచ్చే పూరి జగన్నాథ్ బ్యాచిలర్ లైఫ్ గురించి ఎంతో గొప్పగా చెబుతుంటారు. కొన్నాళ్లు ఉండిపోయే జీవితానికి పెళ్లి అవసరం లేదని ఎంతో ఓపెన్ గా చెబుతుంటారు. ఇదే తరహాలో హరీష్ శంకర్ కూడా ఓ సందర్భంలో మాట్లాడారు.వీళ్ల వ్యాఖ్యల్ని సమర్థించిన వారు చాలా మంది ఉన్నారు. వీళ్లలో మహిళా సెలబ్రిటీలు మినహాయింపు కాదు. పెళ్లి లేకుండా ఉన్న నటీమణులు చాలా మంది ఉన్నారు.

అందులో బాలీవుడ్ నటి దివ్యా దత్ ఒకరు. ఇటీవలే ఆమె 40 ఏళ్లు వచ్చినా ఇంకా పెళ్లి ఎందుకు చేసుకోలేదు? అనే ప్రశ్న ముందుకెళ్లింది. అందుకు ఆమె ఇలా స్పందించింది. మంచి వ్యక్తిదొరికితే వివాహం చేసుకోవడం మంచిదే.అదే పెళ్లి లేకపోతే జీవితం ఇంకా అందంగా ఉంటుందని నమ్ముతాను. అందుకే పెళ్లికంటే మిమ్మల్ని మీరు ప్రేమించుకోవడం మంచిదని చెబుతాను. నాపై చాలా మంది పురుషులు శ్రద్ధ పెడుతుంటారు. నన్ను తదేకంగా చూస్తుంటారు. నేను వాటిని ఆస్వాదిస్తాను. కానీ అక్కడ కరెక్ట్ అయితేనే రిలేషన్ ఉండాలి. ఒక వ్యక్తి మీ చేయి పట్టుకుని ఉంటాడని భావించాలి. నమ్మాలి.ఒకవేళ అలా జరగలేదంటే పరిస్థితి ఏంటి? అందుకే నా కోసం నేను ఉన్నా. నాతో ప్రయాణం చేసే సహచరుడిగా ఉండటానికే ఇష్టపడతా. అలా లేకపోయినా నేన సంతోషంగా ఉండగలను. నా ప్రాణ స్నేహితుడు అందంగా ఉండి ఎందుకు పెళ్లి చేసుకోలేదు? అంటే ఆ స్టేజ్ ఎప్పుడో దాటిపోయానని చెప్పా - అంది.

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS, H.NO: 38-4-216, Maharani street, Marripalem, Visakhapatnam, Andhrapradesh-530018, And Published at Flat No: F5 C/o M.Ramesh kumar,1st Floor, Prasanthi Appt,Sriram Nagar, Station Road, Bhanugudi, Kakinda, East Godavari -533003, Andhra Pradesh, Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2017/73154, e-mail:penpower9@gmail.com